# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 12 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 350

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, ఆశ్వయుజ మాసం బహుళ పక్షం షష్టి రా.7.50 వరకు, మృగశిర రా.7.45 వరకు, వర్జ్యం తె.3.43 నుంచి 5.14 వరకు రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.10 నుంచి 4.57 వరకు

## మరింత మెరుగ్గా భారత్-అఫ్గాన్ సంబంధాలు


6లో

- తాలిబాన్ మంత్రి ముత్తాఖీ కీలక వ్యాఖ్యలు
- ఉత్తరప్రదేశ్‌లోని సహారాన్పుర్ దారుల్ ఉలూమ్ దేవ్ బంద్ సందర్శన
- ఇరుదేశాల సంబంధాల ఉజ్వల భవిష్యత్తు కాంక్షిస్తున్నామని వెల్లడి

భారత్- అఫ్గానిస్థాన్ సంబంధాలు భవిష్యత్తులో మరింత మెరుగ్గా ఉంటాయని అఫ్గాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత పర్యటనలో ఉన్న ముత్తాఖీ ఉత్తరప్రదేశ్లోని సహారాన్పుర్లోని దారుల్ ఉలూమ్ దేవ్బంద్ను శనివారం సందర్శించారు. అక్కడ ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఈ క్రమంలో ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐతో ఇండియా-అఫ్గాన్ సంబంధాలు గురించి వ్యాఖ్యానించారు.

## దిగుమతులపై ఆధారపడొద్దు

**వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని రైతులకు ప్రధాని సూచన**

- రైతుల ముఖంలో ఆనందం చూడడమే మా లక్ష్యం
- లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతి కార్యక్రమంలో ప్రధాని
- ధనధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ
- రైతుల సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని వెల్లడి



6లో

రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, వాళ్లు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ప్రభుత్వాలు రైతుల గురించి ఏనాడు పట్టించుకోలేదని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పేర్కొన్నారు. దిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా ఆయన దేశవ్యాప్తంగా పీఎం ధనధాన్య కృషి యోజన పథకం, పప్పుధాన్యాల ఆత్మనిర్భరతను ప్రారంభించారు. వ్యవసాయ రంగానికి రూ.35,440 కోట్లతో ఈ రెండు పథకాలను ప్రారంభించారు. వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో రూ.5,450 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

## తెలంగాణ ఐకానిక్‌గా టీస్క్వేర్ నిర్మాణం

- రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా చేపడుతున్నఈ రెండు ప్రాజెక్టులు
- నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం
- ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో సమీక్ష


2లో

## బీసీల బంద్‌కు మద్దతు ఇవ్వాలి

- 42 శాతం రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి
- హైకోర్టు స్టేకు నిరసన
- బీసీలకు రాజ్యాధికారంలో వాటా మా హక్కు
- 14న రాష్ట్ర బంద్‌కు 22 బీసీ సంఘాలు మద్దతు
- బంద్‌కు మద్దతు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంఘాల నేతలు


2లో






ఎక్కడో, నమ్మశక్యం కానిది తెలుసుకోవటానికి వేచి ఉంది."
- కార్ల్ సాగన్



"తెలివితేటలు మార్పుకు అనుగుణంగా మారే సామర్థ్యం."
- స్టీఫెన్ హాకింగ్



"ప్రశ్నించలేని సమాధానాల కంటే సమాధానం చెప్పలేని ప్రశ్నలను కలిగి ఉండటానికి నేను ఇష్టపడతాను."
- రిచర్డ్ ఫేన్మాన్



# తెలంగాణ ఐకానిక్‌గా టీస్క్వేర్ నిర్మాణం

● రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా చేపడుతున్నఈ రెండు ప్రాజెక్టులు ● నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం ● ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో సమీక్ష ● బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయం ● సీనియర్ కౌన్సిల్‌తో సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలన్న సీఎం రేవంత్ ● అభిషేక్ మను సింఘ్వీతో పాటు సిద్ధార్థ దవే ● రిజర్వేషన్లపై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్‌లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టుకి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిం చనుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్‌తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింఘ్వి తో పాటు సిద్ధార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది

## సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయండి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లులకు చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రప్రతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వంపై, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టు ను ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు.

## బనకచర్ల వివాదం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బనకచర్లపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ లేఖపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ చెప్పినవన్నీ నిజమవుతున్నాయన్నారు. కమీషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి బనకచర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. సీడబ్ల్యూసీ అనుమతులు లేకుండా.. డీపీఆర్ ఎలా ఆమోదిస్తారని ప్రశ్నించారు. దేశంలోని ఒక్కో రాష్ట్రానికి ఒక్కో నీతి ఉంటుందా అని నిలదీశారు. అత్యంత ముఖ్యమైన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు వెళ్ళొద్దని చెప్పినా.. సీఎం రేవంత్ వెళ్ళటం వెనుక ఆంతర్యమేంటి అని నిలదీశారు. కేంద్రమంత్రి రాసిన లేఖ అబద్ధమా? కర్ణాటక, మహారాష్ట్ర లేఖలు అబద్ధమా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నల్లమల పులినా? నల్లమల పిల్లినా ? అంటూ ఎద్దేవా చేశారు. ఖర్గే కోసం కర్ణాటక పోయిన రేవంత్.. ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు మాట్లాడలేదని మరో ప్రశ్న సంధించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడాలంటే బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలన్నారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణ హక్కులను కాపాడుతారని వెల్లడించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తేనే.. తెలంగాణకు ప్రయోజనాలు కాపాడుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాణం ఏపీ ఎంపీల చేతులో ఉందన్నారు. బీఆర్ఎస్‌కు ఎంపీలు ఉండి ఉంటే తెలంగాణ హక్కులపై పార్లమెంట్‌లో కొట్లాడేవారని అన్నారు. ప్రాంతీయ పార్టీల ఎంపీలు ఉంటేనే రాష్ట్రాలకు న్యాయం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

● నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్న బిజేపీ బిఆర్ఎస్ ● టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం ● ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేసింది గులాబీలే ● బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత కమలనాథులకు లేదా?



హైదరాబాద్ : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆరెస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్ ను నియమించేది ఎవరు? అని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు. రాయలసీమను రతనాల సీమ చేస్తా అన్నది కేసీఆర్ కాదా? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాకా కాంగ్రెస్ అడ్డుకునేందుకు ఫిర్యాదు చేసిందని అన్నారు. తెలంగాణకు దక్కాల్సిన ఒక్క నీటి చుక్కను వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మంత్రుల మధ్య విభేదాలు అన్ని సర్దుబాటు చేసుకుంటామని వివరించారు. ఆర్ఓబి నిర్మాణాల కోసం కేంద్రం నుండి నిధులు రావాల్సి ఉందని.. కేంద్రం నిధులు రాకపోవటం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని చెప్పుకొచ్చారు.

### అధిష్టానానికి మంత్రి పొంగులేటిపై
## కొండా మురళీ ఫిర్యాదు

● వరంగల్ జిల్లా రాజకీయాలలో మితిమీరిన జోక్యం ● మేడారం పనుల వ్యవహారాల్లో ఆయన సొంత కంపెనీలకు ఇచ్చుకున్న టెండర్ల వ్యవహారం ● కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గేకు మాజీ ఎమ్మెల్సీ ఫిర్యాదు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ లో మరోసారి వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. అధిష్టానానికి ఓ మంత్రి పై కొండా మురళీ ఫిర్యాదు చేశారు. వరంగల్ జిల్లా రాజకీయాలలో ఆ మంత్రి మితిమీరిన జోక్యం, మేడారం పనుల వ్యవహారాల్లో ఆయన సొంత కంపెనీలకు ఇచ్చుకున్న టెండర్ల వ్యవహారాలపై కాంగ్రెస్ అధ్యక్షులు ఖర్గేకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఫోన్ లో మాట్లాడిన కొండా మురళీధర్‌రావు.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న అంశాలను సమగ్రంగా వివరించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్ లకు కూడా మేడారం పనుల వ్యవహారాలు, వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఓ మంత్రి పెడుతున్న ఇబ్బందులను కొండా దంపతులు నివేదించినట్ల సమాచారం. తమ జిల్లాలో.. తన శాఖలో ఆయన పెత్తనం ఏంటని అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. గతంలో కూడా కొండా దంపతులు వరంగల్ కు చెందిన కాంగ్రెస్ లీడర్ల మధ్య విభేధాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. దీనిపైన కాంగ్రెస్ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ కలుగజేసుకుని వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టింది.

# తెలంగాణ నం.1

● దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రం మనది ● త్వరలోనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం ● కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారినా..వరి సాగులో రికార్డు సాధించాం ● మంత్రి సీతక్కతో కలసి మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డులకెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి– బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలింది" మంత్రి ఉత్తమ్ అన్నారు.

## గాంధీపై సినీ నటుడు అనుచిత వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: జాతిపిత మహాత్మాగాంధీ పై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై భారతదేశ వ్యాప్తంగా పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం బషీర్ బాగ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీకాంత్ భరత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాక్ స్వాతంత్రం పేరిట హద్దులు మీరి కొంతమంది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ పెద్దలు స్పందించాలని కోరారు. త్వరలో మా అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచుని కలిసి శ్రీకాంత్ భరత్ సభ్యత్వం రద్దు చేయాలని కోరుతామని పేర్కొన్నారు బల్మూర్ వెంకట్. గాడ్సే వారసులమని చెప్పుకునే కొంతమంది జాతిపిత మహాత్మాగాంధీపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లలో శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేస్తామని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే శ్రీకాంత్ భరత్‌పై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కోరారు.

# బీసీల బంద్‌కు మద్దతు ఇవ్వాలి

● 42 శాతం రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి ● హైకోర్టు స్టేకు నిరసన ● బీసీలకు రాజ్యాధికారంలో వాటా మా హక్కు ● 14న రాష్ట్ర బంద్‌కు 22 బీసీ సంఘాలు మద్దతు ● బంద్‌కు మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంఘాల నేతలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై హైకోర్టు ఇచ్చిన "స్టే" కు నిరసనగా 14న నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని బీసీ సంఘాల నేతలు కలిశారు. ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ నేతలు మాజీ బీసీ కమిషన్ ఛైర్మన్ వకులాభరణం, బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్, జిల్లపల్లి అంజి, అనంతయ్య, సి.రాజేందర్, పగిళ్ల సతీష్, రాజ్‌కుమార్ తదితర బీసీ నేతలు కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను మరింత సమర్థవంతంగా పరిష్కరించడానికి ఒత్తిడి పెంచడానికి బీసీ సంఘాల బంద్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీల రిజర్వేషన్లకు ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని బీసీ సంఘాలు కోరాయి. బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు.

**42% రిజర్వేషన్లు కై పోరాటం చేస్తాం**

స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న మంగళవారం రాష్ట్ర బంద్ జరపాలని బీసీ సంఘాలు పిలుపుకు 22 బి.సి. సంఘాలు, కుల సంఘాలకు గుజ్జ కృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. పూర్తి మద్దతు ఇచ్చి బిసి రిజర్వేషన్ ను ఆపడం బీసీల నోట కాడి ముద్ద లాక్కోవడంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారు.. నోటిఫికేషన్ వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. నోటిఫికేషన్ ఇచిన తరువాత ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇది చాలా అన్యాయం అన్నారు. బీసీలను అవమాన పరిచారని దీనికి భారీ మూల్యం చెల్లిస్తారని పిలుపునిచ్చారు అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత న్యాయస్థానాలు బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వరుసగా ఇస్తున్నందు న దీనికి ప్రధానంగా జడ్జీలలో బీసీ ఎస్సీ లు లేకపోవడమే ప్రధాన కారణం హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జీలా నియామకాల్లో ఈ వర్గాలకు 'రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50% సీలింగ్ ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. సమయం - సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలు యున్నవి. అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50% సీలింగ్ ఎత్తివేసారు. బీసీ కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి? రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ కు అర్థం హేతుబద్ధత లేదు. ఎందుకంటే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు "మెరిట్" దెబ్బ తింటుందని చేసే వాదనకు కొంతవరకు హేతు బద్దత న్యాయం యుంది. మండల్ కమిషన్ కేసులో కూడా రాజకీయ, విద్య, ఉద్యోగాలకు "మెరిట్" యుంటుందని 50 శాతం సీలింగ్ ప్రస్తావన యుంది. చదువు రాని వారు కూడా ఎన్నికలలో పోటీ చేస్తారు. అలాంటప్పుడు ఈ రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం నిబంధనకు ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. ఇది పూర్తి అసంబద్ధమైనది.

**బీసీ రిజర్వేషన్లు పార్టీపరంగా – ఒప్పుకొం.**

రిజర్వేషన్లు 20 శాతం కు తగ్గించి ఎన్నికలకు పోతే ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. పార్టీ పరం ఇస్తే బీసీలకు అన్యాయం జరగదు. ఇతర పార్టీలు డబ్బులు ఉన్నవారికి ఇస్తారు.

వారితో పోటీ పడలేరు. అందుకే చట్టపరంగా రాజ్యాంగబద్ధగా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, గుజ్జసత్యం, జిల్లపల్లి అంజి, పగిళ్ళ సతీష్, పృధ్వీ గౌడ్, రాజేందర్, అనంతయ్య, అల్లంపల్లి రామకోటి, అనంతుల రామమూర్తి గౌడ్, టీ.రాజకుమార్, రాజు నేత, చెరుకు మణికంత, భుపేష్ సాగర్, రాందేవ్ మోడీ, భాస్కర్ ప్రజాపతి, నందా గోపాల్, ఉదయ నేత, చంద్రశేఖర్, శివ కుమార్ ముదిరాజ్, శివ యాదవ్, నరేష్ గౌడ్, స్వామి గౌడ్, అరవింద్, బడే సబ్, కౌశిక్, బలరాం నాయక్, జనార్ధన్, శ్రీనివాస్, రాఘవేంద్ర, అభి గౌడ్, రవి కుమార్ యాదవ్, నాగుల శ్రీనివాస్, రమేష్ యాదవ్, వంశీ, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనాధల బాధ్యత అందరిది




తెలంగాణ బ్యూరోప్రతినిధి: సమాజంలో కన్నవారిని కోల్పోయి,అయినవారి ఆదరణ లేక అనాధలుగా మారుతున్న చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శనివారం ఆయన తన తండ్రి కీర్తి శేషులు మామిడి రామయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్బీనగర్ లోని కొత్తపేటలో గల అనాధ విద్యార్థి గృహంలో విద్యార్థుల కోసం ఆయన తన తల్లిదండ్రుల పేరిట బియ్యం, మంచినూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,సమాజంలో తల్లిదండ్రులు లేక, అయిన వారి ఆదరణ లేక ఎంతోమంది పిల్లలు అనాధలుగా మారుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు ఉన్నప్పటికీ కొందరు పిల్లలను అనాధలను చేస్తున్నారని,ఇది సరైంది కాదని అన్నారు. సమాజం పట్ల సామాజిక సేవా దృక్పథం కలిగిన మార్గం రాజేష్ ఎన్నో ఏళ్లుగా అనాధ విద్యార్థుల కోసం ఆశ్రమం నడుపుతూ, ఎంతో మంది నిరుపేద అనాధ పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సంస్థ ద్వారా ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వారికి విద్యనందించి మంచి ప్రయోజకులను చేయడం అభినందనీయమని అన్నారు. తన తల్లిదండ్రులు కీ.శే మామిడి రామయ్య, రంగమ్మల పేరిట ఏర్పాటు చేసిన ఎంఆర్ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వారి వర్ధంతుల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇతర సందర్భాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో అనాధ పిల్లలు,వృద్ధులు, నిరుపేదలకు సేవలు చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని, అందుకే ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, ఎల్బీ నగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



"ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రశ్నించడం ఆపకూడదు. ఉత్సుకతకు ఉనికికి దాని స్వంత కారణం ఉంటుంది."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



"జీవితంలో ఏదీ భయపడాల్సిన అవసరం లేదు, దానిని అర్థం చేసుకోవడానికి మాత్రమే. ఇప్పుడు మనం తక్కువ భయపడేలా మరింత అర్థం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది."
- మేరీ క్యూరీ



"నేను మరింతగా చూసినట్లయితే అది రాక్షసుల భుజాలపై నిలబడటం ద్వారా."
- ఐజాక్ న్యూటన్

### డిప్యూటీ సీఎం భట్టిని
# కలిసిన నవీన్ యాదవ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ శనివారం నాడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ కు ఉప ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయో ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి జూబ్లీహిల్స్ నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగరవేయాలని ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

# పూరణ్ కుమార్ ఐపీఎస్ ఆత్మహత్య విచారకరం

**బాధ్యులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ నగరానికి చెందిన పురణ్ కుమార్ ఐపీఎస్ ఉన్నతాధికారుల కుల వివక్ష, మానసిక వేధింపులను భరించలేక చండీగఢ్ లో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడడం విచారకరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హర్యానా డిజిపి శత్రుజిత్ కపూర్ సహా ఎనిమిది మంది సీనియర్ అధికారుల కుల ఆధారిత వివక్ష, బహిరంగ అవమానాలు, మానసిక వేధింపులు, దౌర్జన్యాలను భరించలేక తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు పూరణ్ కుమార్ ఐపీఎస్ తన సూసైడ్ నోట్లో స్పష్టంగా పేర్కొన్నారు. సూసైడ్ నోట్ ఆధారంగా బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని పూరణ్ కుమార్ భార్య అమ్నీత్ %ఖుం% స్థానిక పోలీసులకు ఫిర్యాదు సైతం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. సూసైడ్ నోట్ ను పరిగణలోకి తీసుకొని బాధ్యులైన ఉన్నతాధికారులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో కోరారు.

స్వాతంత్రం సాధించి 78 సంవత్సరాలు గడిచిన దేశంలో అతున్నత సర్వీసులు అయిన ఐపీఎస్ లో ఇంకా కుల వివక్ష, ఆత్మహత్య వంటి సంఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలపై కుల వివక్ష, అణిచివేతలు, అక్రమ నిర్బంధం, ఆత్మహత్యలు వంటి సంఘటనలను బిజెపి ప్రభుత్వము ప్రోత్సహిస్తుంది ఈ తరహా సంఘటనలు బిజెపి ప్రభుత్వ హయాంలోనే పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయని జాతీయ క్రైమ్ బ్యూరో రికార్డులు సైతం స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

హర్యానాలో ఉన్నది సైతం బిజెపి ప్రభుత్వమే వెంటనే స్పందించి ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు డిమాండ్ చేశారు.

# వేములవాడ లడ్డూ ఘటన

- మంత్రి కొండాకు సమగ్ర నివేదిక అందజేసిన అధికారులు
- ఎలాంటి లోపం జరగలేదని వివరణ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వేములవాడ లడ్డూ ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం మేరకు సమగ్ర నివేదిక సమర్పించిన వేములవాడ దేవస్థానం ఉన్నతాధికారులు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపిన టెంపుల్ ఈఓ రమాదేవి... లడ్డూపై వచ్చిన ఆరోపణలల్లో వాస్తవం లేదని తేల్చారు. ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని... అయినా, భక్తుల మనోభావాలను గౌరవించే ప్రక్రియలో భాగంగా కీలక చర్యలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో

- గణనీయంగా పెరిగిన విద్యార్థుల సంఖ్య
- గత ప్రభుత్వ కాలంలో విద్యార్థుల సంఖ్య 67,113 వద్దే నిలిచిపోయింది
- ప్రస్తుతం సంఖ్య 71,044 మందికి చేరింది
- విద్య, , సంక్షేమం రెండూ వ్యవస్థలు గత సర్కార్ భ్రష్టుపట్టించింది
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్య, , సంక్షేమం రెండూ వ్యవస్థలు గత సర్కార భ్రష్టుపట్టించిందని, మేమే రాజులం, మేమే మంత్రులం అంటూ దశాబ్దం పాటు వారు ఈ రెండు శాఖలనుపూర్తిగా విస్మరించారని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో విద్యార్థుల సంఖ్య 67,113 వద్దే నిలిచిపోగా , తాము వచ్చాక ప్రస్తుతం ఆ సంఖ్య 71,044 మందికి చేరిందని అంటే 3,931 మంది అదనంగా చేరారని వెల్లడించారు. ప్రస్తుతం గురుకులాల్లో మొత్తం 3.27 లక్షలకుపైగా విద్యార్థులు చదువుతున్నారు.ఎస్సీ గురుకులాల్లో ఇంటర్లో 62,334 మంది, డిగ్రీలో 8,710 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థుల మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచడంతో ప్రభుత్వానికి అదనంగా రూ.46,438.84 లక్షలు భారం పడుతుంది. మెస్ ఛార్జీలు: రూ.39,520.24 లక్షలు భారం పడుతున్నాయన్నారు. కాస్మెటిక్ ఛార్జీలు: రూ.6,918.60 లక్షలు భారం , సంక్షేమంపై ఎంత భారం పడ్డ ఆ కుటుంబాలకు భరోసా, అండగా నిలిచేది మా ప్రభుత్వమేనన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు చిల్లర రాజకీయాలతో విద్యార్థుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు," గత ప్రభుత్వ నిర్లక్ష్యం నేటి సరిదిద్దే చర్యలు బీఆర్ఎస్ హయాంలో శాశ్వత భవనాల నిర్మాణం జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బాచుపల్లి, గొల్లపల్లి (జగిత్యాల) ప్రాంతాల్లో కొత్త భవనాల నిర్మాణం ప్రారంభమైంది.విద్యార్థుల భోజనం, వసతి, పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాము

**బాసర ఘటనలపై విమర్శ**

"బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆహారం నాణ్యతలేమిపై రాత్రంతా మెస్లో జాగారం చేశారు. అప్పుడు ఒక్క మంత్రి కూడా అక్కడకు వెళ్లలేదు. ఇప్పుడు మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం," అని మంత్రి వ్యాఖ్యానించారు. 2022లో జరిగిన ఆందోళనల్లో విద్యార్థులు అన్నం తినకుండా నిరసన వ్యక్తం చేశారని గుర్తుచేశారు.మా ప్రజా ప్రభుత్వ హాయంలో సివిల్ సర్వీసుల్లో గురుకులాల ప్రతిభ 2024 సివిల్స్ ప్రిలిమ్స్లో 24 మంది, మెయిన్స్లో 3 మంది సెలెక్ట్ అయ్యారు.2025లో 26 మంది విద్యార్థులు సివిల్స్ ప్రిలిమినరీలో క్వాలిఫై అయ్యారు.ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ ప్రిలిమినరీలో 5 మంది విద్యార్థులు విజయం సాధించారు (గ్రూప్%-1 (2024-%25): 33 మంది, (గ్రూప్%-%4: 145 మంది, డీఎస్సీ 123 మంది, మొత్తం 186 మంది రాష్ట్ర%-%కేంద్ర సర్వీసులకు ఎంపికయ్యారు. గురుకులాల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ కీలక నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో గురుకులాల్లో అత్యవసర ఇబ్బందుల పరిష్కారం కోసం రూ.60 కోట్లు అత్యవసర నిధులు విడుదల చేశారు. ఈ నిధులతో హాస్టళ్లలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలకు తక్షణ పరిష్కారం సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. "గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ వెల్ఫేర్ సొసైటీలకు కలిపి నిధులు కేటాయించడం సీఎం విద్యార్థుల సంక్షేమంపై ఉన్న అంకితభావానికి నిదర్శనం," స్పీడ్ రెస్పాన్స్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి సొసైటీ సెక్రటరీకి నిధుల వినియోగంపై పూర్తి అధికారం ఇచ్చారు."ఫాస్ట్ యాక్షన్ మెకానిజం" ఏర్పాటు చేసి, ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకునే విధానం అమల్లోకి వస్తోంది.హాస్టళ్లలో ఆహార నాణ్యత, మెడికల్ చెక్కు, సానిటేషన్పై ప్రత్యేక పర్యవేక్షణ ప్రతి వారం ఇన్స్పెక్షన్లు నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపేవిధంగా చర్యలు చేపట్టాం.విద్యార్థుల ఆరోగ్య స్థితిని డిజిటల్గా మానిటర్ చేసే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటవుతోంది.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సొసైటీ స్థాయిలో పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టమ్ ఏర్పాటు చేసాం.జిల్లా కలెక్టర్ల సమన్వయంతో సొసైటీ స్థాయిలో చర్యలు తీసుకునే వీలు సీఎం రేవంత్ దూరదృష్టి %-% విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా "సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల కష్టసుఖాలను ఎరిగిన నాయకుడు. ఆయన ఆలోచనలో దూరదృష్టి ఉంది, ఆచరణలో వేగం ఉంది," విద్యార్థులు ఇంటి వాతావరణంలో చదువుకునేలా ఆహారం, ఆరోగ్యం, వసతులు, పరిశుభ్రతపై దృష్టి సారిస్తున్నామన్నారు. "విద్యార్థుల కడుపు నిండితేనే వారి భవిష్యత్తుకు, వారి కుటుబానికి భరోసా , ఒక సార్థకత ఏర్పడుతోంది ..ఇదే మా ప్రభుత్వ ధ్యేయం," విద్యార్థుల సంక్షేమమే మా ప్రాధాన్యం "విద్యార్థుల సంక్షేమంపై రాజకీయాలు చేయడం తగదు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు పట్ల అంకితభావంతో పనిచేస్తోంది, "గత ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని అధిగమిస్తూ, గురుకులాలను పటిష్టంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. రానున్న రోజుల్లో తెలంగాణ గురుకులాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయి," అని అన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ మేనేజ్మెంట్ లకు మంత్రి విజ్ఞప్తి ఈ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల పట్ల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో ఆలోచించాలని విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో మొదటి దఫాలో ఈనెల 20 లోపు... అలాగే మిగిలిన బిల్లులు ఈనెల చివరిలోగా క్లియర్ చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు అంశం

**న్యాయ నిపుణులతో సమావేశమైన రాష్ట్ర ఎన్నికల సంఘం**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు ఇటీవల స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేదని ఉత్తర్వుల్లో ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జీవో 9, 41పై మాత్రమే మధ్యంతర స్టే ఇచ్చినట్లు పేర్కొంది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఈ క్రమంలో న్యాయ నిపుణులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) చర్చలు చేపట్టింది. వారి సూచన మేరకు తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

### మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన
# నవదుర్గ నవరాత్రి ఉత్సవ సమితి సభ్యులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ని నవదుర్గ నవరాత్రి ఉత్సవ సమితి సభ్యులు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. 72 అడుగుల దుర్గమాత అమ్మవారి విగ్రహాన్ని కోఠి సమీపంలోని విక్టోరియా గ్రౌండ్లో ప్రతిష్టించిన సమితి సభ్యులు నవరాత్రులు ముగిసిన తరువాత ఈనెల 04వ తేదిన విక్టోరియా గ్రౌండ్లో దుర్గామాతను నిమర్జనం చేశారు అమ్మవారి ప్రతిరూపమైన మట్టిని,అమ్మవారి అలంకరణ వస్త్రాలను మంత్రి వాకిటి శ్రీహరి ప్రధానం చేసిన నవదుర్గ సమితి సభ్యులు దుర్గమాత ప్రత్యేకతలు సముద్ర బంకమట్టి, వరి వంగడాలతో ఉపయోగించారు,ఎత్తు 72 అడుగులు,విగ్రహ తయారీకి వాటర్ పెయింట్స్ ఉపయోగించారు...పూర్తిగా ఏకో ఫ్రెండ్లీ విగ్రహం ఈ సందర్భంగా దేశంలోనే అతిపెద్ద ఈకో ఫ్రెండ్లీ విగ్రహం అని బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్థానం సాధించిందని ఇచ్చిన సర్టిఫికెట్ని మంత్రికి చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,నవదుర్గా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**రోహన్ ను అభినందించిన క్రీడాశాఖ మంత్రి**

ఏడు సంవత్సరాల వయసులోనే జిమ్నాస్టిక్స్ లో 3 అంతర్జాతీయ రికార్డ్స్ సాధించిన రోహన్ ను క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. బంజారాహిల్స్ లోని మంత్రి గారి అధికారిక నివాసంలో రోహన్ తల్లితండ్రులు సురేష్,సృజనలతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి గారిని కలవడం జరిగింది 3వ తరగతిలోనే బ్యాక్ హ్యాండ్ స్ప్రింగ్స్,జిమ్నాస్టిక్స్,హ్యాండ్ స్టాండ్ వాక్ అంతర్జాతీయ స్థాయి రికార్డ్ రోహన్ తల్లితండ్రులు మంత్రిగారికి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రోహన్ ను శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు త్వరలోనే క్రీడాకారుల కోసం ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నాం క్రీడాకారులు అంతా అందులో రిజిష్టర్ చేసుకోవాలి అని సూచించారు ప్రతిభ ఉన్న ప్రతిఒక్క క్రీడాకారులను గుర్తించి వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో రాణించే తీర్చిదిద్దటమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

# వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

- 'టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
- 'ఫార్మసీ ఆఫ్ పర్పస్' గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అల్యూమిని(1974-2025) గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కేయూ వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్టు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**ఫార్మా,ఐటీ హబ్ గా తెలంగాణ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

ఫార్మా,ఐటీ హబ్ గా తెలంగాణ ను తీర్చిదిద్దుతామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అల్యూమ్ని గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉన్నది. నాతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీ, ఇండస్ట్రీస్ డైనమిక్ మినిస్టర్ శ్రీధర్ బాబు ,ఇతర అతిథులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గోల్డెన్ జూబ్లీ పురస్కరించుకుని నిర్వాహకులు ఈ విశిష్ట సదస్సును నిర్వహించడం చాలా గొప్ప విషయం. ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్న %ఖఖ% ఫార్మా అల్యూమ్ని అసోసియేషన్ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. పూర్వ విద్యార్థులు అంతా తిరిగి ఒక వేదికను ఏర్పరచుకుని సమాజానికి వారిందిస్తున్న సేవలు గుర్తు చేసుకోవడం,భవిష్యత్ తరాలకు మార్గ నిర్దేశనం చేయడం..విలువలతో కూడిన విద్యకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఫార్మసీ వృత్తి అనేది సమాజం పట్ల హ్యూమానిటీకి,పరిశోధన, నూతన ఆవిష్కరణలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. "డాక్టర్ ట్రీట్ మెంట్ చేస్తారు...ట్రీట్ మెంట్ లో ఇచ్చే మెడిసిన్ పేషంట్ ను క్యూర్ చేస్తుంది. ఆ మెడిసిన్ ఎలా పనిచేస్తుంది,దేనికి పనిచేస్తుంది,ఎంత మోతాదు అనే పరిశోధన చేసేది మీరే కదా.. ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం మీరు అందించే సేవలు వెలకట్టలేనివి. సమాజం కోసం మీ మేధస్సును దారపోస్తారు. నల్గొండ జిల్లా సంకిశాల ప్రాంతానికి చెందిన పైళ్ల మల్లారెడ్డి 35 ఏళ్లుగా ఫార్మా రంగంలో ఉన్నారు. ఆయన న్యూ యార్క్ లో బ్యాక్టోలాక్ ఫార్మాస్యూటికల్,పలు కంపెనీలకు చైర్మన్ గా ఉన్నారు. ఆయన మార్కెట్ నెట్ వర్త్ సుమారు 10వేల కోట్లు.. గ్రామీణ ప్రాంతానికి చెందిన పైళ్ల మల్లారెడ్డి గారి లాంటి వారిని నేటి ఫార్మా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి. విద్య అనేది మనలో వెలుగు నింపుతుంది, తరతరాలకు ప్రేరణ ఇస్తుంది. అందుకే మా నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో కొత్తగా బి



ఫార్మసీ, ఎం ఫార్మసీ కోర్సులు ఏర్పాటుకు కృషి చేశాను నల్గొండ ప్రాంతంలో దివీస్ లాంటి ప్రముఖ ఫార్మా కంపెనీలు ఉన్నాయి ఇట్లాంటి సంస్థలు తెలంగాణ నే కాదు యావత్ భారతదేశాన్ని అభివృద్ధిలో, నూతన ఆవిష్కరణలో,సమాజ సేవ మార్గంలో నంబర్ వన్ గా నిలిపే మూల స్తంభాలుగా ఉంటాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.గత అయిదు దశాబ్దాలుగా యూసిపిఎస్సి ఔషధ విద్య, పరిశోధన మరియు సామాజిక సేవల్లో అగ్రగామిగా నిలిచింది.విద్యార్థుల్లో మేధస్సుతో పాటు నైతిక విలువలను పెంపొందించడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అకాడమిక్, ఇండస్ట్రీ, నియంత్రణ సంస్థలలో నాయకులుగా ఎదిగేలా చేసింది.ఇక్కడి పూర్వ విద్యార్థులు పరిశ్రమలలో, పరిశోధనలో, నియంత్రణ సంస్థలలో చేసిన కృషి ఈ సంస్థ యొక్క దూరదృష్టి మరియు సమగ్ర విద్యను ప్రతిబింబిస్తుంది.విద్యార్థుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అల్యూమ్ని అందిస్తున్న సహకారం వారికి ఉన్న దాతృత్వ మనసుకు నిదర్శనం.ఈ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ గత విజయాల జ్ఞాపకాన్ని మాత్రమే కాకుండా, భవిష్యత్ ఆవిష్కరణలకు,సహకారానికి ప్రేరణగా నిలవాలని కోరుకుంటున్నాను.ఫార్మా రంగం అభివృద్ధి కోసం మా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో అనేక చర్యలు చేపడుతుంది.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఓఆర్ఆర్ నిర్మించాం..శంషాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మించాం.అది అనేక పరిశ్రమలు వచ్చేందుకు కీలక భూమిక పోషించింది.ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ నిర్మించబోతున్నాం..ఓఆర్ఆర్ నుండి ట్రిపుల్ ఆర్ కు రేడియల్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇది పారిశ్రామిక వృద్ధికి దోహద పడుతుంది. తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు మా క్యాబినెట్ అంతా కలసి అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం.ఐటీ,ఫార్మా హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం ఇక్కడికి వచ్చిన ఫార్మా ప్రముఖులు, ఫ్రొఫెసర్స్ అందరూ మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయాలని,భగవంతుడు వారికి మరింత శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కాకతీయ విశ్వవిద్యాలయం నుండి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, విద్య, పరిశోధనల ద్వారా రాష్ట్రం మరియు దేశానికి మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

### రాష్ట్రపతి, గవర్నర్‌పై
# రేవంత్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాలి

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్ పై సీఎం రేవంత్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాలని తెలంగాణ జాగృతి అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందన్నారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి గారి ఆమోదానికి నోచుకోలేదు.. ఈ బిల్లులకు చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని తెలిపారు. 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే సవరణ బిల్లు గవర్నర్ గారి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రప్రతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉండగానే కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నం.9 పై హైకోర్టు స్టే విధించిందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల కాపీ నాకు శనివారం రోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందిందని .. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వంపై, రాష్ట్రపతి పై తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టు ను ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని కవిత ట్విట్ చేశారు. ఇప్పటికే ఆలస్యం అయ్యింది.. ఇకనైనా సుప్రీం కోర్టు లో పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# దేశంలోనే తొలి సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియం

- ప్రజలకు చేరవేసే కేంద్రంగా హైదరాబాద్‌లో ఏర్పాటు
- 10 వేల చ. అడుగుల విస్తీర్ణంలోనే 'చిప్ టెక్నాలజీ'
- ప్రతి నెలా కొత్త ఆవిష్కరణలతో కొత్త అనుభవం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశ సెమీకండక్టర్ రంగంలో చారిత్రాత్మక ఘట్టంగా టీ-చిప్ (టెక్నాలజీ చిప్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్) దేశంలోనే మొట్టమొదటి సెమీకండక్టర్ ఇన్నోవేషన్ మ్యూజియంను హైదరాబాద్లో ప్రారంభించడానికి సిద్ధమవుతోంది. 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక అనుభవ కేంద్రం ద్వారా, చిప్ టెక్నాలజీల భవిష్యత్తు ఇప్పుడు ప్రజల ముందు ప్రత్యక్షంగా కనిపించనుంది. సాధారణ మ్యూజియంల మాదిరిగా పాత మోడళ్లను చూపించడమే కాదు, ఈ కేంద్రం జీవంతమైన ఇన్నోవేషన్ హబ్గా పనిచేస్తుంది. ఇక్కడ ప్రతి నెలా కొత్త ఆవిష్కరణలు ప్రజల ముందుకు వస్తాయి. టీ-చిప్ రూపొందించిన "30 డేస్ ఇన్నోవేషన్ మోడల్" ప్రకారం, స్టార్టప్స్, పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ప్రపంచ టెక్ కంపెనీలు తమ చిప్ ఆవిష్కరణలను 30 రోజులపాటు ప్రదర్శించవచ్చు. ఈ గడువు ముగిసిన తరువాత కొత్త సంస్థలు కొత్త ఆవిష్కరణలతో ఈ స్థలాన్ని ఆక్రమిస్తాయి. ఇందులో భాగంగా ప్రతి నెల చివర్లో "చిప్ డెమో డే" నిర్వహిస్తారు. ఇందులో ఇన్నోవేటర్స్ తమ ఆవిష్కరణలను వెంచర్ క్యాపిటలిస్టులు, ఇంక్యుబేటర్లు, ప్రభుత్వ సంస్థల ముందు ప్రదర్శించి పెట్టుబడులు, భాగస్వామ్య అవకాశాలను పొందే అవకాశం ఉంటుంది. ప్రపంచ స్థాయి జ్ఞాన మార్పిడి కోసం ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ జోన్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో తైవాన్, జపాన్, అమెరికా వంటి దేశాల నుండి వచ్చిన ఆధునిక చిప్ టెక్నాలజీలు ప్రదర్శించబడతాయి. ఇది కేవలం హైదరాబాద్లోనే కాదు, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి ఇన్నోవేషన్ మ్యూజియంలు ఏర్పాటు చేయాలని టీ-చిప్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇవి ఐఐటీ లు, ఎలక్ట్రానిక్స్ పార్కులు, ఎస్టీపీఐ సెంటర్లలో ఏర్పడి దేశవ్యాప్తంగా చిప్ ఇన్నోవేషన్ నెట్వర్కు నిర్మించనున్నాయి. మొదటి ప్రదర్శనలో ఐఐటీ హైదరాబాద్ అభివృద్ధి చేసిన దేశంలోని తొలి స్వదేశీ ఏఐ చిప్, హ్యూమనాయిడ్ రోబోట్లు, రోబోటిక్ పెట్స్, ఆధునిక ఈవీ బ్యాటరీ టెక్నాలజీలు, ట్రాన్స్పరెంట్ డిస్ప్లేలు వంటి ఆవిష్కరణలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

"ఇది కేవలం మ్యూజియం మాత్రమే కాదు భవిష్యత్తు టెక్నాలజీని ఈరోజే చూసే ద్వారం," అని టీ-చిప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ మక్తాల అన్నారు. "విద్యార్థులు, పరిశ్రమలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వాలు అందరూ ఒకే వేదికపై కలుసుకునే అవకాశం ఇది. భారత్ను చిప్ వినియోగదారుడిగా కాకుండా, చిప్ సృష్టికర్తగా నిలబెట్టే దిశగా ఇది కీలకమైన అడుగు." అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక మ్యూజియాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారు అక్టోబర్ 12న ప్రారంభించనున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, పరిశ్రమ నాయకులు, అకడమిక్ ప్రముఖులు, అంతర్జాతీయ ప్రతినిధులు ఈ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారు. బాలా గారు టి-చిప్ను తెలంగాణలోని మొట్టమొదటి సెమీకండక్టర్ సెంటర్గా మరియు ప్రపంచంలోనే మొట్టమొదటి అనుభవ జోన్గా హైలైట్ చేస్తూ, 20o ఇన్నోవేషన్స్ ప్రపంచ నైపుణ్యాన్ని ఉపయోగిం చుకుంటున్నారు అని తెలియచేస్తున్నారు. వంశీ తన క్లయింట్లకు బృందానికి కృతజ్ఞతలు తెలియ జేస్తూనే, సెమీకండక్టర్ ఫ్యాబ్లను ఆకర్షించడానికి మరియు ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి సెమీకాన్-2025 యొక్క రోడ్మ్యాప్ను ఉపయోగిం చుకుంటూ, టి-చిప్ మరియు తెలంగాణలో వరల్డ్స్ ఫస్ట్ ఎక్స్పీరియన్స్ జోన్ సెంటర్ను ప్రారంభించడం ఉత్సాహంగా సహకరిస్తున్నారు. మరిన్ని వివరాలకు, రాబోయే ప్రదర్శనల కోసం డబ్ల్యూడ బ్ల్యూడబ్ల్యూ.టీచిప్.కో ను సందర్శించుకునేలా ఏర్పాట్లు.


**తెలంగాణ ప్రభుత్వం**
పోలీస్ డిపార్ట్‌మెంట్

**బహిరంగ వేలం**

**C నెం. 363/Supdt. B/PTC-Amberpet Hyd/2025** **తేది: 10-10-2025**

కుర్చీలు, మెట్రెస్, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, డ్రాగన్ లైట్ కలర్ టీవీ స్టీల్ కాట్స్, చెక్క కాట్, బ్లాక్ బోర్డులు, వెయిటింగ్ మెషిన్ ప్లాట్‌ఫామ్ ట్రాలీ రిమోట్ బెల్, జగ్ ప్లేట్లు, వాటర్ బాయిలర్, కొలిచే ట్యాప్, సోలార్ లైట్లు, టార్చ్, సీలింగ్ ఫ్యాన్లు, కత్తి, స్టీల్ బకెట్లు, గంప, గడ్డి కట్టర్, ట్రీ కట్టర్ 4x4 చెక్క టార్గెట్‌లు వంటి నిషిద్ధ/పనికిరాని వస్తువులు/వస్తువుల పారవేయడం కోసం బహిరంగ వేలం **16-11-202న ఉదయం 11:00 గంటలకు హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లోని ప్రిన్సిపాల్ పీటీసీ కార్యాలయంలో** జరుగుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు తమ ఆధార్ కార్డులతో పాటు బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

సం/- ప్రిన్సిపల్, పోలీస్ ట్రైనింగ్ కాలేజ్, అంబర్‌పేట్, హైదరాబాద్

DIPR.RO.No.9049-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-10-2025

సూర్య
హైదరాబాద్
ఆదివారం
12 అక్టోబర్ 2025



# సంపాదకీయం

## కులవివక్ష ఇంకానా?

హర్యానాలో సీనియర్ ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి వై. పూరణ్ కుమార్ తన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కలచి వేసింది. ఉన్నత చదువులు చదివి, ప్రతిభతో అత్యున్నత ప్రభుత్వ పదవిని సాధిం చిన ఒక అధికారి, తన సొంత శాఖలోనే వేధింపులు, కుల వివక్షను తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడటం అనేది నేటి వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా ఎత్తిచూ పుతోంది. మరణానికి ముందు ఆయన రాసిన దాదాపు తొమ్మిది పేజీల ఆత్మహత్య లేఖలో, పోలీస్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారులతో సహా దాదాపు పన్నెండు మంది సీనియర్ అధికారులు తనను లక్ష్యంగా చేసుకుని మానసికంగా వేధించారని మరియు తనపై కులం ఆధారిత వివక్ష చూపించారని ఆరోపించారు. కేవలం కులం ఆధారంగా వివక్ష చూపడమే కాకుండా, అక్రమాలకు వ్యతిరేకంగా గళమెత్తినందుకు కుట్ర పన్ని, తప్పుడు లంచం కేసులో ఇరికించేందుకు ప్రయత్నించారని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ విషాదానికి ప్రధాన కారణం ఉన్నతాధికారులు చేసిన కుల వేధింపులు, హింస అని ఆయన భార్య, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారిణి అయిన అమ్నీత్ పి. కుమార్ సైతం ధృవీకరించడం ఈ కేసు తీవ్రతను పెంచింది. ఈ సంఘటన మన సమాజంలో కుల వివక్ష అనేది విద్య, ప్రతిభ, లేదా హోదాతో సంబంధం లేకుండా అత్యున్నత వ్యవస్థలలో కూడా ఎంత బలంగా పాతుకుపోయి ఉందో రుజువు చేస్తుంది. అత్యంత గౌరవప్రదమైన సివిల్ సర్వీసెస్లో చేరిన దళిత అధికారి, తన కులం కారణంగా నిరంతరం వివక్ష, అవమానాలు ఎదుర్కోవలసి వస్తుంటే, ఇక సామాన్య పౌరుల పరిస్థితి ఎలా ఉంటుందనే ప్రశ్న ఉదయిస్తుంది. రాజ్యాంగం సమానత్వాన్ని హామీ ఇచ్చినా, చట్టాలు రక్షణ కల్పించినా, ఉన్నతాధికారుల వ్యక్తిగత పక్షపాతం, కుల దురభిమానం వల్ల ఈ అధికారులు మానసిక ఒత్తిడికి, ఒంటరితనానికి లోనవుతున్నారు. ఉన్నతాధికారుల నిరంతర వేధింపులు, కీలక పదవుల్లో నియమించకపోవడం, లేదా లక్ష్యం చేసుకుని తప్పుడు కేసుల్లో ఇరికించడం వంటి పరిణామాలు కుల వివక్ష అనే చీడ చట్టాన్ని అమలు చేసే సంస్థలను సైతం ఎలా పీడిస్తుందో తెలియ జేస్తున్నాయి. సివిల్ సర్వీసెస్తో పాటు, ఉన్నత విద్యా సంస్థల్లోనూ కుల వివక్ష తీవ్రంగా వేధిస్తోంది. ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం), ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) వంటి సంస్థలలో విద్యనభ్యసించే దళిత, గిరిజన విద్యార్థులు తమ తోటి విద్యార్థుల నుంచే కాక, అధ్యాపకులు, పరిపాలక వర్గం నుంచీ సామాజిక దూరం, వేధింపులు ఎదుర్కొన్న అనేక సందర్భాలు ఉన్నాయి. 2016లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల అనే దళిత పరిశోధక విద్యార్థి ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఒక విద్యార్థి సంఘానికి చెందిన రోహిత్ను హాస్టల్ నుండి, ఉపకారవేతనం నుండి తొలగించడంద్వారా వర్సిటీపాలకవర్గం సామాజిక బహిష్కరణకు గురిచేసిందని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన, విద్యాలయాలలో కులం ఆధారంగా జరుగుతున్న రాజకీయ, మానసిక వేధింపుల తీవ్రతను ప్రపంచానికి చూపించింది. గత కొన్నేళ్లుగా ఐఐటీలు, ఎయిమ్స్ వంటి సంస్థలలో ఇలాంటి ఆత్మహత్యలు పెరగడం, విద్యారంగంలో వివక్ష అనేది ఇంకా ఒక కఠోర వాస్తవమని నిరూపిస్తున్నాయి. కేవలం విద్యారంగంలోనే కాక, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇతర ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలలోనూ కుల వివక్ష ఆరోపణలు ఉన్నాయి. ఉన్నత కులాలకు చెందిన అధికారుల ఆధిపత్యం ఉన్న శాఖలలో, బలహీన వర్గాల అధికారులు కీలక పదవులు పొందడంలో అడ్డంకులు ఎదుర్కోవడం, అకారణంగా బదిలీలు చేయబడటం, లేదా విచారణల పేరుతో లక్ష్యం చేసుకోబడటం జరుగుతోంది. తమ ప్రతిభకు తగ్గ గుర్తింపు లభించకపోవడం, నిరంతర మానసిక ఒత్తిడి కారణంగా చాలా మంది అధికారులు నిశ్శబ్దంగా రాజీపడతారు. అయితే, కొందరు ధైర్యంగా గళమెత్తినప్పుడు, వారికి ఎదురైన ప్రతిఘటనలు పూరణ్ కుమార్ ఉదంతంలా విషాదాన్ని మిగిల్చాయి. ఇలాంటి వేధింపులు కేవలం దళిత వర్గాల అధికారులకే కాక, వెనుకబడిన వర్గాల నుంచి ప్రతిభతో పైకొచ్చిన ఇతర వర్గాల వారికి కూడా ఎదురవుతున్నాయని, పాలనాపరమైన స్థానాల్లో తమ కులం కారణంగా దూరంగా ఉంచుతున్నారని, అవమానాలను ఎదుర్కొంటున్నారని గతంలో అనేక రిపోర్టులు స్పష్టం చేశాయి. ఈ సంఘటనలన్నీ, చట్టాలు ఉన్నప్పటికీ, మానసిక వేధింపులు మరియు సామాజిక బహిష్కరణ రూపంలో కుల వివక్ష ఇంకా అత్యంత శక్తివంతమైన రూపంలో మన వ్యవస్థలో మిగిలి ఉందనే నిజాన్ని తెలియజేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని అధికరణ 17 అంటరానితనాన్ని రద్దు చేసినా, ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం వంటి కఠినమైన చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, వాటిని అమలు చేసే సంస్థలలోనేలోపాలు ఉండటం అతిపెద్ద సమస్యగా మారుతోంది. ఉన్నత పదవుల్లోని వివక్ష సాధారణంగా శారీరక హింస రూపంలో కాకుండా, మానసిక వేధింపులు, పనిలో అడ్డుకోవటం, కీలక పదవులు నిరాకరించడం లేదా తప్పుడు కేసుల్లో ఇరికించడం వంటి సూక్ష్మ రూపాలలో ఉంటుంది. చట్టం దృష్టిలో ఇలాంటి మానసిక వేధింపులను నిరూపించడం చాలా కష్టం. అలాగే, వేధింపులకు గురైన అధికారి తన సీనియర్లపైనో లేదా సహోద్యోగులపైనో ఫిర్యాదు చేసినా, దర్యాప్తు చేసే వ్యవస్థ కూడా అదే అధికార వర్గానికి చెంది ఉండటం వలన, ఫిర్యాదులను పక్కన పెట్టడం లేదా వేధింపులకు గురైన వారినే అపరాధులుగా చూపించే ప్రయత్నాలు జరగడం సాధారణంగా కనిపిస్తుంది. చట్టాల కంటే కూడా సమాజంలో లోతుగా పాతుకుపోయిన సామాజిక ధోరణులు మరియు కుల అహంకారం ఈ సమస్యను కొనసాగిస్తున్నాయి. అత్యున్నత విద్య, ఉద్యోగాలు రిజర్వేషన్ల ద్వారా లభించినప్పటికీ, కొంత మంది ఉన్నత కులాలకు చెందిన వ్యక్తులు బలహీన వర్గాల అధికారులు తమకంటే పై స్థాయిలో ఉండటాన్ని సహించలేకపోతున్నారు. రిజర్వేషన్ కోటా ద్వారా వచ్చిన వారిని తక్కువ చేసి చూడటం లేదా వారి ప్రతిభను నిరంతరం ప్రశ్నించడం ఒక సాధారణ ధోరణిగా మారింది. ఈ అహంకారమే కార్యాలయాలలో అవమానం మరియు సామాజిక దూరాన్ని సృష్టిస్తుంది. సాంప్రదాయిక అంటరానితనం రూపం మారినా, ఆధునిక కార్యాలయాలలో అది లిమానసిక 'అంటరానితనం'లిగా మారింది. కీలక సమావేశాలకు పిలవకపోవడం, ముఖ్య సమాచారం ఇవ్వకపోవడం, వారిని జట్టులో చేర్చుకోకుండా సామాజిక బహిష్కరణ చేయటం వంటి చర్యల ద్వారా వివక్ష కొనసాగుతోంది. ఈ వ్యవస్థాగత ఒత్తిడికి తోడు ప్రతీకార భయం కూడా బాధితులను నిశ్శబ్దంగా ఉంచుతోంది. ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడినప్పుడు, బాధితులు ఉద్యోగం కోల్పోతామనో, పదోన్నతులు ఆగిపోతాయనో, లేదా మారుమూల ప్రాంతాలకు బదిలీ చేస్తారనో భయపడి ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతారు. పూరణ్ కుమార్ విషయంలోనూ, ఆయన నిజాయితీగా పనిచేస్తున్నా, ఆయనపై తప్పుడు కేసులు నమోదు చేయించి లక్ష్యం చేసుకోవడం ఈ ప్రతీకార ధోరణికి ఉదాహరణ. అలాగే, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు, సహోద్యోగులు లేదా సామాన్య ప్రజల నుంచి గట్టి సమర్థన లభించకపోవడం వలన, వేధింపులకు గురైన అధికారి ఒంటరి అవుతారు. వ్యవస్థాగత ఒత్తిడికి తోడు ఈ సామాజిక నిశ్శబ్దం వారిని మరింత మానసిక కుంగుబాటుకు గురి చేస్తుంది. ఈ విధంగా, చట్టాలు ఒక వైపు రక్షణ కల్పించినప్పటికీ, వాటి అమలులో ఉన్న లోపాలు మరియు వ్యవస్థలలో పాతుకుపోయిన సామాజిక దురభిమానం కలగలిసి, పూరణ్ కుమార్ వంటి ప్రతిభావంతులు, నిజాయితీపరులు బలవన్మరణానికి పాల్పడాల్సిన దుస్థితిని సృష్టిస్తున్నాయి. కేవలం చట్టాలు చేస్తే సరిపోదు, వ్యవస్థలలోని వివక్షాపూరిత వైఖరులను రూపుమాపినప్పుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది. ఈ దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి, కేవలం చట్టాలు చేయడం కాకుండా, వ్యవస్థాగత సంస్కరణలు మరియు సామాజిక దృక్పథంలో మార్పు అవసరం. ముఖ్యంగా, పని ప్రదేశాలలో వివక్షను అరికట్టడానికి నియంత్రణ యంత్రాంగాలను బలోపేతం చేయాలి. ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడినప్పుడు, బాధితులు భయం లేకుండా ఫిర్యాదు చేయడానికి వీలుగా స్వతంత్ర ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలలో బాధితులకు మానసిక మద్దతు అందించే నిపుణులు, సామాజిక న్యాయ నిపుణులు ఉండాలి. ముఖ్యంగా, ఫిర్యాదు చేసిన అధికారిపై ప్రతీకార చర్యలు తీసుకోకుండా రక్షించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి. తప్పుడు కేసులలో ఇరికించడాన్ని నిరోధించడానికి, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేసే విధంగా నిబంధనలను రూపొందించాలి. దీనితో పాటు, అన్ని ప్రభుత్వ శాఖలు మరియు సంస్థలలో కుల వివక్ష, వేధింపులపై సున్నితంగా ఉండేలా క్రమం తప్పకుండా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. అహంకారం, పక్షపాతం లేకుండా అందరినీ సమానంగా చూసే సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారానే వివక్షను తగ్గించవచ్చు. ఇక వ్యవస్థాగత వివక్షను ఎదుర్కోవడానికి, బలహీన వర్గాల అధికారులను కీలక పదవుల్లో నియమించడంలో పారదర్శకత అవసరం. దీనివల్ల వారిపై అనుమానాలు, అసహనం తగ్గుతాయి. పదోన్నతులు, బదిలీల విషయంలో కులం లేదా ఇతర వ్యక్తిగత పక్షపాతాలకు తావు లేకుండా, ప్రతిభ మరియు సేవా రికార్డు ఆధారంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలి. ఈ విధానాలన్నీ పటిష్టంగా అమలు అవుతున్నాయో లేదో తనిఖీ చేయడానికి, ప్రభుత్వాలు సామాజిక ఆడిట్లు నిర్వహించాలి. చట్టాన్ని అమలు చేసే సంస్థలలో పనిచేసే అధికారులలో కుల అహంకారం లేదా పక్షపాతం ఉంటే, అది మొత్తం వ్యవస్థకే ప్రమాదకరం. కాబట్టి, సామాజిక దృక్పథంలో మార్పు తీసుకురావడంపై దీర్ఘకాలికంగా దృష్టి సారించాలి. బాల్యం నుంచే విద్యలో సమానత్వం, సహనం మరియు సామాజిక న్యాయం గురించి అవగాహన పెంచడం, తద్వారా రాబోయే తరాలలో వివక్షకు తావు లేని వాతావరణాన్ని సృష్టించడం అనేది కీలక పరిష్కారం అవుతుంది.

# పాలించిన దేశానికే దిశానిర్దేశం చేస్తున్న భారత్!

- డిజిటల్ శక్తి తో పాలనా వ్యవస్థలో సమూల మార్పులు
- ప్రపంచ వేదికపై సాధించిన గొప్ప సాంకేతిక, ఆర్థిక విజయం
- అక్కరకు రానున్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రకటించిన 'బ్రిట్ కార్డ్' పథకం
- ఆధార్, యూపీఐ, జన్ధన్ యోజన వంటి వ్యవస్థల కలయికతో డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్
- ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఒక నమ్మకమైన మరియు శక్తివంతమైన భాగస్వామిగా భారతావని

**తేజస్విని**
**హైదరాబాద్**




ఒకప్పుడు మన దేశాన్ని వలస రాజ్యంగా పాలించిన బ్రిటన్... నేడు తమ పాలనా వ్యవస్థలో సమూల మార్పుల కోసం భారతదేశ డిజిటల్ శక్తిని, ముఖ్యంగా ఆధార్ వ్యవస్థను ఆదర్శంగా చూపడం ప్రతి భారతీయుడికీ గర్వకారణం. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ తమ దేశంలో సమగ్రమైన 'బ్రిట్ కార్డ్' పేరుతో ఒక డిజిటల్ ఐడెంటిటీ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రతిపాదన కేవలం ఒక పాలనా సంస్కరణ మాత్రమే కాదు, భారతదేశం ప్రపంచ వేదికపై సాధించిన గొప్ప సాంకేతిక, ఆర్థిక విజయాన్ని స్పష్టం చేసే చారిత్రక మలుపు. వలస పాలన గాయాల నుంచి విముక్తి పొందిన భారత్, నేడు ఒక అభివృద్ధి చెందిన దేశానికి మార్గదర్శిగా నిలబడడం అనేది మన దేశం యొక్క స్వయం సమృద్ధికి, సామర్థ్యానికి తిరుగులేని నిదర్శనం.

బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రకటించిన 'బ్రిట్ కార్డ్' పథకం ప్రధానంగా రెండు కీలక లక్ష్యాలను నెరవేర్చడానికి ఉద్దేశించబడింది. మొదటిది, అక్రమ వలసదారుల కట్టడి. ఈ డిజిటల్ ఐడీ లేకుండా యూకేలో ఎవరూ చట్టబద్ధంగా పనిచేయడానికి వీలుండదు, తద్వారా అక్రమంగా దేశంలోకి వచ్చి ఉద్యోగాలు పొందే మార్గాలను మూసివేయవచ్చు. రెండవది, ప్రభుత్వ సేవలు మరియు సంక్షేమ పథకాలను పౌరులకు మరింత సులభతరం చేయడం. ఆరోగ్య సంరక్షణ , సంక్షేమ సేవలు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ముఖ్యమైన పౌర సేవలను పొందడానికి అనేక పత్రాలు సమర్పించే కష్టం లేకుండా, ఈ ఒకే డిజిటల్ గుర్తింపు ద్వారా ప్రక్రియను వేగవంతం చేయవచ్చని బ్రిటన్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా, స్టార్మర్ తన భారత పర్యటనలో, ఆధార్ ప్రాజెక్టు నేతృత్వం వహించిన నందన్ నిలేకనిని ప్రత్యేకంగా కలవడం ఈ మొత్తం పథకంపై భారతదేశ ఆధార్ ప్రభావం ఎంత ఉందో స్పష్టం చేసింది. దాదాపు 140 కోట్లకు పైగా ప్రజలకు కేవలం పది సంవత్సరాలలోనే ఆధార్ను అమలు చేసి, దానిని వివిధ ప్రభుత్వ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ పథకాలకు విజయవంతంగా అనుసంధానించడంలో భారతదేశం సాధించిన అపారమైన విజయంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగింది.

ఒకప్పుడు కేవలం ముడిసరుకుల కోసం, తమ దేశ అవసరాల కోసం భారతదేశాన్ని దోచుకున్న పాలక దేశం, నేడు తమ పౌరుల పాలనా సమస్యలకు పరిష్కారం కోసం మనవంక చూడటం అనేది భారతదేశం యొక్క చారిత్రక ప్రస్థానానికి ఒక అద్దం. స్వాతంత్ర్యం తరువాత, పేదరికం, అవిద్య వంటి తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్న భారత్, హరిత విప్లవం నుంచి నేటి డిజిటల్ విప్లవం వరకు పటిష్టమైన వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, భారతదేశం రూపొందించిన డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ %-% ఆధార్, యూపీఐ, జన్ధన్ యోజన వంటి వ్యవస్థల కలయిక %-% ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కోట్ల మంది ప్రజలకు ఆర్థిక సమ్మిళితాన్ని, ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను తీసుకువచ్చింది. ఈ వ్యవస్థల విజయమే నేడు బ్రిటన్ను సైతం ఆకట్టుకుంది. ప్రపంచంలోనే అత్యంత సంక్లిష్టమైన మరియు భారీ జనాభా కలిగిన దేశంలో ఇంతటి విప్లవాత్మకమైన మార్పు తీసుకురాగలిగిన భారతదేశ సాంకేతిక బలం మరియు పరిపాలనా నైపుణ్యాన్ని ప్రపంచం ఇప్పుడు గౌరవిస్తోంది.

అయితే, బ్రిటన్ ఈ 'బ్రిట్ కార్డ్'ను అమలు చేయడంలో కొన్ని సవాళ్లను ఎదుర్కొనక తప్పదు. ముఖ్యంగా, వ్యక్తిగత గోప్యత మరియు డేటా భద్రతపై బ్రిటన్ పౌరులు మరియు ప్రతిపక్షాల నుండి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి, ఇది ఆధార్ విషయంలో భారత్ ఎదుర్కొన్న సవాలే. అంతేకాకుండా, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత తప్పనిసరి గుర్తింపు కార్డులు లేని దేశంలో, ఈ కొత్త పథకాన్ని పౌరులు ఎంతవరకు అంగీకరిస్తారనేది ఒక కీలకమైన సాంస్కృతిక సవాల్. అయినప్పటికీ, భారతదేశ ఆధార్ వ్యవస్థ ఈ సవాళ్లను ఎలా అధిగమించి, పౌర అంగీకారాన్ని, నమ్మకాన్ని పొందిందో అనే పాఠాలు బ్రిటన్కు అమూల్యమైన మార్గదర్శకాలు అవుతాయి. ఈ మొత్తం పరిణామం, ప్రపంచ ఆర్థిక శక్తిగా ఐదవ స్థానంలో ఉన్న భారతదేశం, ఇకపై సాంకేతిక పరిష్కారాలను అందించే ప్రపంచ నాయకత్వ పాత్రను పోషించబోతోందనడానికి ఒక శక్తివంతమైన సంకేతం.

డిజిటల్ గుర్తింపు కార్డుల ఆవిష్కరణ సమర్థవంతమైన, ఆధునిక ప్రభుత్వ సేవలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఇది పౌరుల సమయాన్ని, ఖర్చును ఆదా చేస్తూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ సేవలు %-% బ్యాంకింగ్, సంక్షేమం, విద్య మరియు ఉపాధి %-% వంటి అనేక రంగాలలో ప్రక్రియలను క్రమబద్ధీకరిస్తుంది. నేటి ఆధునిక యుగంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే బ్రిటన్ డిజిటల్ గుర్తింపు మౌలిక సదుపాయాలలో వెనుకబడి ఉంది. ఈ కొత్త డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెట్టడం వలన, దేశం తన గుర్తింపు మౌలిక సదుపాయాలను ఆధునీకరించి, భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం కావడానికి వీలవుతుంది. ఈ వ్యవస్థ మోసాన్ని మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలను గణనీయంగా తగ్గిస్తుంది. నకిలీ గుర్తింపు కార్డులతో ఉద్యోగాలు పొందడం లేదా సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేయడం అసాధ్యమవుతుంది. ముఖ్యంగా, భారతదేశంలోని ఆధార్ మరియు యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్) వంటి వ్యవస్థలు విజయవంతంగా ఆర్థిక సమ్మిళితాన్ని వేగవంతం చేసిన విధానం, బ్రిటన్లో కూడా ఆర్థిక వృద్ధి మరియు కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఇది తక్కువ పత్రాలతో ప్రభుత్వ సేవలను సులభంగా పొందే వీలు కల్పించి, పరిపాలనా భారాన్ని తగ్గిస్తుంది.

డిజిటల్ గుర్తింపు వ్యవస్థలు ఎన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య సమాజంలో అనేక కీలక ఆందోళనలను కలిగిస్తాయి. ముఖ్యంగా, ఒకే చోట పెద్ద మొత్తంలో వ్యక్తిగత సమాచారం (బయోమెట్రిక్ సమాచారం వంటి సున్నితమైన సమాచారం) కేంద్రీకృతం కావడం వలన, అది డేటా భద్రత పరంగా సైబర్ దాడులకు ఒక పెద్ద లక్ష్యంగా మారుతుంది. ఈ వ్యవస్థ రాజీపడితే , లక్షలాది మంది పౌరుల సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, ఈ వ్యవస్థ కేవలం సమర్థత కోసమే ఉద్దేశించినప్పటికీ, కాలక్రమేణా ఇది తన లక్ష్యం నుండి దారి తప్పి వేరే అంశాల కోసం ఉపయోగించబడే అవకాశం ఉంది. ఉదాహరణకు, మొదట ఉద్యోగానికి హక్కు వంటి వాటికి ఉద్దేశించిన ఐడీ, భవిష్యత్తులో పోలీసింగ్ లేదా నిఘా కోసం ఉపయోగించబడవచ్చు, దీనిని ఉద్దేశ్య విస్తరణ అంటారు. ఈ కేంద్రీకృత డేటాబేస్ను ఉపయోగించి పౌరులను నిరంతరం గమనించే నిఘా రాజ్యం ఏర్పడవచ్చు.

మరొక ముఖ్యమైన సవాల్ గోప్యత మరియు పౌర స్వేచ్ఛ పై దాని ప్రభావం. తప్పనిసరి గుర్తింపు ధృవీకరణ అనేది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛను దెబ్బతీస్తుంది. బ్రిటన్లో గతంలో నిఘా పెరిగిపోతుందనే కారణంతో తప్పనిసరి ఐడీ కార్డులను వ్యతిరేకించారు. సాంకేతికత అందుబాటులో లేని వర్గాలు బహిష్కరణ ప్రమాదంలో పడవచ్చు. స్మార్ట్ఫోన్లు, స్థిరమైన అంతర్జాల సదుపాయం లేని వృద్ధులు, లేదా ఇతర బలహీన వర్గాల ప్రజలు ఈ డిజిటల్ సేవలను పొందలేక, వివక్షకు గురయ్యే ప్రమాదం ఉంది. భారత ఆధార్ వ్యవస్థలో కూడా సాంకేతిక సమస్యలు లేదా అనుసంధానం లేకపోవడం వల్ల లబ్ధిదారులు సంక్షేమ పథకాలు పొందడంలో అడ్డంకులు ఎదుర్కొన్న ఉదాహరణలు ఉన్నాయి. అంతేకాకుండా, సురక్షితమైన, పటిష్టమైన మరియు పౌరులకు ఉపయోగపడే వ్యవస్థను నిర్మించడానికి భారీ వ్యయం మరియు సాంకేతిక అమలులో సంక్లిష్టత ఉంటాయి. గతంలో బ్రిటన్ ప్రభుత్వం చేపట్టిన కొన్ని భారీ ఐటీ ప్రాజెక్టులు విఫలమైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే, ఈ ప్రాజెక్ట్లో పొరపాట్లు లేకుండా అమలు చేయడం ఒక పెద్ద సవాలు. ఈ వ్యవస్థ ప్రజాస్వామ్య ప్రమాణాలు మరియు వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించకుండా, పౌర స్వేచ్ఛను గౌరవించే విధంగా రూపొందించబడటం అత్యంత కీలకం.

బ్రిటన్లో 'బ్రిట్ కార్డ్' వంటి ఒక భారీ డిజిటల్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి, దాన్ని నిర్వహించడానికి అత్యధిక ప్రారంభ వ్యయం తప్పనిసరి. ఈ ఖర్చులో సాంకేతిక మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ వ్యవస్థల ఏర్పాటు, ఉద్యోగులకు శిక్షణ, మరియు పౌరులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ఉంటాయి. అయితే, ఈ పెట్టుబడి వల్ల ప్రభుత్వం దీర్ఘకాలంలో గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అంచనా వేస్తోంది. ముఖ్యంగా, మోసాలను అరికట్టడం ద్వారా, అనర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి చేరకుండా నిరోధించడం ద్వారా మోసం నివారణ పరంగా భారీ పొదుపు సాధ్యమవుతుంది. అంతేకాకుండా, పత్రాల ధృవీకరణ మరియు పరిపాలనాపరమైన ప్రక్రియలు సరళతరం కావడం ద్వారా పరిపాలనాపరమైన ఖర్చు తగ్గుతుంది. మెరుగైన గుర్తింపు వ్యవస్థ బ్యాంకింగ్ మరియు ఆర్థిక రంగంలో వృద్ధిని, ముఖ్యంగా ఫిన్టెక్ మరియు డిజిటల్ ఆర్థిక సేవల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు మరింత ఉత్తేజాన్ని ఇస్తుంది.

ఈ డిజిటల్ గుర్తింపు వ్యవస్థ విజయం సాధించాలంటే, ప్రజల విశ్వాసం మరియు చట్టబద్ధత అత్యంత కీలకం. ఈ నమ్మకాన్ని నిర్మించడానికి, ప్రభుత్వం అత్యంత పారదర్శకత పాటించాలి. డేటా ఎలా సేకరించబడుతుంది, ఎక్కడ నిల్వ చేయబడుతుంది, ఎవరు దాన్ని ఉపయోగించగలరు అనే విషయాలపై పూర్తి స్పష్టత ఇవ్వాలి. అంతేకాకుండా, వ్యవస్థ పనితీరుపై స్వతంత్ర సంస్థల ద్వారా ఆడిట్లు నిర్వహించడం, వాటి నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచడం చాలా ముఖ్యం. ఒకవేళ కొంతమంది పౌరులు తమ గోప్యతకు భంగం కలుగుతుందని భావించి ఈ వ్యవస్థను వ్యతిరేకిస్తే, లేదా దానిపై తప్పుడు సమాచారం వ్యాప్తి చెందితే, ప్రభుత్వం నిరంతరంగా, చురుకుగా ప్రజా భాగస్వామ్యం ద్వారా వారికి సమాధానాలు ఇవ్వాలి. పౌర హక్కుల సంఘాలతో నిరంతరం సంప్రదింపులు జరపడం, గోప్యతకు హామీ ఇచ్చే బలమైన చట్టాలను తీసుకురావడం ద్వారా మాత్రమే ప్రజల భయాలను తొలగించి, ఈ వ్యవస్థకు చట్టబద్ధతను పెంచగలుగుతారు.

యూకేలో బ్రిట్ కార్డ్ కొత్తదైనప్పటికీ, ప్రపంచంలోని అనేక దేశాలు ఇప్పటికే ఇలాంటి డిజిటల్ గుర్తింపు వ్యవస్థలను అమలు చేస్తున్నాయి. భారతదేశ ఆధార్ కాకుండా, ఈ-రెసిడెన్సీ పథకం ద్వారా పేరుగాంచిన ఎస్టోనియా, అలాగే ఇతర నార్డిక్ దేశాలు (ఉదాహరణకు డెన్మార్క్) మరియు ఆస్ట్రేలియా వంటి దేశాలలో డిజిటల్ గుర్తింపు వ్యవస్థలు అమలులో ఉన్నాయి. ఎస్టోనియాలో అధిక స్థాయి డిజిటల్ సేవలు విజయవంతమయ్యాయి, ఎందుకంటే ప్రభుత్వం గోప్యత మరియు డేటా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, పౌరులకు తమ డేటాపై పూర్తి నియంత్రణ కల్పించింది. దీనికి విరుద్ధంగా, ఆధార్ వంటి భారీ వ్యవస్థలు అమలులో ఉన్న చోట, తక్కువ సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారు లేదా మారుమూల ప్రాంతాల ప్రజలు బహిష్కరణకు గురయ్యే ప్రమాదాలు ఉన్నాయి. ప్రతి దేశం తమ స్థానిక చట్టాలు, గోప్యత ప్రమాణాలు మరియు సాంకేతిక నైపుణ్యాల స్థాయికి అనుగుణంగా తమ డిజిటల్ గుర్తింపు వ్యవస్థలను రూపొందించుకోవాలి. ఈ అంతర్జాతీయ అనుభవాలు బ్రిటన్కు, ముఖ్యంగా ఆర్థిక వ్యయాన్ని నిర్వహించడంలోనూ, పాలనలో మెరుగైన పద్ధతులను అనుసరించడంలోనూ అమూల్యమైన పాఠాలు నేర్పుతాయి.

భారతదేశం కేవలం డిజిటల్ గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్ ద్వారా మాత్రమే కాక, ఇతర ముఖ్య రంగాలలో కూడా బ్రిటన్కు మరియు ప్రపంచానికి తమ సహాయ సహకారాలను అందిస్తోంది. సాంకేతికతలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) అందించిన విజయం ఒక అద్భుతమైన ఉదాహరణ. బ్రిటన్ సహా అనేక పశ్చిమ దేశాలు ఈ తక్షణ చెల్లింపుల వ్యవస్థ యొక్క సరళత, వేగం మరియు తక్కువ ఖర్చుతో కూడిన స్వభావాన్ని అధ్యయనం చేస్తున్నాయి. భారతదేశం ఈ సాంకేతికతను ఇతర దేశాలకు విస్తరించడానికి భాగస్వామ్యాలను చురుకుగా ప్రోత్సహిస్తోంది, దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ చెల్లింపుల వ్యవస్థను మరింత సరళతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆర్థిక సాంకేతిక మౌలిక సదుపాయాలు భారతీయ వలసదారులకు మరియు ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి ఎంతో ప్రయోజనకరం.

సాంకేతికతతో పాటు, వ్యాపారం మరియు రక్షణ రంగాలలో కూడా భారతదేశం తన సహకారాన్ని విస్తరిస్తోంది. ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వాణిజ్యాన్ని, పెట్టుబడులను పెంచడానికి ఉద్దేశించబడింది. ఇది కేవలం వస్తువుల మార్పిడికి మాత్రమే కాకుండా, సేవల రంగంలో, ముఖ్యంగా సాఫ్ట్వేర్ మరియు ఐటీ రంగంలో భారతీయ నిపుణులకు మరింత ప్రయోజనం చేకూరుస్తుంది. దీనితో పాటు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత మరియు రక్షణ సహకారం కీలకంగా మారింది. ఇక్కడ భారతదేశం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. రెండు దేశాల మధ్య రక్షణపరమైన శిక్షణలు, సమాచార మార్పిడి మరియు సముద్ర భద్రతలో పరస్పర సహకారం స్థిరత్వానికి తోడ్పడుతుంది.

చివరగా, ఆరోగ్యం మరియు శీతోష్ణస్థితి మార్పు వంటి ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా భారతదేశం క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో, భారతదేశం ప్రపంచంలోనే 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్' గా నిరూపించుకుంది, తక్కువ ధరకే టీకాలను మరియు ఔషధాలను ప్రపంచానికి అందించింది. బ్రిటన్ వంటి దేశాలు కూడా ఈ భారతీయ ఉత్పత్తి సామర్థ్యం నుండి ప్రయోజనం పొందాయి. అంతేకాకుండా, భారతదేశం యొక్క సౌరశక్తి మరియు పునరుత్పాదక ఇంధన పరిష్కారాలు, అలాగే శీతోష్ణస్థితి మార్పులను ఎదుర్కోవడానికి చేపట్టిన ఉమ్మడి కార్యక్రమాలు ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నాయి. ఈ బహుముఖ సహకారాల ద్వారా, భారతదేశం కేవలం సాంకేతిక ఆదర్శంగానే కాక, ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఒక నమ్మకమైన మరియు శక్తివంతమైన భాగస్వామిగా నిరూపించుకుంటుంది.

బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రతిపాదించిన 'బ్రిట్ కార్డ్' పథకం భారతదేశ ఆధార్ వ్యవస్థ నుండి స్ఫూర్తి పొందడం అనేది, ఒకప్పటి పాలక దేశానికి నేటి భారత్ సాంకేతిక ఆదర్శంగా నిలవడాన్ని సూచించే ఒక చారిత్రక పరిణామం. ఈ వ్యవస్థ అక్రమ వలసలను నిరోధించడం, ప్రభుత్వ సేవలు, ఆర్థిక కార్యకలాపాలు మరియు యూపీఐ వంటి చెల్లింపుల వ్యవస్థల ద్వారా పరిపాలనాపరమైన సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ భారీ డిజిటల్ వ్యవస్థకు ప్రారంభ వ్యయం అధికంగా ఉండటంతో పాటు, గోప్యత మరియు డేటా భద్రతపై ప్రజలలో నెలకొన్న భయాలు, నిఘా రాజ్యం ఏర్పడగలదనే ఆందోళనలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. అయినప్పటికీ, ఎస్టోనియా, భారత్ వంటి దేశాల అంతర్జాతీయ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, పారదర్శకత మరియు పౌర భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా ప్రజా విశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత బ్రిటన్ ప్రభుత్వంపై ఉంది. డిజిటల్ గుర్తింపు మాత్రమే కాకుండా, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు మరియు రక్షణ సహకారం వంటి రంగాలలో కూడా బ్రిటన్తో భారత్ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఒక శక్తివంతమైన భాగస్వామిగా తన పాత్రను ధృవీకరించుకుంటోంది. ఈ 'బ్రిట్ కార్డ్' ప్రాజెక్ట్ విజయం, సాంకేతికత ద్వారా ఉత్తమ పాలన సాధ్యమని నిరూపించినప్పటికీ, పౌర స్వేచ్ఛ మరియు ప్రభుత్వ నియంత్రణ మధ్య సమతుల్యతను సాధించడంలో దాని భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

# సమాచార హక్కు చట్టానికి 20 ఏళ్లు




**రామ కిష్టయ్య సంగన**
**9440595494**

భారత ప్రజాస్వామ్య చరిత్రలో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని బలపరుస్తూ ప్రజలకు పాలనపై ప్రశ్నించే అధికారం కల్పించిన చట్టం సమాచార హక్కు చట్టం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్న మౌలిక సూత్రానికి న్యాయం చేస్తూ, ఈ చట్టం దేశ ప్రజలకు ఒక విప్లవాత్మక సాధనంగా మారింది. భారత పార్లమెంటు ఆమోదంతో రూపొందిన ఈ చట్టం 2005 జూన్ 15న రాష్ట్రపతి ఆమోదం పొందగా, 120వ రోజు అయిన అక్టోబర్ 12, 2005న దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఆ రోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ నూతన అధ్యాయంగా నిలిచి పోయింది.

సమాచార హక్కు చట్టం పుట్టుక వెనుక ప్రజా ఉద్యమాల సుదీర్ఘ పోరాటం ఉంది. రాజస్థాన్ రాష్ట్రంలో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ (%వీఖూా%) వంటి సామాజిక సంస్థలు ప్రభుత్వ ఖాతాల పారదర్శకత కోసం చేసిన పోరాటం ఈ చట్టానికి పునాది వేసింది. "ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నడుస్తుంది, కాబట్టి ప్రజలకు లెక్క చెప్పాల్సిందే" అనే నినాదంతో ప్రారంభమైన ఆ ఉద్యమం దేశవ్యాప్త చైతన్యానికి దారితీసింది. చివరికి యూపీఏ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాచార హక్కు బిల్లును రూపొందించి పార్లమెంటులో ఆమోదింప జేసింది.

ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం... ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను, బాధ్యతను పెంచడం. ప్రభుత్వ నిర్ణయాలు, ఫైళ్లు, కాంట్రాక్టులు, టెండర్లు, ఖర్చులు వంటి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా అవినీతి తగ్గించడం, ప్రజా నిధుల వినియోగాన్ని సక్రమంగా పర్యవేక్షించడానికి ప్రజలకు అవకాశం కల్పించడం దీని లక్ష్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) కింద పౌరులకు ఇచ్చిన మాటల స్వేచ్ఛలో భాగంగానే సుప్రీంకోర్టు సమాచార హక్కును మౌలిక హక్కుగా పరిగణించింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి ప్రభుత్వం నుండి సమాచారాన్ని అడిగే చట్టబద్ధ హక్కు ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అన్ని సంస్థలు ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వహించాలి. దరఖాస్తు లిఖిత పూర్వకంగా లేదా ఆన్లైన్ ద్వారా సమర్పించవచ్చు. సాధారణంగా సమాచారం ఇవ్వడానికి 30 రోజులు గడువు ఉంటే, జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 48 గంటల్లోపే సమాధానం ఇవ్వాలి. సమాచారం ఇవ్వడంలో జాప్యం జరిగితే లేదా నిరాకరించినట్లయితే సంబంధిత అధికారిపై రోజుకు రూ.250 చొప్పున జరిమానా విధించే అవకాశం చట్టంలో ఉంది.

ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు దీన్ని శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్లు, భూముల రికార్డులు, విద్యా నియామకాలు, స్థానిక సంస్థల ఖర్చులు వంటి అనేక అంశాల్లో పౌరులు సమాచారాన్ని కోరారు. అనేక అవినీతి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. మహారాష్ట్రలో భూసంబంధిత అవినీతి కేసులు, ఢిల్లీలో పాఠశాల భవనాల నిర్మాణంలో జరిగిన మోసాలు, బడ్జెట్ వినియోగాల్లో గోప్యతల ఉల్లంఘనలు ఈ చట్టం ద్వారానే బహిర్గతమయ్యాయి. ప్రజల చేతుల్లో ఈ చట్టం నిజమైన ప్రజాస్వామ్య పరికరంగా మారింది.

చట్టం అమలుకు సంబంధించి కేంద్ర సమాచార కమిషన్ (%జ×జ%), రాష్ట్ర సమాచార కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. సమాచారం ఇవ్వని అధికారులను ప్రశ్నించడం, ప్రజల పిటిషన్లను విచారించడం వీటి బాధ్యత. తొలి కేంద్ర సమాచార కమిషనర్ వాజాహత్ హబీబుల్లా కాగా, అనేక రాష్ట్రాల్లోనూ ఇలాంటి కమిషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమిషన్లు పౌరుల హక్కులను కాపాడడంలో, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను తీసుకు రావడంలో విశేష పాత్ర పోషించాయి. 2019లో చట్టంలో జరిగిన సవరణలతో కమిషనర్ల పదవీకాలం, వేతనాల నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడింది. ఈ మార్పులు పారదర్శకతను బలహీన పరిచే అవకాశం ఉందన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఇంకా ప్రభావవంతమైన సాధనంగానే ఉంది. అయితే దాని వినియోగం తగ్గిపోవడం, సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, కొన్నిసార్లు సమాచారం కోరిన వ్యక్తులపై దాడులు జరగడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రజల కంటిచూపును నిలబెట్టే వ్యవస్థ ఇది. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని తెలుసుకొని వినియోగించాలి. అక్టోబర్ 12, 2005న భారత ప్రజాస్వామ్యం మరింత బలపడిందిబీ ప్రజల చేతిలో ఒక పెన్నుతో సత్యాన్ని వెలికితీసే శక్తి అప్పగించబడిన రోజు అది.

# అదృష్టం ఊరికే రాదు..అందుకోవడానికి సిద్ధంగా ఉండాలి

అదృష్టం అలా అలా ఊరికే రాదు.ఎవరైనా దాన్ని అందుకోడానికి సదా సిద్ధంగా ఉంటేనే అంది వస్తుంది.ఒక ప్రాణం కాపాడడం అలాంటి అదృష్టమే.దానికి వైద్యుడే కానక్కర లేదు.కొద్ది పాటి అవగాహన,కొంచెం శిక్షణ దొరికితే చాలా సందర్భాల్లో ప్రతీ పౌరుడూ ప్రాణం నిలపగలడు.కొన్ని ప్రాణాలు నిలవడం ద్వారా ఆయా వ్యక్తులూ,వారి కుటుంబాలకు మేలు జరిగే అవకాశాలు సమాజంలో మెరుగుపడతాయి.మొదట నా స్వంత అనుభవానికి వద్దాం.వైద్యునిగా,ప్రత్యేకించి అనస్థీషియా (మత్తువైద్యం) నిపుణుడిగా ఉండడం ఎవరికైనా అరుదుగా దక్కే అదృష్టం నాకు దక్కింది.అదేమిటంటే నా చేతిలో నా తండ్రి ప్రాణం తిరిగి దక్కడం.నేను 2001 లో ఎంపీ గా ఉన్న రోజుల్లో ఏదో అధికారిక పర్యటనలో ఉండగా మా పల్లెటూరు, పాలికవలస నుండి ఫోన్ వచ్చింది..నాన్నకు బాగులేదని.పార్వతీపురం నుండి ఆ ఊరు నలభై కిలోమీటర్ల దూరం.అప్పుడు గ్రామీణ రోడ్లు కూడా కొంచెం తక్కువ సాఫీ.అప్పటికే నాన్న బీపీ పేషెంట్ కనుక ఎందుకైనా మంచిదని అత్యవసర మందులు పట్టుకుని బయలుదేరాను.అలా ఇంటికి చేరి మూడు నిమిషాలు అయ్యాయో లేదో నాన్నకి (కార్డియాక్ అరెస్ట్) గుండె, ఊపిరి ఆగిపోయాయి.వెంటనే ఆయన్ని సరైన పొజిషన్ లో ఉంచి నోటితో శ్వాస అందిస్తూ,గుండె పై బలంగా నొక్కుతూ అత్యవసర ప్రక్రియ చేపట్టాను.కాసేపటికి ఆయన గుండె కొట్టుకోవడం,ఊపిరి తీసుకోవడం మళ్లీ మొదలైంది.గండం గట్టెక్కింది.ఇక మిగతా వైద్యం కోసం హాస్పిటల్ కి తక్షణం పంపే ఏర్పాట్లు చేశాను. ఇదంతా ప్రత్యక్షంగా చూస్తున్న ఆ గ్రామీణులకే కాదు,బాగా చదువుకున్న అనుచరులకు,సెక్యూరిటీ సిబ్బంది కి కూడా వింత.ఆశ్చర్యం.నాకు పట్టరాని ఆనందం.తలుచుకుంటే ఇప్పటికీ అంతే ఆనందం. గుండె,ఊపిరి ఆగిపోయిన క్షణాల్లో అందించే ప్రాథమిక అత్యవసర ప్రక్రియ ( కార్డియో పల్మనరీ రిససిటేషన్) క్లిష్టమైన ప్రక్రియ కాదు.ఎవరైనా నేర్చుకోగలరు.

గతంలో అది వైద్యులకే పరిమితమైన విద్య.ఇప్పుడు అందరూ నేర్చుకోవాల్సిన ప్రాథమిక నైపుణ్యం.ఎందుకంటే ఆ మొదటి క్షణాల్లో అందించే వైద్య సహాయం ద్వారా ఎన్నో ప్రాణాలు కాపాడగలం.చాలా చిన్న చిన్న నైపుణ్యాలు..రోగిని గట్టి బల్లపై లేదా రోడ్డుపై పడుకోబెట్టడం, ఛాతీ పై తగు బలంతో నిమిషానికి 100 సార్లు చేతులతో వత్తిడి ఇవ్వడం,అభ్యంతరం లేకపోతే నోటికి నోటి ద్వారా శ్వాస అందించడం లాంటి వాటితో ఒక ప్రాణాన్ని తిరిగి తీసుకురావచ్చు.ఈ నైపుణ్యాలపై విద్యార్థుల్లో,పౌరులందరిలో అవగాహన,శిక్షణ కల్పించాలి.అలా కల్పించడానికి అనస్థీషియా వైద్యుల్ని ముందు వరసలో ఉంచాలి..ఎందుకంటే అది వారి చదువు లో భాగం. ప్రస్తుతం ఈ దిశగా జరుగుతున్న కృషి చాలా ప్రాథమిక స్థాయిలో ఉంది.ప్రభుత్వం,పౌర సమాజం దృష్టి పెడితే ప్రజారోగ్య కోణంలో సమాజానికి చాలా మేలు జరుగుతుంది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కార్తిక్ లైవ్ 11 నగరాల విస్తృత దక్షిణ భారత టూర్

ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రముఖ గాయకుడు మరియు సాంగ్‌రైటర్ కార్తిక్ యొక్క 'కార్తిక్ లైవ్' టూర్‌ను ప్రకటించింది. ఈ టూర్‌లో దక్షిణ భారతదేశం అంతటా 11 నగరాలు – తిరుపతి, వరంగల్, విశాఖపట్నం, కోయంబత్తూరు, కొచ్చి, రాజమండ్రి, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, చెన్నై మరియు మదురై సందర్శించనున్నారు. ఈ టూర్ నవంబర్ 30, 2025 నుండి ప్రారంభమై 2026 మార్చి వరకు జరుగుతుంది.
కార్తిక్ భారతీయ సంగీత రంగంలో 8,000కి పైగా పాటలలో పాడిన, వివిధ భాషల్లో తన ప్రతిభ చూపించిన అత్యంత ప్రతిభావంతులైన వాయిస్‌లలో ఒకడు. ఆయన తన అభిమానులకు ఈ టూర్ ద్వారా ప్రత్యక్ష సంగీత అనుభవాన్ని అందిస్తూ, పాటలతో అపురూపమైన సంస్మరణలను పంచాలనుకుంటున్నారు.
ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈవో స్వోనన్ షా ఈ టూర్ ద్వారా లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ మెట్రోలకే పరిమితం చేయకుండా ప్రాంతీయ మార్కెట్ల వరకు తీసుకువెళ్లడమే లక్ష్యమని తెలిపారు. కార్తిక్ పాటలు ప్రేక్షకులందరికీ సులభంగా చేరేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.
టికెట్లు ప్రస్తుతం బుక్‌మైషో వెబ్‌సైట్‌లో లభ్యమవుతున్నాయి. ఈ టూర్‌లో కార్తిక్ తన ప్రసిద్ధ పాటలు 'రామ్ సీతా రామ్', 'బేఖా', 'ఐ యామ్ ఇన్ లవ్' మరియు ఇతర హిట్‌లను ప్రదర్శిస్తాడు. మెక్‌డోవెల్స్ సోడా యారి జామ్ ఈవెంట్స్ కొంత భాగాన్ని స్పాన్సర్ చేస్తున్నాయి.
కార్తిక్ లైవ్ టూర్ మెలోడి, ఎనర్జీ మరియు ఆత్మీయతతో నిండిన ప్రత్యేక సంగీత అనుభవాన్ని ఆడిటోరియంలో ప్రేక్షకులకు అందిస్తుంది. ప్రతి ప్రదర్శనలో ఆయన ప్రేమ, భావోద్వేగం మరియు ఆత్మీయ కనెక్షన్‌తో మెలికలు వేసే పాటలతో ఆరాధకులతో మమేకం అవుతాడు.




## దుబాయిలో దీపావళి పండుగ వైభవం



దుబాయిలో దీపావళి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. నగరం అంతటా రంగోలీలు, దీపాలు, సంబరాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో వెలుగుతో మెరుస్తోంది. గ్లోబల్ విలేజ్ లోని దీపావళి మేళా, అల్సీఫ్ లో 'నూర్ ఫెస్టివల్ ఆఫ్ లైట్స్' వంటి ఈవెంట్స్ లో నృత్యం, సంగీతం, హాస్యం, వర్క్‌షాపులు ఆకట్టుకుంటున్నాయి. 400కి పైగా భారతీయ రెస్టారెంట్లు ప్రత్యేక మెనూలు అందిస్తున్నాయి. అట్లాంటిస్, జుమైరాహ్, జమావార్ వంటి ప్రసిద్ధ హోటల్స్ లో పండుగ భోజనాలు లభించనున్నాయి. నగరమంతా అద్భుతమైన పటాకుల ప్రదర్శనలు జరుగనున్నాయి. బంగారం, వజ్రాలు, పరిమళాలు, స్వీట్లు, దీపాలు వంటి పండుగ కొనుగోళ్లపై భారీ డిస్కౌంట్లు, బహుమతులు, గిఫ్ట్ వౌచర్లు అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయాల మరియు ఆధునికతల సమ్మేళనంగా దుబాయిలో దీపావళి ఎంతో మధురంగా, వెలుగులతో సజీవంగా మారుతుంది.

## టాటా ఎల్క్సీ రెండో త్రైమాసికంలో స్థిరమైన వృద్ధి సాధించింది




2025 సెప్టెంబర్ 30తో ముగిసిన రెండవ త్రైమాసికంలో టాటా ఎల్క్సీ రూ. 918.1 కోట్ల ఆపరేటింగ్ ఆదాయాన్ని నమోదు చేసింది, గత త్రైమాసికంతో పోలిస్తే 2.9% వృద్ధిని సాధించింది. లాభం ముందు పన్ను రూ. 214.7 కోట్లు, నికర లాభం రూ. 154.8 కోట్లు కాగా, అమెరికా మార్కెట్ లో ఆదాయం 7.9% పెరిగింది. మీడియా – కమ్యూనికేషన్ విభాగం 6.8% వృద్ధిని, ట్రాన్స్‌పోర్టేషన్ విభాగం 0.7% వృద్ధిని నమోదు చేశాయి. సుజుకి కోసం తిరువనంతపురంలో క్లౌడ్ హిల్ సెంటర్, బయర్ కోసం మెడికల్ డివైసెస్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభించబడినాయి. హెల్త్‌కేర్, సిస్టమ్ ఇంటిగ్రేషన్ విభాగాల్లో కొత్త ఒప్పందాలు, 20.5% వృద్ధితో మెరుగైన పనితీరు కనబర్చారు. కంపెనీ ఏఐ ఆధారిత సేవలలో పెట్టుబడులు పెంచుతూ, నిలకడైన వృద్ధికి బలమైన పునాది వేసుకుంది.

## తక్కువ కాలంలో అత్యున్నత ఏఐ సేవల సంస్థగా టీసీఎస్ ప్రయాణం

TATA CONSULTANCY SERVICES

టీసీఎస్ సంస్థ సెకండ్క్వార్టర్‌లో బలమైన ఆర్థిక ప్రదర్శనతో పాటు భారీ వ్యూహాత్మక పెట్టుబడులు ప్రకటించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఏఐ ఆధారిత టెక్నాలజీ సేవల సంస్థగా మారాలని లక్ష్యంగా పెట్టుకుని, 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డాటాసెంటర్‌తో పాటు సేల్స్‌ఫోర్స్ నిపుణ్యాలు కలిగిన లిస్ట్‌ఎన్‌గేజ్ సంస్థను కొనుగోలు చేసింది. ఉద్యోగుల ఏఐ నైపుణ్యాలను పెంపొందించేందుకు 2.75 లక్షల మంది పాల్గొన్న ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ హ్యాకతాన్ నిర్వహించింది. వివిధ పరిశ్రమలలో విస్తృత భాగస్వామ్యాలతో పాటు, ఆరోగ్య, ఇన్సూరెన్స్, చమురు, రీటైల్, బ్యాంకింగ్ తదితర రంగాలలో ఉన్నత స్థాయి డిజిటల్ పరిష్కారాలను అందిస్తూ తన నైపుణ్యాన్ని చాటింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, దేశీయంగా మరియు అంతర్జాతీయంగా డేటా స్వావలంబన, క్లౌడ్, మరియు ఏఐ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తోంది. కంపెనీకి ఆర్థికంగా బలమైన స్థితి, పెరిగిన లాభదాయకత, మరియు బలమైన కాంట్రాక్ట్ విలువలతో తన విజయపథాన్ని కొనసాగిస్తోంది.

## సక్రా హాస్పిటల్‌కు ఏఏసీఐ గుర్తింపు - కొత్త ప్రమాణాలు స్థాపన



కర్ణాటకలో మొట్టమొదటి సారిగా, సక్రా వరల్డ్ హాస్పిటల్‌కు గ్లోబల్ ప్రాముఖ్యత కలిగిన అమెరికన్ అక్రెడిటేషన్ కమిషన్ ఇంటర్నేషనల్ (ఏఏసిఐ) గుర్తింపు లభించింది. ఇది హాస్పిటల్‌లో నాణ్యత, భద్రత, మరియు రోగి కేంద్రిత సేవల పరంగా అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నదని చాటి చెప్పింది. డాక్టర్లు, నర్సులు, మరియు మద్దతు బృందం కృషిని గుర్తించిన ఈ గుర్తింపు, హాస్పిటల్ నిర్వహణలో అంతర్జాతీయ ప్రమాణాలను ప్రతిబింబించేలా మార్పులు తీసుకువచ్చింది. ఈ ఘనతతో, సక్రా హాస్పిటల్ భారతదేశంలో ప్రపంచ స్థాయి వైద్యసేవలకు మార్గనిర్దేశకంగా మారుతుండగా, వైద్య పర్యాటనలోనూ దేశ స్థాయిని పెంచడంలో కీలకపాత్ర పోషిస్తోంది.

## కెనరా రొబెకో ఏఎంసీ యాంకర్ ఇన్వెస్టర్ల నుండి భారీ పెట్టుబడి




కెనరా రొబెకో ఆస్తి నిర్వహణ సంస్థ తన ప్రాథమిక పబ్లిక్ ఆఫర్‌కు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుండి ₹397.8 కోట్లను సమీకరించింది. ఒక్కో షేరు ధరను ₹266 వద్ద నిర్దేశించి, మొత్తం 1,49,56,306 ఈక్విటీ షేర్లను అంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించారు. వీటిలో 76.73 శాతం దేశీయ మ్యూచువల్ ఫండ్లు 18 పథకాల ద్వారా పెట్టుబడి పెట్టాయి. ప్రముఖ పెట్టుబడిదారుల్లో ఎస్బిఐ, ఐసీఐసీఐ, నిప్పాన్, కోటక్, ఆదిత్య బిర్లా, యాక్సిస్, డీఎస్పీ, మిరాయ్, హెచ్ఎస్‌బీసీ, ఫ్రాంక్లిన్, మోతీలాల్ ఓస్వాల్ వంటి పెద్ద మ్యూచువల్ ఫండ్లు ఉన్నాయి. ఈ పబ్లిక్ ఇష్యూ అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 13, 2025 వరకు అందుబాటులో ఉంటుంది.

## 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ విడుదల




టయోటా కిర్లోస్కర్ మోటార్ 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ రూపకల్పనతో ప్రీమియం ఎస్‌యూవీ అనుభూతిని కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించబడింది. కొత్త మోడల్‌లో స్పోర్టీ గ్రిల్, డ్యూయల్ టోన్ రూఫ్, హుడ్ ఎంబ్లమ్, బ్లాక్ అలాయ్ వీల్స్ వంటి మెరుగైన ఎక్స్‌టీరియర్ లక్షణాలున్నాయి. ఇంటీరియర్లలో డ్యూయల్ టోన్ సీట్లు, ఆటో-ఫోల్డ్ మిరర్లు, టిపిఎంఎస్ వంటి ఆధునిక భద్రతా సదుపాయాలు ఉన్నాయి. ఇది 4%ఇ%2 ఆటోమేటిక్ మరియు మాన్యువల్ వేరియంట్లలో లభిస్తుంది. శక్తివంతమైన 2.8 లీటర్ల డీజిల్ ఇంజిన్‌తో, ఇది అధిక శక్తి మరియు పనితీరును అందిస్తుంది. బుకింగ్‌లు అక్టోబర్ రెండవ వారంలో ప్రారంభం కానున్నాయి.

## బిట్సాం, మసాయ్ కలిసిన కొత్త పరీక్ష ప్రకటన




బిట్సాం మరియు మసాయ్ సంయుక్తంగా టాప్-2025 పేరుతో జాతీయ స్థాయి ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షను అక్టోబర్ 12న నిర్వహించనున్నారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రొడక్ట్ మేనేజ్మెంట్, బిజినెస్ అనలిటిక్స్, ఫిన్‌టెక్ మరియు డిజిటల్ మార్కెటింగ్ వంటి ఆరున్నెలల కోర్సులకు ఎంపిక కావచ్చు. మార్కుల ఆధారంగా కోర్సు ఎంపికకు అవకాశం కల్పించడం దీని ప్రత్యేకత. అగ్రశ్రేణి 20 మంది విద్యార్థులకు ప్రోగ్రాం అనంతరం దుబాయ్‌లో జరిగే కృత్రిమ మేథస్సు సదస్సులో పాల్గొనే అవకాశం కలుగుతుంది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేథస్సు రంగానికి అనుగుణంగా ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. ప్రవేశ ఫీజు ₹99 మాత్రమే కాగా, పరీక్ష మొత్తం 60 నిమిషాల పాటు జరుగుతుంది.

## బ్రూక్‌ఫీల్డ్ ఇండియాలో 10 గిగావాట్లు వినియోగం

బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ట్రాన్సిషన్ ఫండ్ 2 ద్వారా భారత్‌లో 10 గిగావాట్ల విండ్స్, సౌర శక్తి మరియు స్టోరేజ్ ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు 20 బిలియన్ డాలర్లు సేకరించింది. ఇప్పటికే 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో రూ. 50,000 కోట్లతో 9,000 మెగావాట్ల శక్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ పెట్టుబడులు భారతదేశంలోని శుద్ధమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న పునరుత్పాదక శక్తి పరిష్కారాలను ప్రోత్సహిస్తూ, సమగ్ర శక్తి మార్పిడి లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయి.

## కొమాకి ఎలక్ట్రిక్ ఫ్యామ్ స్కూటర్లు కుటుంబ ప్రయాణానికి పరిష్కారం



విజయవాడలో కొమాకి ఎలక్ట్రిక్ కంపెనీ తమ కొత్త త్రిచక్ర ఎలక్ట్రిక్ స్కూటర్లను ఫ్యామ్ 1.0 (రూ. 99,999/-) మరియు ఫ్యామ్ 2.0 (రూ. 1,26,999/-) ధరల వద్ద ప్రారంభించింది. ఇవి కుటుంబ ప్రయాణాలకే కాక, వాణిజ్య అవసరాలకూ సరిపోయేలా రూపొందించబడ్డాయి. ఫ్యామ్ 1.0 ఒక్కసారి చార్జింగ్‌పై 100 కిలోమీటర్లకు పైగా, ఫ్యామ్ 2.0 అయితే 200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంది.
ఈ స్కూటర్లు లిపో4 బ్యాటరీలతో నడుస్తున్నాయి, ఇవి 3000 నుండి 5000 చార్జ్ సైకిళ్ళ వరకు పనిచేసే సామర్థ్యంతో, తక్కువ వేడి ఉత్పత్తి, పేలుడు ప్రమాదాలు లేకుండా, వేగంగా చార్జింగ్ అయ్యే విధంగా రూపుదిద్దబడ్డాయి. ఇవి పర్యావరణానికి హానికరమైన ధాతువులను కలిగి ఉండవు, దీని వలన పర్యావరణానికి హానికరం తక్కువగా ఉంటుంది. స్కూటర్లలో స్పీడ్, బ్యాటరీ స్థితిని నిరంతరం పర్యవేక్షించే సెన్సర్లు, ఆటో సెల్ఫ్ డయాగ్నోసిస్, రివర్స్ అసిస్ట్, గేర్ మోడ్‌లు, ఆటో హోల్డ్ బ్రేక్ సిస్టమ్, స్మార్ట్ డాష్‌బోర్డ్ వంటి ఆధునిక సాంకేతికతలు వినియోగదారులకు మరింత సౌకర్యాన్ని అందిస్తాయి.
ఈ స్కూటర్లలో 80 లీటర్ల బూట్ స్పేస్, ముందు బాస్కెట్, విశాలమైన సీట్లు, మెటాలిక్ బాడీ, అదనపు ఎల్‌ఈడి లైట్లు, హ్యాండ్ బ్రేక్, ఫుట్ బ్రేక్ వంటివి ఉన్నాయి. ఇవి కుటుంబాల రోజువారీ ప్రయాణాలను సులభతరం చేస్తాయి. గుంజన్ మల్హోత్రా, కొమాకి సహ వ్యవస్థాపకురాలు మాట్లాడుతూ, "ఫ్యామ్ స్కూటర్ల ద్వారా కొత్త తరం వినియోగదారులకు తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, స్మార్ట్‌గా ప్రయాణించే మార్గం అందించాం," అన్నారు.

## ఐఫాట్ ఇండియా 2025: హరిత సాంకేతికతకు వేదిక



ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో అక్టోబర్ 14 నుండి 16 వరకు జరిగే ఐఫాట్ ఇండియా 2025 దేశంలోనే అతిపెద్ద నీటి, మలమూత్రం, ఘన వ్యర్థాలు, రీసైక్లింగ్ టెక్నాలజీల వాణిజ్య ప్రదర్శనగా నిలవనుంది. ఈసారి 45,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జరిగే ఈ ప్రదర్శనలో 30ం దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్లు, 50 దేశాల నుంచి 28,000కిపైగా సందర్శకులు హాజరవుతారు. కెనడా, నెదర్లాండ్స్, జర్మనీ, దక్షిణ కొరియా, హంగేరీ, ఆస్ట్రేలియా దేశాల ప్రత్యేక పావిలియన్లు ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ప్రదర్శనలో 15,000కిపైగా పరిష్కారాలు ప్రదర్శించబడి, 2,000కిపైగా బయ్యర్-సెల్లర్ మీటింగ్స్ జరగనుండగా, మునిసిపాలిటీలు, కార్పొరేట్ సంస్థలు, నిర్మాణ కంపెనీలు తదితరాలు ఈ ప్లాట్‌ఫాం ద్వారా పరిష్కారాలను పొందే అవకాశం ఉంది. వాస్తవానికి, ఇ.ఎస్.జి నిబంధనల కింద పరిశ్రమలు వృత్తిపరంగా వ్యర్థ నిర్వహణ, గల్లితత్వ ఉత్పత్తుల ట్రీట్మెంట్‌పై ₹35,000%-%40,000 కోట్ల పెట్టుబడులు పెట్టే అవకాశముంది. మూడురోజుల సదస్సులో 400 మందికి పైగా నిపుణులు పాల్గొననుండగా, బయోఎనర్జీ, స్టార్ట్-అప్ జోన్, ఇంటర్నేషనల్ వెస్ట్ పావిలియన్, ఎస్ఎంఈ జోన్ లాంటి ప్రత్యేక ప్రాంతాలు ప్రతిష్ఠాత్మకంగా నిలవనున్నాయి. దీపికగా దియా మిర్జా కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, ఈ ప్రదర్శనను "హరిత, శుభ్రమైన, బాధ్యతాయుత భారత్" దిశగా ముందడుగు అంటూ పేర్కొన్నారు. ప్రతి రోజు 1.6 లక్షల టన్నుల మునిసిపల్ వ్యర్థాలు, 72,000 ఎమ్ఎల్‌డి మలమూత్రం ఉత్పత్తి అవుతున్నలిలి భారతదేశానికి, ఈ ప్రదర్శన ఒక కీలక మైలురాయిగా పరిగణించబడుతోంది.

## అమెజాన్ గ్రోసరీతో దీపావళి సంబరాలు మరింత ప్రత్యేకం




ఈ దీపావళి సీజన్‌లో అమెజాన్ గ్రోసరీ ద్వారా ఆరోగ్యకరమైన, ప్రీమియం ఉత్పత్తులు బాగా కొనుగోలు అవుతున్నాయి. బెర్రీస్, అవొకాడో వంటి పండ్లు మూడు రెట్లు, రెండు రెట్లు పెరిగినప్పుడు, కాయలు 21 రెట్లు ఎక్కువ అమ్మకాలు నమోదు చేశాయి. దీపావళి స్పెషల్ ఆఫర్లు అమెజాన్ ఫ్రెష్ మరియు ఎవరిడే ఎసెన్షియల్స్ లో 70% వరకు తగ్గింపులతో అందుబాటులో ఉన్నాయి.
ఆరోగ్యానికి ముఖ్యత ఇచ్చి, ప్రోటీన్ సమృద్ధి గల వంటకాలు, విటమిన్లు, సప్లిమెంట్స్, కీటో ఫ్రెండ్లీ స్నాక్స్ ఈ సారి ఎక్కువగా కొనుగోలు చేయబడ్డాయి. స్థానిక రైతుల నుంచి నేరుగా వచ్చే తాజా ఉత్పత్తులతో పాటు, దేనూ రుచికరమైన మరియు ఆరోగ్యపూరితమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. అలాగే, రెండు గంటలలోనే హోమ్ డెలివరీ సౌకర్యం కూడా ఉంది. పిల్లలు, పశువుల కోసం కూడా ప్రత్యేకమైన పోషకాహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఈ పండుగ సీజన్‌లో మీ ఇంటి పిల్లలు మరియు పెంపుడు జంతువులకు మంచి, సంతృప్తికరమైన ఆహారాలను అమెజాన్ నుండి కొనుగోలు చేసుకోవచ్చు. ఇలా అమెజాన్ గ్రోసరీతో దీపావళి వేడుకలు సౌకర్యవంతంగా, ఆరోగ్యవంతంగా జరుపుకోవచ్చు.

## ప్యూర్ ఈవి అమలాపురంలో కొత్త షోరూం ప్రారంభం




ప్యూర్ ఈవి తమ కొత్త షోరూమ్‌ను అమలాపురంలో ప్రారంభించి దక్షిణ భారతదేశంలో తమ పరిధిని విస్తరించింది. ఈ షోరూమ్‌లో ఇప్లూటో 7జి మ్యాక్స్, ఇట్రిస్ట్ ఎక్స్ వంటి హై-పర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు ప్యూర్‌పవర్ ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులు కూడా అందుబాటులో ఉంటాయి. ప్యూర్ ఈవి యొక్క ఈ విస్తరణ ద్వారా గృహాలు మరియు వ్యాపారాలకు శుభ్రమైన విద్యుత్తు పరిష్కారాలు అందించబడతాయి.
ప్యూర్ ఈవి సమగ్ర భారతీయ పరిశోధన మరియు తయారీపై దృష్టి పెట్టి, సుస్థిరమైన మొబిలిటీకి ప్రాధాన్యత ఇస్తోంది. వారు వచ్చే 30 నెలల్లో 250 కొత్త డీలర్‌షిప్‌లు ప్రారంభించేందుకు ప్రణాళికలు చేసుకున్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా 320కి పైగా అవుట్‌లెట్లు ఏర్పడనున్నారు. ఈ ఉద్యమం భారతదేశం శుభ్రమైన రవాణా మరియు ఎనర్జీ స్వాతంత్ర్య వైపు అడుగులు వేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## అమెజాన్ పే యుపిఐ సర్కిల్, స్మార్ట్‌వాచ్ చెల్లింపులు




అమెజాన్ పే కొత్తగా యుపిఐ సర్కిల్ ఫీచర్‌ను విడుదల చేసింది, దీని ద్వారా కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తులు ప్రత్యేక బ్యాంక్ ఖాతా లేకుండానే యుపిఐ చెల్లింపులు చేయవచ్చు. ప్రధాన ఖాతాదారుడు ఖర్చు పరిమితులు సెట్ చేయగలడు, చెల్లింపులు పిన్ లేకుండా బయోమెట్రిక్ సెక్యూరిటీతో నిర్వహించబడతాయి. అమేజాన్ పే ఎన్‌పిసిఐతో కలిసి స్మార్ట్‌వాచ్‌లలోనూ యుపిఐ చెల్లింపులను అందుబాటులోకి తెస్తోంది, ఇది త్వరిత టాప్-అండ్-గో చెల్లింపులు, రియల్ టైమ్ నోటిఫికేషన్లు మరియు బ్యాంక్-గ్రేడ్ భద్రతతో ఉంటుంది. ఈ సాంకేతికత కుటుంబంలో ప్రతి సభ్యుడికి సులభంగా, సురక్షితంగా డిజిటల్ చెల్లింపులు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది.
ఇవి అమెజాన్ పేకు ప్రత్యేకమైన రివార్డ్స్ కూడా ఇస్తాయి, ప్రతి ట్రాన్సాక్షన్‌పై వ్యక్తిగత క్యాష్‌బ్యాక్‌తో పాటు కుటుంబ ఖర్చుల సమగ్ర నియంత్రణని అందిస్తూ, భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల విస్తరణకు దోహదపడతాయి.

## రోల్స్-రాయిస్ భారత్-యూకే భాగస్వామ్యం మరింత బలోపేతం




రోల్స్-రాయిస్ యూకే ప్రధాని సర్ కీర్ స్టార్మర్ భారతీయ సందర్శనలో భారత్-యూకే వ్యాపార భాగస్వామ్యం బలోపేతానికి ప్రతిష్టాత్మక భాగస్వామిగా నిలిచింది. కంపెనీ సీఈవో టుఫాన్ ఎర్గిన్‌బిల్గిక్, భారతదేశంలో స్థానిక ఉత్పత్తి, ఆవిష్కరణలు, మరియు ఆత్మనిర్భరత కోసం రోల్స్-రాయిస్ దీర్ఘకాలిక ప్రణాళికను వివరించారు.
రోల్స్-రాయిస్ భారతదేశంలోని ఆవిష్కరణ, ఇంజనీరింగ్, పరిశ్రమల్లో భాగస్వామ్యం పెంచుతూ, 2030 నాటికి భారతీయ సరఫరాదారుల నెట్‌వర్క్‌ను రెండింతలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వారి సాంకేతికతలు విమానయాన, రక్షణ, శక్తి రంగాల్లో భారతదేశ లక్ష్యాలకు మద్దతు ఇస్తున్నాయి.
ఇందులో యూకే కెరియర్ స్ట్రైక్ గ్రూప్ ముంబైలో ఉండటం, రోల్స్-రాయిస్ సముద్ర గ్యాస్ టర్బైన్‌లు ప్రదర్శించడం, భారతదేశానికి సుస్థిర అభివృద్ధి, భద్రతా భవిష్యత్తు కోసం భాగస్వామ్యం పెంచడంలో కంపెనీ కట్టుబాటును నిరూపిస్తుంది.

## జెఎస్‌డబ్ల్యూ ఎమ్‌జి విండ్సర్ ఇన్‌స్పైర్ ఎడిషన్ ప్రారంభం




జెఎస్‌డబ్ల్యూ ఎమ్‌జి ఇండియా విండ్సర్ ఇలెక్ట్రిక్ వాహనానికి ఒక సంవత్సరం పూర్తి కావడాన్ని పురస్కరించుకొని విండ్సర్ ఇన్స్‌పైర్ ఎడిషన్‌ను ప్రారంభించింది. ఇది ఇండియాలో అత్యధిక విక్రయాలు సాధించిన వాహనం గా నిలిచింది. ఈ ప్రత్యేక ఎడిషన్ 300 యూనిట్లలో మాత్రమే విడుదల కానుంది.
ఈ కార్యక్రమాన్ని రోడ్డు రవాణా మరియు హైవే మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరి గారు జాతీయ రాజధానిలో ప్రారంభించారు.
ఈ వాహనం ప్రత్యేక డ్యూయల్-టోన్ బాహ్య రూపం, పెర్ల్ వైట్ మరియు స్టార్ బ్లాక్ కలయికతో కూడిన ఆకర్షణీయ రూపాన్ని కలిగి ఉంది. సాంగ్రియా రెడ్ మరియు బ్లాక్ కలర్ లో ఇంటీరియర్, 135 డిగ్రీల రీక్లైన్ చేయగల సీట్లతో ప్రయాణికులకు అధిక సౌకర్యాన్ని అందిస్తుంది. స్కైలైట్ ఇన్ఫినిటీ వ్యూ గ్లాస్ రూఫ్, రోస్ గోల్డ్ అలంకరణలతో ఉన్న అలాయ్ వీల్స్, అలాగే వైర్‌లెస్ మరియు ఇల్యూమినేటెడ్ సిల్ ప్లేట్లు ప్రత్యేకతలు.
విండ్సర్ ఇన్స్‌పైర్ ఎడిషన్ 38 కిలోవాట్ హౌర్ బ్యాటరీతో వస్తుంది. ఇది కొత్త ఐ-స్మార్ట్ ఫీచర్లు కలిగి, డ్రైవ్ మేట్ ప్రోం సౌకర్యాలతో పాటు జియో వీఆర్ ద్వారా సులభమైన సేవా బుకింగ్‌ను కూడా అందిస్తుంది. బ్యాటరీ-యాజ్-అ-సర్వీస్ మోడల్ ద్వారా బాటరీ రెంటల్ ధర తగ్గింపు సాధ్యం అవుతుంది. విండ్సర్ భారతీయ మార్కెట్లో టాప్ సేలింగ్ ఈవిగా నిలిచింది.
ఈ ప్రత్యేక ఎడిషన్ జెఎస్‌డబ్ల్యూ ఎమ్‌జి ఇండియా డీలర్‌షిప్‌లలో మాత్రమే లభ్యమవుతుంది. బుకింగ్స్ ఇప్పుడే ప్రారంభమయ్యాయి. సంస్థ అధిక అభిరుచి తో పాటు దేశవ్యాప్తంగా పర్యావరణ అనుకూల వాహనాల విస్తరణలో ముందున్నారు.
విండ్సర్ ఇన్స్‌పైర్ ఎడిషన్ భారతదేశం లో గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించే బలమైన ప్రతీకగా నిలుస్తుంది.

## టాటా అసెట్ మేనేజ్‌మెంట్ పోర్ట్‌ఫోలియో 360 సేవ ప్రారంభం




టాటా అసెట్ మేనేజ్‌మెంట్ మరియు ఈక్వల్-వన్‌మనీ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో తమ టాటా మ్యూచువల్ ఫండ్ యాప్‌లో పోర్ట్‌ఫోలియో 360 అనే ఒక ఏకీకృత, అకౌంట్ అగ్రిగేటర్ ఆధారిత ఫైనాన్షియల్ డ్యాష్‌బోర్డ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్లాట్‌ఫాం ద్వారా ఇన్వెస్టర్లు తమ మొత్తం ఆర్థిక పోర్ట్‌ఫోలియోను ఒకే చోట సులభంగా చూసుకొని, సమగ్ర విశ్లేషణలు మరియు ప్రణాళికలు చేయవచ్చు.
పోర్ట్‌ఫోలియో 360 లో నిరాటంకమైన ఆన్‌బోర్డింగ్, బ్యాంక్ అకౌంట్లు, మ్యూచువల్ ఫండ్లు, ఈక్విటీలు, ఎఫ్‌డీలు వంటి వివిధ ఆర్థిక ఇన్వెస్ట్‌మెంట్‌ల వివరాలను ఒకే డ్యాష్‌బోర్డ్‌లో చూడడం, అలాగే వ్యక్తిగతీకరించిన స్మార్ట్ విశ్లేషణా సాధనాలు ఉన్నాయి. ఈ ఫీచర్లు ఇన్వెస్టర్లకు రిటైర్మెంట్ మరియు ఆర్థిక స్వాతంత్ర్య లక్ష్యాలను సాధించడంలో సహాయపడతాయి.
టాటా అసెట్ మేనేజ్‌మెంట్ సీఈవో ప్రతీత్ భోబె, ఇన్వెస్టర్లకు పారదర్శకత మరియు సరళతను అందించడమే ఈ ప్రయోజనాల వెనుక ఉద్దేశం అని తెలిపారు. ఇక ఈక్వల్-వన్‌మనీ ఫౌండర్ కృష్ణ ప్రసాద్, డేటా గోప్యతను కాపాడుతూ ఈ సాంకేతికత భారతీయుల ఆర్థిక అవగాహనకు మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు.
ఈ కొత్త సాంకేతికత, డిజిటల్ ఇన్వెస్టర్ సొల్యూషన్స్ రంగంలో ఒక కొత్త మార్గాన్ని సృష్టిస్తూ, ఇన్వెస్టర్లకు విశ్లేషణలు, ఆర్థిక నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తుంది. టాటా మ్యూచువల్ ఫండ్ యాప్ ఇప్పటికే లక్షలకొద్దీ డౌన్లోడ్లు పొందింది. ఆధారిత విశ్లేషణలను మేళవింపుతోఇన్వెస్టర్లు ఆత్మవిశ్వాసంతో ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో తోడ్పడుతోంది.

## ఎస్‌బిఐ ఎస్ఎంఈ డిజిటల్ లోన్లతో వేగవంతమైన ఆమోదం

SBI The banker to every Indian

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2023-24 లో ప్రారంభించిన ఎస్ఎంఈ డిజిటల్ బిజినెస్ లోన్ ప్రోగ్రామ్ ద్వారా 45 నిమిషాల్లో లోన్ ఆమోదం అందిస్తూ ఎంఎస్ఎంఈ లగతంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. ఆగస్టు 2025 నాటికి 2.25 లక్షల డిజిటల్ లోన్ ఖాతాలను ₹74,434 కోట్ల క్రెడిట్ లిమిట్‌తో ప్రాసెస్ చేసింది. 67,299 ఎంఎస్ఎంఈ ముద్రా లోన్లు ₹3,242 కోట్ల పరిమాణంలో ఇచ్చారు. ఈ లోన్లు ఐటీఆర్, జీఎస్టీ రిటర్న్లు, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటి డేటాను ఆధారంగా అతి త్వరిత ఆమోదాన్ని పొందేలా డిజిటల్ సిస్టమ్ ఆధారంగా ఉన్నాయి. 50 లక్షల లోపు లోన్లకు ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ అవసరం లేకుండా, ట్రాన్సాక్షన్ హిస్టరీ మరియు జీఎస్టీ ఆధారంగా లోన్లు ఇచ్చే విధానం ఎంఎస్ఎంఈలకు సులభతరమైన అవకాశాలను కల్పిస్తోంది.

## సిసి అవెన్యూ కామర్స్ ఎఐ ఆవిష్కరణతో చెల్లింపు విప్లవం



సిసి అవెన్యూ, భారతదేశంలోని అగ్రగణ్య చెల్లింపు పరిష్కార సంస్థ, కామర్స్ ఎఐ అనే కొత్త ప్లాట్‌ఫారమ్‌ను ఎంసిపి ప్రోటోకాల్‌తో ప్రారంభించింది. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా వ్యాపారులు, డెవలపర్లు, ఎఐ వ్యవస్థలు స్వయం నియంత్రిత వాణిజ్య అనుభవాలను తమ యాప్స్, సిఆర్ఎమ్లు, ఎఐ ఏజెంట్లలో సులభంగా ఏకీకృతం చేసుకోవచ్చు. ఎంసిపి ఒక సురక్షిత, ప్రమాణీకృత ఇంటర్‌ఫేస్‌గా పని చేస్తూ, ఎఐ ఏజెంట్లు చెల్లింపులను స్వయంచాలకంగా నిర్వహించగలవు. ఈ సాంకేతికత టెలికామ్, పవర్, బీమా, ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు వంటి రంగాలలో అధిక సంఖ్యలో డిజిటల్ చెల్లింపులకు సరైన పరిష్కారం కల్పిస్తుంది. ఇది వినియోగదారులకు వేగవంతమైన, వ్యక్తిగతీకరించిన చెల్లింపుల అనుభవాన్ని, వ్యాపారులకు స్వయంచాలక చెల్లింపు ప్రక్రియలతో మెరుగైన పనితీరును అందిస్తుంది. సిసి అవెన్యూ కామర్స్ ఎఐ భారతీయ ఈ-కామర్స్ రంగంలో క్రాంతికారి మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది.

## టీసీఎస్యుకేలో 5,000 ఉద్యోగాలు ఏఐ కేంద్రం ప్రారంభం



టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) లండన్‌లో నూతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుభవ కేంద్రం మరియు డిజైన్ స్టూడియోను ప్రారంభించింది. తద్వారా, వచ్చే మూడు సంవత్సరాలలో యునైటెడ్ కింగ్డమ్‌లో 5,000 కొత్త ఉద్యోగాలను సృష్టించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే 42,000 మందికి పైగా ఉద్యోగులను నేరుగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న టీసీఎస్, ఆర్థిక సంవత్సరం 2024లో యుకే ఆర్థిక వ్యవస్థకు ̃3.3 బిలియన్ మరియు ̃780 మిలియన్ పన్ను రూపంలో సహకరించింది. ఏఐ, డిజిటల్ సేవలు, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యా సంస్థలతో కలిసి యువతకు శిక్షణ ఇస్తోంది. టీసీఎస్ యొక్క ఈ పెట్టుబడులు యుకే డిజిటల్ భవిష్యత్‌ను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నాయి.

## హైదరాబాద్, విజయవాడలో టాటా పంచ్ కు భారీ ఆదరణ



సెప్టెంబర్ 2025లో టాటా మోటార్స్ రెండవ అతిపెద్ద ప్యాసింజర్ వాహన తయారీదారుగా నిలిచింది. ఇందులో ముఖ్య పాత్ర పోషించినది టాటా పంచ్ ఎస్‌యూవీ, ఇది దేశవ్యాప్తంగా టాప్ 5 కార్లలో స్థానం సంపాదించింది. పెట్రోల్, సిఎన్‌జి, మరియు ఎలక్ట్రిక్ వెర్షన్లలో అందుబాటులో ఉన్న ఈ కారు, ప్రత్యేకించి హైదరాబాద్, విజయవాడలో డబుల్ సేల్స్ గ్రోత్ సాధించింది. తెలంగాణలో టాటా కార్లలో 21% సేల్‌కి మరియు ఆంధ్రప్రదేశ్‌లో 25% సేల్‌కి పంచ్ ఎస్‌యూవీ ఒంటరిగా కారణమైంది. 5 స్టార్ భద్రతా రేటింగ్ కలిగిన ఈ కారు, మొదటిసారి కార్ కొనుగోలు చేసే వారికి అద్భుతమైన ఎంపికగా నిలుస్తోంది. పంచ్ యొక్క రూపం, నాణ్యత, భద్రత, మల్టిపుల్ ఇంధన ఎంపికలు, మరియు అద్భుతమైన ఫీచర్లు దీన్ని ప్రజల కారుగా మార్చాయి. 6 లక్షలకు పైగా కస్టమర్లను సంపాదించిన పంచ్, ఇప్పటికీ టాటా మోటార్స్ మార్కెట్ ఆధిపత్యాన్ని మరింత బలంగా చేస్తోంది.

## ఫెస్టివల్ సీజన్‌లో రూ.999కి జావా యెజ్డీ బైక్ బుకింగ్




జస్టీఎస్‌టి 2.0 ద్వారా బైకులపై పన్ను తగ్గింపులను పూర్తిగా వినియోగదారులకు పంపిణీ చేసిన తొలి బ్రాండ్‌గా జావా యెజ్డీ మోటార్సైకిల్స్ నిలిచింది. రూ.999 మాత్రమే ఆన్‌లైన్‌లో చెల్లించి ముందుగా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని ఈ పండుగ కాలంలో అందిస్తోంది. రూ.1.5 లక్షల నుండి ప్రారంభమైన ధరలతో 8 కంటే ఎక్కువ మోడళ్లను రూ.2 లక్షల లోపలే అందిస్తోంది. యెజ్డీ, జావా బైకులకు కంపెనీ 4 ఏళ్ల లేదా 50,000 కిలోమీటర్ల వారంటీతో పాటు, పొడిగించదగిన వారంటీలు, రోడ్‌సైడ్ సహాయం, ప్యాకేజ్డ్ సర్వీసింగ్ వంటి ఓనర్ ష్యూరెన్స్ ప్రోగ్రాంలను కూడా అందిస్తోంది. పండుగ కాలంలో బుకింగ్‌లు పెరిగిన నేపథ్యంలో, ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది.

## కోటక్ బిజ్‌ల్యాబ్స్ సీజన్ 2 స్టార్టప్స్‌కు ఆశ




కోటక్ మహీంద్రా బ్యాంక్ తన ప్రముఖ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమమైన కోటక్ బిజ్‌ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ రెండవ సీజన్‌ను ప్రారంభించింది. అక్టోబర్ 2025 నుండి నవంబర్ 2026 వరకు జరిగే ఈ కార్యక్రమం 75కి పైగా స్టార్టప్స్‌కి మెంటర్‌షిప్, మార్కెట్ యాక్సెస్, పెట్టుబడి మద్దతు అందిస్తుంది. దీని ద్వారా దేశంలోని ఉత్తర, దక్షిణ, పడమర మరియు మధ్య భారతదేశంలోని స్టార్టప్స్‌కు ప్రోత్సాహం లభిస్తుంది. ఐఐటి ఢిల్లీ ఫిట్ సంస్థ ఈసారి కొత్తగా భాగస్వామిగా చేరగా, ఇప్పటికే ఐఐఎంఏ వెంచర్స్, ఎన్ఎస్ఆర్సిఇఎల్ %-% ఐఐఎం బెంగళూరు, టి-హబ్ భాగస్వాములుగా ఉన్నాయి. మొదటి సీజన్‌లో 1500 దరఖాస్తులు, 55 స్టార్టప్స్‌కు మద్దతు, 32కి పెట్టుబడి అందించగా, రెండో సీజన్‌లో 800ం స్టార్టప్స్‌ను చేరదీసి 60ంకి పెట్టుబడి ఇవ్వాలన్న దృష్టితో ముందడుగు వేస్తోంది. హౌసలా హై తో హో జాయేగా అన్న నినాదంతో టియర్-2, టియర్-3 నగరాల యువతకు అవకాశాలు కల్పించడమే లక్ష్యం.

## క్రోక్స్ సంబరాలు రష్మిక మండన్నతో జత




క్రోక్స్ బ్రాండ్ రష్మిక మండన్న, జెన్ జెడ్ క్రియేటర్లతో కలిసి "షేర్ ది జాయ్" క్యాంపెయిన్ ద్వారా అసలు ఉత్సవాల ఆనందాన్ని పంచుతుంది. యార్ బినా చైన్ పాటతో రూపొందించిన ఈ ప్రచారం స్నేహం, ఉత్సవాల గ్లామర్, ప్లేఫుల్ రెట్రో వాయిస్‌ను ప్రతిబింబిస్తుంది. రష్మిక చివరి నిమిషం ఉత్సవ సిద్ధంకు స్నేహితులతో కలిసి పండుగను మరింత స్పార్క్లీ, ఆనందంగా మార్చుకుంటుంది. పరిపూర్ణమైన సంప్రదాయాల కన్నా, వర్తమాన క్షణంలో జీవించడంపై దృష్టి పెడుతుంది. అలంకరణ దీపాలను అమర్చడం నుండి చివరి నిమిషంలో దుస్తులను సరిచూసుకోవడం వరకు, ఈ చిత్రం పండుగ జ్ఞాపకాలను చిరస్మరణీయం చేసే ఉత్సాహభరితమైన శక్తిని మరియు సహజత్వాన్ని సంగ్రహిస్తుంది. ఈ 360-డిగ్రీల ప్రచారం డిజిటల్, సోషల్ మరియు రిటైల్ వేదికల అంతటా విస్తరించి, వినియోగదారులను ఆనందం మరియు ఐక్యతతో పండుగ సీజన్‌ను జరుపుకోవడానికి ఆహ్వానిస్తుంది. క్రాక్స్ బే వెల్వెట్ క్లాగ్, స్టడెడ్ క్లాసిక్ క్లాగ్ మరియు ప్లష్ ప్లమ్‌లో క్రష్ క్లాగ్‌తో సహా కొత్త పండుగ సిల్హౌట్‌లు మరియు సీజనల్ కలర్‌వేస్‌ను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉంది. ఇవి ప్రతి వేడుకకు ఒక ప్రత్యేక శోభను జోడించడానికి రూపొందించబడ్డాయి.

## హయ్యట్ ప్లేస్ కొల్హాపూర్ సంగ్లీ హొటల్ ప్రకటన



హయ్యట్ హోటల్స్ కార్పొరేషన్, మహారాష్ట్రలోని సంగ్లీ-కొల్హాపూర్ ప్రాంతంలో కొత్తగా హయ్యట్ ప్లేస్ కొల్హాపూర్ సంగ్లీ హొటల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇది ఎస్.ఎల్ హైస్ట్రీట్ అనే మిక్స్‌డ్-యూజ్ వాణిజ్య ప్రాజెక్టులో భాగంగా ఉండబోతుంది. ఈ హొటల్‌లో 115 విశాలమైన గదులు, 24/7 డైనింగ్, ఫిట్నెస్ సెంటర్, స్విమ్మింగ్ పూల్, సమావేశాల కోసం కాన్ఫరెన్స్ హాల్స్ వంటి ఆధునిక సౌకర్యాలు ఉండనున్నాయి. హయ్యట్ సంస్థ భారతదేశంలో రెండవ శ్రేణి నగరాల్లో తన బ్రాండ్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకొని ఈ ప్రాజెక్టును తీసుకొచ్చింది. ఇది సంగ్లీ ప్రాంతంలో మొదటి అంతర్జాతీయ బ్రాండ్ హొటల్‌గా ఉండబోతుంది. ప్రాజెక్టు భాగస్వామి షా లాగూ ప్రాపర్టీస్ ఎల్ఎల్పిఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిచ్చే ప్రాజెక్టుగా నిలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.



"ఇది మనుగడ సాగించే జాతులలో బలమైనది కాదు, అత్యంత తెలివైనది కాదు, కానీ మార్పుకు అత్యంత ప్రతిస్పందించేది."
- చార్లెస్ డార్విన్



"అన్ని సత్యాలను కనుగొన్న తర్వాత అర్థం చేసుకోవడం సులభంజే వాటిని కనుగొనడమే ముఖ్య ఉద్దేశ్యం."
- గెలీలియో గెలీలీ



"వర్తమానం వారిదిజే నేను నిజంగా పనిచేసిన భవిష్యత్తు నాది."
- నికోలా టెస్లా



# దిగుమతులపై ఆధారపడొద్దు

● వాణిజ్య పంటల వైపు దృష్టిసారించాలని రైతలుకు ప్రధాని సూచన ● రైతుల ముఖంలో ఆనందం చూడడమే మా లక్ష్యం ● లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతి కార్యక్రమంలో ప్రధాని ● ధనధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ ● రైతుల సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని వెల్లడి

న్యూఢిల్లీ : రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, వాళ్లు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ప్రభుత్వాలు రైతుల గురించి ఏనాడు పట్టించుకోలేదని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పేర్కొన్నారు. దిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా ఆయన దేశవ్యాప్తంగా పీఎం ధనధాన్య కృషి యోజన పథకం, పప్పుధాన్యాల ఆత్మనిర్భరతను ప్రారంభించారు. వ్యవసాయ రంగానికి రూ.35,440 కోట్లతో ఈ రెండు పథకాలను ప్రారంభించారు. వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో రూ.5,450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. రూ.815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. 'వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చాం. ఈ చారిత్రాత్మక రోజున దేశ స్వావలంబన, రైతుల సంక్షేమం కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇవి కోట్లాది



మంది రైతుల జీవితాలను మార్చనున్నాయి. మేం ఏ పథకం ప్రారంభించినా పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నాం. రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత. రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించాయి. వాటి అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయాయి.వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (%ఖీూ%లు) ఏర్పడ్డాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించాయి. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోంది. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకొస్తున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు. దే . భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల కు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు.

**వ్యవసాయంపై సరైన దృక్పథం లేదు : మోదీ**

గత ప్రభుత్వానికి వ్యవసాయ పట్ల సరైన దృక్పథం లేకపోవడం వల్లే బలహీనపడిందని కాంగ్రెస్పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. 'వ్యవసాయం



ఎప్పుడూ మన అభివృద్ధి ప్రయాణంలో కీలకమైన భాగంగా ఉంది. కాలం మారుతున్న కొద్దీ వ్యవసాయానికి ప్రభుత్వ మద్దతు లభించడం చాలా ముఖ్యం. దురదృష్టవశాత్తు గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని విస్మరించాయి. వారి వద్ద దిశా నిర్దేశం లేదు. వ్యవసాయ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ విభాగాలు తమదైన రీతిలో పని చేశాయి. ఫలితంగా వ్యవసాయ రంగం క్రమంగా బలహీనపడటానికి దారితీసింది. 21వ శతాబ్దపు భారత్ వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే వ్యవసాయ రంగంలో సంస్కరణలు తప్పనిసరి. ఇది 2014లో ప్రారంభమైంది. పూర్వ ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని మార్చి, విత్తనం నుంచి మార్కెట్ వరకు అనేక సంస్కరణలు అమలు చేశాం. ఈ మార్పుల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి' అని అన్నారు.

**'గత 11 ఏళ్లల్లో వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు'**

గత 11 ఏళ్లలో వ్యవసాయ ఎగుమతులు, ఉత్పత్తి భారీగా పెరిగాయని ప్రధాని మోదీ వివరించారు. 'ధాన్యం ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరిగింది. పండ్లు, కూరగాయల ఉత్పత్తి 64 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా పెరిగింది. ఇవాళ భారత్ ప్రపంచంలో పాలు ఉత్పత్తిలో నంబర్ వన్, చేపల ఉత్పత్తిలో రెండో స్థానం, తేనె ఉత్పత్తి 2014తో పోలిస్తే రెండింతలు పెరిగింది.

# భవిష్యత్తులో మరింత మెరుగ్గా భారత్-అఫ్గాన్ సంబంధాలు

● తాలిబాన్ మంత్రి ముత్తాఖీ కీలక వ్యాఖ్యలు ● ఉత్తరప్రదేశ్‌లోని సహారాన్పూర్ దారుల్ ఉలూమ్ దేవ్ బంద్ సందర్శన ● ఇరుదేశాల సంబంధాల ఉజ్వల భవిష్యత్తు కాంక్షిస్తున్నామని వెల్లడి




లక్నో : భారత్- అఫ్గానిస్థాన్ సంబంధాలు భవిష్యత్తులో మరింత మెరుగ్గా ఉంటాయని అఫ్గాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత పర్యటనలో ఉన్న ముత్తాఖీ ఉత్తరప్రదేశ్లోని సహారాన్పుర్లోని దారుల్ ఉలూమ్ దేవ్బంద్ను శనివారం సందర్శించారు. అక్కడ ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఈ క్రమంలో ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐతో ఇండియా-అఫ్గాన్ సంబంధాలు గురించి వ్యాఖ్యానించారు. ఇరుదేశాల సంబంధాల ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉంటాయన్నారు.

**'నాకు స్వాగతం పలికిన ప్రజలకు కృతజ్ఞతలు' :** "ఉలేమా, ఆ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాకు ఆత్మీయ స్వాగతం పలికారు. వారికి నా కృతజ్ఞతలు. ఇప్పటి వరకు ప్రయాణం చాలా బాగుంది. దారుల్ ఉలూమ్ ప్రజలు మాత్రమే కాదు. ఆ ప్రాంత ప్రజలందరూ ఇక్కడికి వచ్చారు. నాకు ఆత్మీయ స్వాగతం పలికినవారందరికీ కృతజ్ఞుడిని. భారత్-అఫ్గాన్ సంబంధాలు భవిష్యత్తులో మరింత మెరుగ్గా ఉంటాయి" అని అఫ్గాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ వ్యాఖ్యానించారు.

**తాజ్మహల్ సందర్శన సైతం :** భారత పర్యటనలో ఉన్న ముత్తాఖీ శనివారం ఉదయం ఉత్తరప్రదేశ్లోని సహరాన్పుర్కు చేరుకున్నారు. అక్కడ ఉన్న దారుల్ ఉలూమ్ దేవ్బంద్ను సందర్శించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన ఒక బహిరంగ కార్యక్రమంలో ప్రసంగిస్తారని దారుల్ ఉలూమ్ దేవబంద్ ఇన్ఛార్జ్ తెలిపారు. అలాగే తాజ్మహల్ను సైతం సందర్శించనున్నారు. కాగా, దారుల్ ఉలూమ్ దేవబంద్ అనే ఇస్లామిక్ సెమినరీ భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ పండితులను తయారు చేసింది. ఈ సెమినరీని 1800ల చివరలో సయ్యద్ ముహమ్మద్ అబిద్, ఫజ్లుర్ రెహమాన్ ఉస్మాయ్, మహతాబ్ అలీ దేవబంది సహా మరికొందరు స్థాపించారు.

**తొలిసారి భారత పర్యటనకు తాలిబన్‌మంత్రి :** దాయాది దేశం పాకిస్థాన్తో ఘర్షణల వేళ అఫ్గానిస్తాన్ విదేశాంగ మంత్రి ముత్తాఖీ గురువారం భారత్ పర్యటనకు విచ్చేశారు. శుక్రవారం విదేశాంగ మంత్రి జైశంకర్తో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. ముత్తాఖీ పర్యటన భారత్, అఫ్గాన్ మధ్య బలోపేతం అవుతున్న దౌత్య సంబంధాలను ప్రతీకగా నిలుస్తోంది. ఆర్థిక, భద్రత, సాంస్కృతిక సహకారంపై దృష్టి సారించడం, భారత్ -అఫ్గాన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముత్తాఖీ ఇండియా పర్యటనకు వచ్చారు. భారత్ అఫ్గాన్ అభివృద్ధిలో గణనీయమైన పెట్టుబడిదారుగా ఉంది. ముత్తాఖీ పర్యటన ద్వారా ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులను పెంచే మార్గాలను అన్వేషిస్తున్నారు.

**జైశంకర్‌తో భేటీ :** భారత పర్యటనలో ఉన్న ముత్తాఖీ అక్టోబర్ 10న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్తో భేటీ అయ్యి, వివరణాత్మక చర్చలు జరిపారు. ఈ క్రమంలో ఇరువురు మంత్రులు పరస్పర ఆసక్తి ఉన్న విస్తృత అంశాలపై, అలాగే ప్రాంతీయ పరిణామాలపై చర్చించారు. అభివృద్ధి సహకార ప్రాజెక్టులలో, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, ప్రజా మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాల్లో అఫ్గాన్కు భారత్ సహకారంపై మాట్లాడుకున్నారు. మరోవైపు, పర్యటకులపై పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించినందుకు, అలాగే భారత ప్రజలు, ప్రభుత్వానికి మద్దతుగా నిలిచినందుకు అఫ్గాన్కు కృతజ్ఞతలు తెలియజేశారు జైశంకర్. ఈ క్రమంలో జైశంకర్, ముత్తాఖీ దిల్లీలో ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. "భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అఫ్గాన్ ప్రజలతో భారత్కు ఉన్న దీర్ఘకాల స్నేహాన్ని పునరుద్ఘాటించారు. రెండు దేశాలను మధ్య ఉన్న బలమైన సాంస్కృతిక, చారిత్రక సంబంధాలను హైలైట్ చేశారు. అఫ్గాన్ ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి భారత్ ఎప్పుడూ సహకరిస్తుందని తెలిపారు" అని ముత్తాఖీ ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. 2021లో అమెరికా సైన్యం వైదొలగడం వల్ల అఫ్గానిస్థాన్ తాలిబన్లు వశం చేసుకున్నారు. ఆ తర్వాత భారత్- అఫ్గాన్ మధ్య సంబంధాలు అంతంత మాత్రంగా ఉన్నాయి. అయితే అఫ్గాన్ను తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత ఆ దేశానికి చెందిన మంత్రి భారత్లో పర్యటించడం ఇదే మొదటిసారి.

# బీహార్‌లో 100 సీట్లలో ఏఐఎంఐఎం పోటీ

● పొత్తుల కోసం లాలూ, తేజస్వి యాదవ్‌కు లేఖ ● ఎలాంటి స్పందన రాలేదని ప్రకటించిన అఖ్తరుల్ ● బీహార్‌లో పార్టీ ఉనికికి మరింత విస్తరించే దిశగా యుక్తులు ● ఎన్డీయే, కాంగ్రెస్-ఆర్జేడీ కూటములకు ప్రత్యామ్నాయంగా తృతీయ రాజకీయశక్తిగా ఎదుగుతామని ధీమా

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకు 'ఇండియా' కూటమి ఎటూతేల్చి చెప్పకపోవడంతో అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలోని ఏఐఎంఎంఐ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో బిహార్‌లో 20 సీట్లలోపే పోటీ చేస్తూ వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు 100 సీట్లలో పోటీ చేసేందుకు సిద్ధమవుతోంది. బిజేపీ సారథ్యంలోని ఎన్డీయే, కాంగ్రెస్-ఆర్జేడీ కూటములకు ప్రత్యామ్నాయంగా తృతీయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు తాము సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ తెలిపారు. పొత్తుల కోసం లాలూ ప్రసాద్ యాదవ్ (ఆర్జేడీ అధ్యక్షుడు), తేజస్వి యాదవ్‌కు తాము లేఖ రాశామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అఖ్తరుల్ తెలిపారు. దీంతో తమ పార్టీ ఉనికికి మరింత విస్తరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, భావసారూప్యత కలిగిన పార్టీలతో తృతీయ ఫ్రంట్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని, మరికొద్ది రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుందని చెప్పారు. ఎఐఎంఐఎం 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి బీజేఎస్పీ, ప్రస్తుతం రద్దయిన లోక్ సమతా పార్టీ (ఉపేంద్ర కుష్వాహ)తో పొత్తు పెట్టుకుంది. ఎఐఎంఐఎం 5 సీట్లు గెలుచుకుంది. పలుచోట్ల ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష కూటమి విజయావకాశాలను దెబ్బతీసింది. అయితే 2022లో నలుగురు ఏఐఎంఐఎం ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరారు. బీహార్‌లోని పరీవాహక ప్రాంతంలో 17 శాతం ముస్లిం జనాభా ఉండ టంతో ఆ ప్రాంతంపై ఏఐఎంఐఎం కన్నేసిందని, ఇందుకోసమే ఒవైసీ గత నెలలో సీమాంచల్ ప్రాంతంలో నాలుగు రోజుల పాటు పర్యాటించారని విశ్లేషకులు చెబుతున్నారు. కిషన్ గంజ్, అరియాలో, కతిహార్, పూర్ణియాలో గణనీయంగా ముస్లిం జనాభా ఉండటంతో



ఒవైసీ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. కాగా, ఆర్జేడీ, జేడీయూ, కాంగ్రెస్ అవకాశాలకు ఏఐఎంఐఎం గండికొడుతోందని, బీజేపీకి బీ టీమ్‌గా వ్యవహరిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంఐఎం ఈసారి 100 సీట్లలో పోటీకి సన్నాహాలు చేయనుండటం ప్రాధాన్యత సంతరించుంటోంది. 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.



# తేజశ్వీ యాదవే కాబోయే సీఎం

● సంచలనంగా సీ వోటర్ సర్వే ● సిఎం నితీష్ కుమార్ ప్రజాదరణలో వెనుకబాటు ● ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ బీహార్ ప్రజల మొదటి ప్రాధాన్యత ● తారాస్థాయికి చేరుకున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఉత్కంఠ

పట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది. ఈసారి త్రిముఖ పోటీకి వేదిక సిద్ధమైంది. ఒకవైపు నితీష్ కుమార్ నేతృత్వంలోని అధికార ఎన్డీఏ, మరోవైపు తేజస్వి యాదవ్ నేతృత్వంలోని మహా కూటమి ఉన్నాయి. ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ పార్టీ కూడా తనదైన ముద్ర వేస్తోంది. వీటన్నింటి మధ్య, సి-ఓటర్ సర్వే (ప్రాధాన్యత గల ముఖ్యమంత్రి) ఫలితాలు విడుదల య్యాయి. ఈ ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. దాని ప్రకారం ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రజాదరణలో వెనుకబడిపోయారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ బీహార్ ప్రజల మొదటి ప్రాధాన్యతగా మారారు. రాష్ట్ర రాజకీయ రంగాన్ని కదిలించిన ప్రశాంత్ కిషోర్ రెండవ స్థానంలో ఉండగా, నితీష్ కుమార్ మూడవ స్థానానికి పడిపోయారు. ఈ సర్వే ప్రకారం, అధికార బీజేపీ-జేడీయూ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 40 శాతం అవకాశాలు ఉన్నాయని తేలింది. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాత్రం ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్‌కే ప్రజలు పట్టం కట్టారు. సీ ఓటర్ సర్వే అంచనాల ప్రకారం ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమి 38.3 శాతం ఓట్లతో ఎన్డీఏకు గట్టి పోటీ ఇస్తోంది. మరోవైపు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ కూడా 13.3 శాతం మద్దతుతో మూడో స్థానంలో నిలిచి కీలక పాత్ర పోషించనుంది. కూటముల వారీగా ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఎవరిని చూడాలనుకుంటున్నారనే ప్రశ్నకు మాత్రం భిన్నమైన సమాధానాలు వచ్చాయి. ఏకంగా 36.5 శాతం మంది ప్రజలు తేజస్వి యాదవ్‌కు మద్దతు తెలిపారు. ఆ తర్వాత 23.2 శాతంతో ప్రశాంత్ కిశోర్ రెండో స్థానంలో నిలవగా, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేవలం 15.9 శాతం మద్దతుతో మూడో స్థానానికి పరిమితం కావడం గమనార్హం. ఇక %ూజీ% (రామ్ విలాస్) చీఫ్ చిరాగ్ పాస్వాన్ కు 8.8% మద్దతు లభించింది. బీహార్ సమస్యలను ఎవరు పరిష్కరించగలరని అడిగినప్పుడు, 36.5% మంది మహా కూటమిపై విశ్వాసం వ్యక్తం చేయగా, 34.3% మంది ఎన్‌డిఏ ని, 12.8% మంది జన్ సూరజ్‌ను ఎంచుకున్నారు, 9.4% మంది ఎవరూ చేయలేరని చెప్పారు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగి తేలుతున్నాయి. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ మధ్య ప్రధాన పోటీ ఉంటుందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీ జన సురాజ్ ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని ఈ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. అయితే ఫిబ్రవరి నుంచి సెప్టెంబర్ వరకు సేకరించిన డేటా ఆధారంగా సర్వే ఫలి తాలను సీ- ఓటర్ ప్రకటించింది. సెప్టెంబర్ ఫలితాలను తీసుకుంటే.. 35.5 శాతం మంది తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా కోరుకున్నారని తేలింది. ప్రశాంత్ కిశోర్ కావాలని 23.1 శాతం మంది ఆకాంక్షించారు. నితీశ్ కుమార్‌ను కేవలం 16 శాతం మంది మాత్రమే కోరుకున్నారు. ఎల్జేపీ నేత చిరాగ్ పాశ్వాన్‌కు 9.5, బీజేపీ నాయకుడు సామ్రాట్ చౌదరి 6.8 శాతం మంది మద్దతు ప్రకటించడం గమనార్హం. అయితే ఫిబ్రవరి నుంచి చూసు కుంటే తేజస్వి, నితీశ్ కుమార్‌లకు మద్దతు తగ్గుతూ వస్తోంది. ఫిబ్రవరిలో తేజస్వికి 40.6 శాతం మంది, నితీశ్‌కు 18.4 శాతం మంది మద్దతు దక్కింది. మరోవైపు సీఎం అభ్యర్థిగా ప్రశాంత్ కిశోర్‌కు ఆదరణ పెరుగుతోంది. ఫిబ్రవరిలో ఆయనకు మద్దతు ఇచ్చిన వారు 14.9 శాతం మాత్రమే. 8 నెలల్లో ఆయనకు ఆదరణ 8.2 శాతం వరకు పెరిగినట్టు సీ ఓటర్ డేటా వెల్లడించింది. కాగా, మహాఘట్‌బంధన్ సీఎం అభ్యర్థి తానేనని తేజస్వీ యాదవ్ ఇప్పటికే ప్రకటించుకున్నారు. దీనిపై కాంగ్రెస్ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

**తేజస్వీ యాత్రతో జోష్**

కాగా తేజస్వీ యాదవ్ చేపట్టిన యాత్ర ఆర్జేడీ కార్యకర్తలను ఉత్తేజపరిచిందని 43.8 శాతం మంది అభిప్రాయపడ్డారు. యాదవుల నుంచి మంచి స్పందన వస్తోందని 76.7 శాతం మంది సర్వేలో పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ (%శ్రీఖశ్రీబ జూతీఖిఝ౧ ఖిఝుజ%) కుటుంబంలోని అంతర్గత వివాదాలు ఎన్నికల ఫలితాలపై ఎటువంటి ప్రభావం చూపబోవని 45.8 శాతం మంది అభిప్రాయపడ్డారు. లాలూ కుటుంబ కలహాలు పార్టీపై ఎటువంటి వ్యతిరేక ప్రభావాన్ని కలిగించబోవని యాదవుల్లో 70.6 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేశారు. అగ్రవర్ణ హిందువులలో 46.6% మంది ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు.ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నామని 56.3 శాతం మంది సర్వేలో చెప్పారు. ఇంకా నిర్ణయం తీసుకోలేదని 43.7% మంది తెలిపారు. తమ ఓటు ఎవరికి వేయాలనే విషయంలో గ్రామీణ ఓటర్ల కంటే (51.8%) పట్టణ ఓటర్లు (66.9%) ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్టు సర్వే వెల్లడించింది.

## అమెరికాకు ఇవ్వబోమంటే మీకిస్తాం



న్యూఢిల్లీ : అమెరికా, చైనాల మధ్య రేర్-ఎర్త్ ఖనిజాల కోసం పెద్ద ట్రేడ్ వార్ జరుగుతోంది. చైనా తాజాగా రేర్ ఎర్త్ మెటీరియల్ ఎగుమతులపై నియంత్రణను కఠినతరం చేసింది. ఇది అమెరికాకు కోపం తెప్పించింది. ఈ నేపథ్యంలోనే ట్రంప్, ఏకంగా చైనా ఉత్పత్తులపై 100 శాతం సుంకాలను విధించాడు. చైనా తన అరుదైన ఖనిజాలను ఎగుమతిని నియంత్రించడంతో పాటు, ప్రాసెసింగ్ టెక్నాలజీని పరిమితం చేసింది. రక్షణ, సెమీ కండక్టర్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంది. ఇదిలా ఉంటే, భారత్ కూడా రేర్ ఎర్త్ అయస్కాంతాల కోసం చైనాపైనే ఆధారపడి ఉంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఎగుమతి చేసే అరుదైన అయస్కాంతాలను అమెరికాకు తిరిగి ఎగుమతి చేయకూడదని చైనా, మన దేశం నుంచి హామీ కోరుతున్నట్లు సమాచారం. ప్రపంచంలో ప్రాసెస్ చేయబడిన రేర్ ఎర్త్ మెటీరియల్స్, అయస్కాంతాల్లో 90 శాతం కంటే ఎక్కువ చైనానే ఉత్పత్తి చేస్తోంది. ఈ 17 రకాల అరుదైన మూలకాలు ఎలక్ట్రిక్ వాహనాల ల తయారీ నుంచి విమాన ఇంజన్లు, సైనిక రాడార్ల వంటి ఉత్పత్తుల్లో ఇవి కీలకంగా ఉంటాయి. భారతదేశానికి సరఫరా చేసే రేర్ ఎర్త్ అయస్కాంతాలు అమెరికాకు చేరకుండా చూడాలని చైనా కోరుతోంది. అయితే, భారత ప్రభుత్వం ఇప్పటి వరకు ఇలాంటి అభ్యర్థనను అంగీకరించలేదని విషయం తెలిసిన వ్యక్తులు చెబుతున్నారు. చైనా ఈ రేర్ ఎర్త్ మెటీరియల్ ద్వారా అమెరికాతో ఏదో ఒక డీల్ కుదుర్చుకోవాలని, బేరసారాలు చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ఈ ఖనిజాలను ప్రాసెస్ చేసే టెక్నాలజీపై కూడా చైనా నియంత్రణ విధిస్తోంది. దక్షిణ కొరియాలో అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జి జిన్‌పింగ్ మధ్య సమావేశం జరగడానికి వారాల ముందు నియంత్రణలను కఠినతరం చేయడం జరిగింది.

## నా తలరాత ఏంటో నాకు తెలుసు



బెంగళూరు: కర్ణాటకలో కొంత కాలంగా సీఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో ముఖ్యమంత్రి మార్పు ఉండొచ్చన్న కథనాలపై శనివారం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తనకేం తొందర లేదని, తన తలరాత ఏంటో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటినుంచి ప్రచారం జరుగుతోంది. దీనిపై డీకే గతంలోనూ స్పందిస్తూ.. అన్నింటికి కాలమే సమాధానం చెప్తుందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలనే ఆశ తనకు ఉందనేలా పరోక్షంగా బదులిచ్చారు. కర్ణాటక ప్రభుత్వంలో ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50 శాతం మంది మంత్రులను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇస్తారన్న కథనాలు వినిపిస్తున్నాయి. నవంబర్‌లో ఈ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం సిద్ధరామయ్య యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం ఛేంజ్ గురించి మరోసారి వార్తలు వచ్చాయి .

## ముస్లిం దేశం ఇటలీలో బుర్ఖా నిషేధం



న్యూఢిల్లీ : ప్రపంచంలోని ఇస్లామిక్ దేశాల్లో బురా?, హిజాబ్ ధరించడం అనేది తప్పని సరి. కానీ ఒక ముస్లిం దేశం మాత్రం బురా?, హిజాబ్‌లపై నిషేధం విధించింది. తాజాగా ఇటలీలో బురా?ను నిషేధించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. బిల్లు అమలులోకి వచ్చిన తర్వాత, దేశంలో బురా? ధరించడం నిషేధిస్తారు. దేశంలోని బహిరంగ ప్రదేశాలలో బురా?, హిజాబ్ ధరించడం కొనసాగించే వారికి ?300,000 జరిమానా విధించనున్నట్లు ఇటలీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వెలువడిన అనంతరం బురా?, నిఖాబ్, హిజాబ్‌లపై నిషేధం విధించిందిన ముస్లిం దేశంపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి పెరిగింది. ఇంతకీ ఆ దేశం ఏంటి, ఎందుకు ఆ దేశంలో వాటిని నిషేధించారు..

**ఏ దేశంలో నిషేధం విధించారో తెలుసా?**

ముస్లిం దేశం అయిన తజికిస్థాన్‌లో 2024లో ప్రభుత్వం అధికారికంగా హిజాబ్ ధరించడాన్ని నిషేధించింది. అక్కడి ప్రభుత్వం హిజాబ్‌ను విదేశీ వస్త్రంగా పరిగణించిన నేపథ్యంలో ఈ నిషేధం విధించినట్లు పేర్కొంది. దేశ జనాభాలో దాదాపు 90 శాతం మంది ముస్లింలు ఉన్నప్పటికీ, హిజాబ్ అనేది తజికిస్థాన్ సంస్కృతిలో భాగం కాదని అధ్యక్షుడు రెహమాన్ పేర్కొన్నారు. అందువల్ల దేశంలో దానిని నిషేధించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశంలో ఉన్న చట్టం "ఆన్ ది రెగ్యులేషన్ ఆఫ్ హాలిడేస్ అండ్ సెరిమోనీస్" ను భర్తీ చేసింది. అలాగే జాతీయ సంస్కృతికి విరుద్ధమైనదిగా భావించే అన్ని దుస్తులను దిగుమతి చేసుకోవడం, అమ్మడం, ప్రచారం చేయడం, ధరించడాన్ని పూర్తిగా నిషేధించింది.

**చట్టాన్ని ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు..**

తజికిస్థాన్‌లో అమలులోకి తీసుకొచ్చిన ఈ చట్టం హిజాబ్, బురా?, నిఖాబ్ వంటి ఇతర ఇస్లామిక్ దుస్తులను ధరించకూడదని పేర్కొంది. ఉల్లంఘించిన వారికి 7,920 సోమోని (సుమారు %వి%747) నుంచి 39,500 సోమోని (సుమారు %వి%3,724) వరకు జరిమానాలు విధిస్తారు. తజిక్ సంస్కృతిని ప్రోత్సహించడానికి, బహిరంగంగా మతం ప్రదర్శనలను తగ్గించడానికి అధ్యక్షుడు రెహమాన్ తీసుకున్న అనేక చర్యలలో హిజాబ్ నిషేధం ఒకటిగా విశ్లేషకులు పేర్కొన్నారు. అక్కడి ప్రభుత్వం 2018లో మహిళలకు ఆమోదయోగ్యమైన దుస్తులను వివరిస్తూ 376 పేజీల గైడ్‌బుక్‌ను జారీ చేసింది. మహిళలు సాంప్రదాయకంగా తల వెనుక రంగురంగుల స్కార్ఫ్‌లు కట్టుకోవడం ఆమోదయోగ్యమైనది, కానీ ముఖం, మెడను కప్పి ఉంచడం దేశంలో నిషేధించారు. నల్లటి దుస్తులు కూడా నిషేధించబడ్డాయి. అంత్యక్రియలకు హాజరయ్యే వారికి నీలిరంగు దుస్తులు, తెల్లటి స్కార్ఫ్‌లు సిఫార్సు చేశారు.

## లాహెూర్‌లో అల్లర్లు.. 110మంది హత్య..!



గాజా : గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం నుంచి పాక్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఈ అల్లర్లలో పంజాబ్ పోలీసులు తమ 11 మంది కార్యకర్తలను హత్య చేసినట్లు ఆ పార్టీ చీఫ్ సాద్ రిజ్వి ఆరోపించారు. ఘర్షణల సమయంలో 24 మందికి పైగా కార్యకర్తలు గాయపడినట్లు పేర్కొన్నారు. వారిని ఆస్పత్రులకు తీసుకువెళ్తే వైద్యం చేయడానికి కూడా అక్కడి వైద్యులు నిరాకరించారన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దాడులు చేస్తున్నారని సాద్ రిజ్వి ఆరోపించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలను హింసాత్మకంగా అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఎవరి ఆదేశాలతో తమపై కాల్పులు జరుపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. తన నివాసంపై దాడి చేసి..తన తల్లిని, భార్యాపిల్లలను అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు.

**మరింత చేరువగా భారత్, అఫ్గానిస్థాన్**

గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం పాక్‌లోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టారు. శుక్రవారం నిరసనకారులు ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీ ముట్టడికి యత్నించడంతో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులను కట్టడి చేసేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తున్న క్రమంలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ నిరసనల్లో పలువురు టీఎల్‌పీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. ఇస్లామాబాద్, లాహెూర్, రావల్పిండిలో నిరసనల కారణంగా పాకిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో ప్రధాన రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రధాన నగరాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఇస్లామాబాద్, రావల్పిండిలో లాక్‌డౌన్ విధించినట్లు అధికారులు పేర్కొన్నారు.



"సైన్స్ మరియు దైనందిన జీవితాన్ని వేరు చేయలేము మరియు వేరు చేయకూడదు."
- రోసాలిండ్ ఫ్రాంక్లిన్



"మీరు ఏమి చేస్తారో అలాగే చేయండి, ఆపై మీరు మీ వంతు కృషి చేస్తారు."
- కేథరీన్ జాన్సన్



"మీరు చేసేది తేడాను కలిగిస్తుంది మరియు మీరు ఎలాంటి తేడాను తీసుకురావాలనుకుంటున్నారో మీరు నిర్ణయించుకోవాలి."
- జేన్ గూడాల్

వృద్ధుల కోసం ఎల్వీపీఈఐలో

# ప్రత్యేక నేత్ర సంరక్షణ కార్యక్రమాలు




కడప: ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో వయో వృద్ధుల నేత్ర సంరక్షణలో భాగంగా అత్యాధునిక నేత్ర వైద్య సేవలు అందిస్తున్నట్టు వృద్ధుల నేత్ర సంరక్షణ విభాగాధిపతి డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు.అంతర్జాతీయ వృద్ధుల దినోత్సం పురస్కరించుకుని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రాంగణంలో ఈనెల 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమాల ముగింపు సదస్సు గురువారం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలోని**

ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాంపస్ తో పాటు తమ ఎల్వీపీఈఐ ఇతర క్యాంపస్లలో కూడా ఎల్డర్లీ ఐ కేర్ సెంటర్స్ ( ప్రత్యేక వృద్ధుల నేత్ర సంరక్షా కేంద్రాలు) అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి వృద్ధాప్యంలో వచ్చే నేత్ర సమస్యల పట్ల అవగాహన కల్పించి చికిత్సలు అందిస్తాయన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సంప్రదాయ నేత్ర సంరక్షణను మించి ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ (ఐసీఓపీఈ) అంది పుచ్చుకుని నేత్ర సంరక్షణలో సమగ్రతను సాధించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరి లో ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఆప్తాల్మిక్ నర్సింగ్

**అసిస్టెంట్లు ద్వారా ఐసీఓపీఈ**

స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించిందన్నారు. సరళమైన నిర్మాణాత్మక పరికరాలను వినియోగించి ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లు (ఓ ఎన్ ఏ లు) వృద్ధాప్యంలో కలిగే జ్ఞాపక శక్తి లోపాలు, పోషకాహార లోపం, వినికిడి లోపం, దృష్టి లోపం, నిరాశ వంటి ముందస్తు సమస్యలను గుర్తించి సకాలంలో సరైన చికిత్సను సూచించటం జరుగుతుందని చెప్పారు. ఈ కేంద్రాలలో ఫాల్ ప్రివెన్షన్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ లను ఏర్పాటు చేసి, సాధారణంగా స్నానాల గది, మెట్ల పైన జారి పడటం వలన సంభవించు గాయాలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగిస్తుందన్నారు. వృద్ధుల స్నానం కొరకు షవర్ కుర్చీలు హ్యాండ్ షవర్లు ఏర్పాటు, మెట్లు దిగటానికి రెండు వైపుల రెయిలింగ్ ఏర్పాటు, బాగా కనిపించటానికి ఎల్ ఈ డీ లైటింగ్, జారుటకు వీలులేని ఫ్లోరింగ్, వాకింగ్ స్టిక్స్ (చేతి కర్ర) వాడటం, వ్యాయామం చేయటం, క్రమం తప్పకుండా పరీక్షలు, ఫిజియోథెరపీ, నేత్ర వ్యాధుల పైన అవగాహన కలిగించే సదస్సులు నిర్వహించమని అన్నారు.

ఎల్వీపీఈఐ యట్ ది హోమ్ సేవలను కూడ కదలలేని రోగులకు అందిస్తున్నట్టు తెలిపారు.

# అన్ని రాజకీయ పార్టీలకూ నకిలీ మద్యం సెగ..!

● పార్టీల నేతలకు అంటుతున్న మద్యం మరకలు ● సూత్రధారులు, పాత్రధారులు తెలిసినా మౌనంగా ప్రభుత్వం
● ములకలచెరువు ఘటనలో 21 మంది నిందితులు ● ఏ-1గా జనార్ధన్ రావు ఎవరంటూ సామాజిక మాధ్యమంలో ఆరాలు
● ఎక్సైజ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నట్లని ప్రశ్నల వర్షం ● దీని వెనుక ఏ పార్టీ నేతలు ఉన్నా వదలకూడదంటూ సూచనలు
● రాయలసీమ నుంచి కోస్తా వరకు విస్తరించిన నకిలీలలు



గణేష్ ఏపీ స్టేట్ బ్యూరో ఇన్చార్జి : ఐదేళ్ల క్రితం మనం గంజాయి, కొకైన్, ఇతర ముత్తు పదార్థాల పేరు విన్నాం.. రకరకాల మార్గాల్లో మాఫియాలు ఈ ప్రమాదకరమైన మత్తు పదార్థాలను దేశ , విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న కథనాలు విన్నాం.. కోట్ల రూపాయల విలువ చేసే మత్తు పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. అయితే వైకాపా పాలనలో కల్తీ మద్యం, మద్యం ప్రియులు తాగటానికి వీలు లేని మద్యం బ్రాండ్లు అమ్మి కొట్ల రూపాయలు కొల్లగొట్టారనే వివాదం సంచనంగా మారింది. ఇప్పుడు బయటపడ్డ ఈ నకిలీ మద్యం రాకెట్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నకిలీ మద్యం మరకలు రాజకీయ నేతల మెడకు ఉచ్చులా అంటుకున్నాయి. ఒకటి మాత్రం వాస్తవం. వైసిపి పాలనలో ఏ మాత్రం గుర్తింపు లేని మద్యం బ్రాండ్లు వెలుగులోకి వచ్చి రాష్ట్ర ప్రతిష్టను మంట కలిపాయనటంలో సందేహం లేదు. అప్పుడు పురుడు పోసుకున్న ఈ నకిలీ మద్యం మాఫియా అంచలంచెలుగా ఎదుగుతూనే ఉంది. అది ఇప్పుడు బయటపడింది. అన్నమయ్య జిల్లాలో బయటపడిన ఈ వ్యవహారం రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే మద్యం షాపుల కన్నా గ్రామాల్లో అనధికారకంగా వెలసిన బెల్ట్ షాపుల్లోనే నకిలీ మద్యం విక్రయాలు జరిగినట్లు కూడా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. లోతైన అధ్యయనం జరిగితే అసలు పీటముడి వీడి దీని వెనుక ఉన్న నేతల జాతకం బయటపడుతుంది.ఈ మద్యం అమ్మకాల వెనుక వైకాపా ఎంపీలు కొందరు, మాజీ ఎమ్మెల్యేల ప్రమేయం ఉందని గుర్తించిన ప్రభుత్వం విచారణ జరిపి కొందరిని కటకటాల వెనక్కి నెట్టింది. ఇంకా ఆ కేసు దర్యాప్తులోనే ఉంది. ఈ తరుణంలో తాజాగా నకిలీ మద్యం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో వైకాపా నేతలు కొత్త పల్లవిని అందుకున్నారు. మా హయాంలో గుర్తింపు లేని, నకిలీ మద్యం బ్రాండ్లు విక్రయించారని కేసులు నమోదు చేశారు. ఇప్పుడు పెద్ద ఎత్తున దొరికిన నకిలీ మద్యం సీసాలు, గోడౌన్స్, హోలో గ్రామ్స్, ఎక్కడివి? ఎవరి ప్రోత్సాహంతో ఈ కథ నడుస్తోంది? దీని వెనుక సూత్రధారులు, పాత్రధారులు, కథ, స్క్రీన్ ప్లే నిర్వాహకులు ఎవరో తేల్చాలని వైసిపి నేతలు ప్రభుత్వంపై బాణాలు వేస్తున్నారు. మేం అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలు జరిగాయని అంటున్నారు... ఇప్పుడు పెద్ద ఎత్తున దొరికిన ఈ నకిలీ మద్యం వెనుక ఎవరి పాత్ర ఉందో తేల్చండి అంటూ కొత్త పల్లవిని వైకాపా నేతలు అందుకున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఇది కూటమి ప్రభుత్వానికి సంకట పరిస్థితే. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం దీని వెనుక ఎవరున్నా ఉపేక్షించేది లేదంటూ చాలా సీరియస్ గానే రియాక్ట్ అవుతున్నారు.అసలు ఈ నకిలీ మద్యం కథ ఏంటో చూస్తే అనేక అంశాలు అవగతమవుతాయి.రాష్ట్రంలో నకిలీ లిక్కర్ తయారీ, సరఫరా, అమ్మకాలు పెద్ద దుమారం రేపుతున్నాయి. అధికార, ప్రతిపక్షా నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు సంధించుకుంటూ దూషణలకు దిగుతున్నారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు మాత్రం నకిలీ మద్యం తయారీ అమ్మకాలు జరిగాయని చెబుతున్నారు. ఇవి తమ పార్టీ నేతలు జరపలేదని రెండు పార్టీల అధినేతలు ఎవరికి వారు ప్రకటించారు.అన్నమయ్య జిల్లా ములకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీగా బయటపడ్డ నకిలీ రాకెట్ ఇందుకు నిదర్శనమని చెప్పాలి. ఆయా ప్రాంతాల్లో తయారైన నకిలీ మద్యం పెద్ద సంఖ్యలో బెల్ట్ షాపులకు సరఫరా జరిగిందని పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో మంత్రులు సంప్రదించారు. ఈ వ్యవహారంలో ఇరుపార్టీల నాయకులు ఉన్నారటంలో సందేహం లేదు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో కల్తీ లిక్కర్ వ్యవహారంలో తీసుకున్న చర్యలను, దర్యాప్తు వివరాలను ఇప్పటికే ముఖ్యమంత్రి సమగ్రంగా సేకరించినట్లు తెలిసింది. ములకలచెరువు మద్యం వ్యవహారంలో ఇప్పటివరకు 21 మందిని నిందితులుగా గుర్తించినట్టు పోలీసులు చెబుతున్నారు. ఇందులో ఇప్పటివరకు 12 మందిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఎవరున్నా వదిలిపెట్టేది లేదంటూ కూటమి నేతలు చెబుతున్నారు. ఇంతకీ ఏ పార్టీ వారికి ఈ వ్యవహారంలో ఎక్కువ భాగస్వామ్యం ఉందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.ఈ నకిలీ మద్యం వ్యవహారంలో ఎ1 నిందితుడుగా ఉన్న అద్దేపల్లి జనార్ధన్రావు లావాదేవీలు, వ్యాపారాలపై పోలీసులు కూపి లాగుతున్నారు. ములకలచెరువు కేసు మూలాలు ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఇబ్రహీంపట్నంలో కూడా ఉన్నాయని పోలీసులు నిర్ధారించారు. జనార్ధన్రావుకు చెందిన బార్, వ్యాపారాలపై లోతైన విచారణతో పాటు తనిఖీలు నిర్వహించారు. ఈ కల్తీ మద్యంలో జనార్ధనరావు సోదరుడు జగన్మోహన్రావు పాత్ర ఉన్నట్లు చెబుతున్నారు. అన్నదమ్ములు ఇరువురు కలిసి నకిలీ మద్యం రాకెట్ ని నడిపారనేది పోలీసుల వాదనగా ఉంది. వేగంగా దర్యాప్తు చేసిన పోలీసులు ఇందుకు సంబంధించి 12 మందిని ఇప్పటికే నిందితులుగా గుర్తించారు. ఇక రాష్ట్రంలో సంచలనంగా మారిన ఈ నకిలీ మద్యం వ్యవహారాన్ని సోషల్ మీడియాలో వైకాపా, కూటమి నేతలు ఒకరిపై ఒకరు జోరుగా విమర్శలు చేసుకుంటున్నారు.ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రం ఈ నకిలీ మద్యం వ్యవహారంపై చాలా సీరియస్ గా ఉన్నారు. ఎవరున్నా వదిలి పెట్టేది లేదంటూ తెగేసి చెబుతున్నారు. ఇప్పటి వరకు పరిశీలిస్తే దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి మద్యాన్ని కూడా కల్తీ చేసి వక్రమార్గంలో విక్రయించి సొమ్ము చేసుకున్న ఘనులు ఒక్క వైకాపాలోనే ఉన్నారనే విషయం అందరికీ తెలిసిందేనంటూ కూటమి నేతలు ప్రచారం చేస్తున్నారు. అప్పుడు వైకాపా, ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో మద్యం తాగాలంటే మందు ప్రియులు వణికిపోతున్నారు. తమ హయాంలో గుర్తింపు లేని మద్యం బ్రాండ్లు అమ్మిన సంగతి మరిచిపోయి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విక్రయిస్తున్న లిక్కర్ నకిలీవని వైసీపీ నేతలు ప్రచారం చేస్తూ ప్రజల్లో మరింత భయాన్ని కల్పిస్తున్నారు. ప్రతి నాలుగు బాటిల్స్లో ఒకటి నకిలీ ఉందని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. వైఎస్సార్సీపీ నేతల చేస్తున్నరాజకీయ కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేయాలని కూటమి నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్ర మంత్రులను లోకేష్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత సమావేశమై దీనిపై లోతుగా చర్చించి అధ్యయనం చేశారు. దీని మూలాలు తెలుసుకునేందుకు చర్చిస్తూనే ఉన్నారు.ములకలచెరువులో పుట్టిన నకిలీ మద్యం కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నంలో తేలింది. అక్కడ పుట్టిన నకిలీ మద్యం వేళ్ళు ఇక్కడ దాకా పాకాయి. రెండు గోదాముల్లో వేల లీటర్ల నకిలీ మద్యం ఉన్నట్లు కనుగొన్నారు. అక్కడ నకిలీ మద్యం మూలాలు ఉన్నాయని చెప్పటానికి అక్కడ లభించిన బాటిళ్లు, మూతలు, హోలోగ్రామ్ లును చూసి చెప్పవచ్చు. ఎక్సైజ్ పోలీసుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన జనార్ధన రావును ఏ 1 ముద్దాయిగా గుర్తించారు. ఇతను ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో మకాం వేసినట్లు తెలిసింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయటపడిన నకిలీ మద్యం తయారీ లింకులు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకి ఎలా పాకాయో తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ-1) అద్దేపల్లి జనార్దనరావు ఇబ్రహీంపట్నంలోని రెండు గోదాములను ఏర్పాటు చేసి మద్యం నిల్వకు అడ్డాగా మార్చాలని చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయాలు బయటపడ్డాయి అంటున్నారు.ములకల చెరువులో తయారుచేసిన నకిలీ మద్యాన్ని ఇక్కడి బాట్లింగ్ యూనిట్లో ప్రాసెసింగ్ చేస్తున్నట్లు



పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఓల్డ్ అడ్మిరల్, క్లాసిక్ బ్లూ, కేరళ మాల్ట్, మంజీరా తదితర మద్యం బ్రాండ్ల ఒరిజినల్ లేబుళ్లతో నకిలీ మద్యాన్ని వేల కొద్దీ క్వార్టర్ బాటిళ్లలో ఇక్కడ నింపినట్లు తెలుస్తోంది. ఇవి ఒరిజినల్ బ్రాండ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు.మూతలు బిగించే యంత్రాలు, హోలోగ్రామ్ స్టిక్కర్లు, కార్టన్లను గుర్తించారు. తన తమ్ముడు జగన్మోహనరావు సాయంతో ఈ దందాను జనార్దనరావు నడిపిస్తున్నట్లు తేలింది.ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్ధన్రావు తొలుత ఓ పచారీ దుకాణం నడిపేవాడు. గతంలో ఐపీ పెట్టినట్లు తెలిసింది. 2012లో మద్యం వ్యాపారంలోకి ప్రవేశించారు. ఇటీవలి వేలంలో జనార్దనరావు తన పేరుతో ఒక బార్ను దక్కించుకున్నారు. ఎక్సైజ్ అధికారులు జనార్ధన్రావు వ్యాపారాలపై ఆరా తీసి, అతని సన్నిహితులను విచారించారు. సోదరుడు జగన్మోహన్రావును విచారించినప్పుడు ఇబ్రహీంపట్నంలో గోదాము ఉన్నట్టు బయటపడింది. ఇక్కడ తనిఖీలు చేపట్టగా భారీగా క్యాన్లు, నకిలీ మద్యం నింపిన సీసాలు, లేబుళ్లు, హోలోగ్రామ్ స్టిక్కర్లు, వేలకొద్దీ బాటిళ్లతో కూడిన ప్యాకింగ్ యూనిట్ను గుర్తించారు. దీంతో పోలీసులు అవాక్క య్యారు. ములకలచెరువులో రెక్టిఫైడ్ స్పిరిట్, మాల్ట్, కారమెల్ను కలిపి మద్యాన్ని తయారుచేసి, ఇబ్రహీంపట్నానికి రహస్యంగా తీసుకొచ్చేవారు. ఇందుకోసం నమ్మకమైన కూలీలను నియమించుకున్నారు. ఈ వ్యవహారాలను జగన్మోహన్రావు పర్యవేక్షించే వాడని చెబుతున్నారు. జనార్ధన్రావు వ్యాపార నిమిత్తం సెప్టెంబర్ 24న ఆఫ్రికా దేశాలకు వెళ్లి, తిరిగి రాలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు తెనాలిలోని వైకాపా కార్యకర్త ఇంట్లో తనిఖీలు నిర్వహించారు.ఇదే కేసులో ఏ-12 నిందితుడిగా ఉన్న గుంటూరు జిల్లా తెనాలిలోని ఐతానగర్కు చెందిన వైకాపా కార్యకర్త కొడాలి శ్రీనివాసరావు నివాసంలో ఎక్సైజ్ అధికారులు సోదాలు చేశారు. నాలుగు రోజుల క్రితం పరారీలో ఉన్న అతడిని పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలతో గాలించి అతనిని అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాసరావు 2024 ఎన్నికల్లో ఐతానగర్ పోలింగ్ బూత్లో వైకాపా తరఫున పోలింగ్ ఏజెంట్గా వ్యవహరించాడు. ఏ-1 జనార్ధన్రావు ములకలచెరువులోని షెడ్డును శ్రీనివాసరావు పేరుతోనే లీజుకు తీసుకున్నట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది.నకిలీ మద్యంగా ఎక్సైజ్ అధికారులు భావిస్తున్న బాటిళ్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని భావిస్తున్నారు. అనారోగ్య కారణాలతో బయటి దేశంలో ఉన్నానని, త్వరలో స్వదేశానికి వచ్చి అన్ని విషయాలు బయట పెడతానని నకిలీ మద్యం తయారీ కేసులో ఏ1 నిందితుడు అద్దేపల్లి జనార్ధన్రావు చెప్పినట్లు తెలిసింది. దక్షిణాఫ్రికా నుంచి అతను ఇటీవల ఓ వీడియో సందేశాన్ని విడుదల చేసినట్లు తెలిసింది. 'నకిలీ మద్యం తయారీపై సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నా. వాస్తవానికి తంబళ్లపల్లెలోని తెదేపా నేతలకు, ఇతరులకు ఏ సంబంధమూ లేదు. రాజకీయంగా మమ్మల్ని ఇబ్బంది పెట్టడానికి, ఇతరులకు లబ్ధి చేకూర్చడానికే ఇదంతా చేస్తున్నారు' అని ఆ వీడియో సందేశంలో ఉంది

**భారీగా దొరికిన నకిలీ మద్యం..**

తనిఖీల్లో నాలుగు బ్రాండ్లకు చెందిన 26 కేసులను గుర్తించారు. వీటిలో 1,272 బాటిళ్లు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. 95 క్యాన్లలో 3,325 లీటర్ల నకిలీ మద్యం దొరికింది. స్పిరిట్తో కలిపి మొత్తం 4,729 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఓల్డ్ అడ్మిరల్ బ్రాండ్కు చెందిన 6,500 లేబుళ్లను గుర్తించారు. 22 వేల ఖాళీ సీసాలు, 6 పెద్ద ఖాళీ క్యాన్లు దొరికాయి. ఇక్కడి నుంచి కల్తీ మద్యాన్ని వివిధ ప్రాంతాల్లోని బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. తమ బార్లోనూ ఇదే అమ్ముతున్నామని జగన్మోహన్రావు అంగీకరించినట్లు. పోలీసులు చెబుతున్నారు. దీనిపై విజయవాడ.భవానీపురం ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదయింది.

# హైకోర్టు మధ్యంతర ఉత్తర్వును

● ప్రభుత్వం సవాల్ చేయాలి ● రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లే ముద్దు ● పార్టీల పరమైన రిజర్వేషన్లు వద్దు ● ప్రజా ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేశ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో 50 శాతం రేజర్వేషన్ల పరిమితి మించవద్దన్న హై కోర్ట్ మధ్యంతర ఉత్తర్వును ప్రభుత్వం సవాల్ చేయాలని ప్రజా ఐక్య కూటమి కన్వీనర్, బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ అన్నారు. హై కోర్టు స్టే ను వెకేట్ చేయించడం, సుప్రీం కోర్ట్ లో రివ్యూ పిటిషన్ పై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ ల అంశాన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేయడం మానాలని హితవు పలికారు. 42 శాతం బీసీ రేజర్వేషన్లను అమలు చేయాల్సిన భాధ్యత కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలదేనన్నారు. బీసీ రాజకీయ బానిసత్వ విముక్తి కోసమే ప్రజా ఐక్య కూటమి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందుకు కలిసి రావాల్సిందిగా బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలకు దాసు సురేశ్ పిలుపు నిచ్చారు. శనివారం నాడు తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్ వద్ద బీసీ నేతలతో కలిసి దాసు సురేష్ మాట్లాడుతూ త్వరలోనే అఖిలపక్ష ఆంతరంగిక సమావేశం, ఐక్య కార్యాచరణ ప్రకటన చేస్తామన్నారు. రాజ్యాంగపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల ప్రక్రియకు 50 శాతం రిజర్వేషన్ ల పరిమితికి హైకోర్టు అభ్యంతరం పెట్టిందన్న కారణంతో బీసీలకు పాత పద్దతిలో స్థానిక ఎన్నికలకు వెళితే బీసీ సమాజం చూస్తూ ఊరుకో బోదని హెచ్చరించారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చే బాధ్యత ప్రభుత్వాని దేనిని పేర్కొన్నారు. హైకోర్టు స్టేను కారణంగా చూపుతూ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కట్టబెడతామని మభ్యపెట్టే మాటలు వద్దు అన్నారు. బీసీలను రాజకీయ బానిసత్వం నుంచి విముక్తం చేసే దిశగా ఇకపై మరింత గట్టి అడుగులు వేస్తామని తెలిపారు. ఇది ఐక్య కూటమి పోరాటంతోనే సాధ్యమవుతుందని స్పష్టంగా తెలిపారు.బీసీ రాజకీయ ఆకాంక్షల కోసం ప్రజా ఐక్య కూటమి సమర శంఖం పూరించినట్లు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాల సహకారాన్ని కూడగట్టేలా ప్రజా ఐక్య కూటమిని ఏర్పాటు చేసినట్లు దాసు సురేష్ చెప్పారు. ఇది కేవలం ఓ సమాఖ్య కాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ రాజకీయ హక్కులు, ప్రాతినిధ్యం కలిగించేందుకు ఒక ఉద్యమ శక్తిగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్రం, దేశవ్యాప్తంగా బీసీలను రాజకీయ బానిసత్వం నుండి విముక్తం చేయడం ప్రజా ఐక్య కూటమి ప్రధాన లక్ష్యమని దాసు సురేష్ పేర్కొన్నారు. 42% రిజర్వేషన్ అమలు కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.రాజకీయపరమైన రిజర్వేషన్లు వద్దు – రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ముద్దు" అని దాసు సురేష్ సురేష్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ ఉద్యమం కేవలం బీసీల కోసమే కాదు – ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటమని.. ప్రతి వర్గం భాగస్వామ్యం కలిగి, న్యాయ సమాజ నిర్మాణంలో చేతులు కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కమిటీ నేతలు వీరేందర్ గౌడ్ ,యువజన వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్ ,రిటైర్డ్ ప్రభుత్వ అధికారి ప్రసన్న,గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, వంగ రవి యాదవ్, లక్ష్మణ్, మదన్ యాదవ్, లక్ష్మి, జ్యోతి మాదేవి, భాగ్యలక్ష్మి, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై

# వెంటనే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు విషయంలో హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కులగణన నిర్వహించి, శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లును రూపొందించి కేంద్రానికి పంపిస్తే, ఆరు నెలల్కెనా రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. గతంలో కొన్ని తీర్పులలో సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం రాష్ట్రపతి అయినా సరే మూడు నెలల్లోగా తేల్చాలి, లేదా వెనక్కి పంపించాలి. కానీ ఇది జరగలేదు. మూడు నెలలు పూర్తయినందున చట్టంగా తీసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పినందున 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసుకునే అవకాశం ఉంది. అలా సాధ్యం కాకపోతే, మొత్తం బీసీల రిజర్వేషన్స్ మీద కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బిల్లును అమలు చేసే విధంగా 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా పోరాటం సాగించాలి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా చేయాల్సిన ప్రయత్నం చేస్తూనే, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించడం కోసం ఉద్యమాన్ని కొనసాగించాలి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని రూపొందించాలి. అఖిలపక్షం తీసుకున్న ఉద్యమానికి సీపీఎం పూర్తిగా మద్దతిస్తుంది.రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు, మరికొందరు ఎమ్మెల్యేలు ఉన్నారు. వీళ్ళందరూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్కు అనుకూలంగా మాట్లాడుతూ, కేంద్రంలో మాత్రం వ్యతిరేకంగా ఉంటున్నది. కేంద్రంమీద మీద ఒత్తిడి తెచ్చి అమలు చేయించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, ఆ పార్టీ ఎంపీలు, మంత్రుల మీద ఉంది. అమలు జరగకపోతే వారే బాధ్యత వహించి రాజీనామాలు చేయాలి. బీజేపీ మనువాద పార్టీ, రిజర్వేషన్లకు వ్యతిరేకమైన పార్టీ. బీజేపీ ఇదే వైఖరి కొనసాగిస్తే రాష్ట్రంలో జూబ్లిహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికలే కాదు, ఏ ఎన్నికలు జరిగినా బీజేపీకి ఓట్లు వేయకుండా సామాజిక తరగతులన్ని తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ వెల్లడించారు.

గ్లోబల్ మొబిలిటీ హబ్గా

# హైదరాబాద్ నగరం మారింది

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.టి. రామారావు (కేటీఆర్) మరోసారి తెలంగాణ ఆవిష్కరణల ప్రస్థానాన్ని జాతీయ వేదికపై చాటిచెప్పారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్లో విజయవంతంగా నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ గురించి ప్రస్తావించారు. తాము నిర్వహించిన ఫార్ములా ఈ రేసు కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదని, ఆవిష్కరణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై అడుగుపెట్టిందనడానికి ప్రతీక అని కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం కోయంబత్తూరులో జరిగిన 10వ ఎఫ్ఎంఏఈ (%ఖీహీూజు%) నేషనల్ స్టూడెంట్ మోటార్స్పోర్ట్స్ పోటీలు 2025కి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా, దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎలక్ట్రిక్ కార్లు హైదరాబాద్ వీధుల్లో పరుగెత్తినప్పుడు, భవిష్యత్తు కోసం తెలంగాణ సిద్ధంగా ఉందని రుజువైంది. ఈ రేసు దాదాపు రూ. 700 కోట్ల ఆర్థిక కార్యకలాపాన్ని సృష్టించి, అంతర్జాతీయ దృష్టిని హైదరాబాద్ వైపు మళ్లించింది" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఫార్ములా-ఈ ఈవెంట్ ఒక ఆరంభం మాత్రమేనని, తెలంగాణ స్థిరమైన, సాంకేతికత ఆధారిత పారిశ్రామిక వృద్ధి లక్ష్యాన్ని కలిగి ఉందని, త్వరలోనే హైదరాబాద్ భారతదేశ మొబిలిటీ వ్యాలీ'గా ఆవిర్భవించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పునర్వ్యవస్థీకరణతో గ్రామ పంచాయతీలు బలోపేతం

● స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా గ్రామ పంచాయతీలు ● గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దు ● 10 వేలు జనాభా దాటిన పంచాయతీలు ● రూర్బన్‌గా గుర్తింపు ● పట్టణ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన ● నాలుగు గ్రేడ్లుగా పంచాయతీల పునర్వ్యవస్థీకరణ ● పంచాయతీరాజ్‌లో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటు ● గ్రామ పంచాయతీల్లో పరిపాలనా సంస్కరణలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామ పంచాయతీల పరిపాలనా వ్యవస్థలో నూతన సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం పది కొత్త ప్రతిపాదనలు, సంస్కరణలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడంతో అతి త్వరలో ఈ సంస్కరణలు అమలులోకి రానున్నాయి. ఉప ముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో గ్రామ పంచాయతీల్లో పారదర్శకతతో కూడిన పాలన అందించేందుకు ఈ నూతన విధానాలకు రూపకల్పన చేశారు. మాజీ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం 'పల్లెల్లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి, పౌర సేవలు సక్రమంగా అందేలా పాలన వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాల'ని ఆయన ఎంతో ఆకాంక్షించారు. ఆ స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకువచ్చేలా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**పంచాయతీరాజ్ పరిపాలన సంస్కరణలపై**

న ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ శాఖల ఉన్నతాధికారులు, పంచాయతీరాజ్ వ్యవస్థపై అధ్యయనం చేసిన నిపుణులతో నాలుగు నెలలపాటు పలు దఫాలు చర్చలు జరిపిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నారు. 10 వేలు జనాభా దాటిన పంచాయతీలను ఇకపై రూర్బన్ పంచాయతీలుగా గుర్తిస్తారు. పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను ఈ పంచాయతీలలో కల్పిస్తారు. వీటి పరిధిలో 359 పంచాయతీలు వస్తాయి. నూతన విధానంలో గతంలో ఉన్న క్లస్టర్ విధానం రద్దు చేసి పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా వర్గీకరించనున్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును పంచాయతీ అభివృద్ధి అధికారి (పి.డి.ఓ.)గా మార్పు చేశారు.

**స్వతంత్ర యూనిట్లుగా 13,351 గ్రామ పంచాయతీలు**

గ్రామ పంచాయతీల్లో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న క్లస్టర్ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. 7,244 క్లస్టర్ల స్థానంలో 13,351 గ్రామ పంచాయతీలను ఇక మీదట స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా పరిగణిస్తారు. పరిపాలనా సౌలభ్యం కోసం మొత్తం పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా పునర్ వర్గీకరించింది.

**రూర్బన్ పంచాయతీల్లో పట్టణ తరహాలో సిబ్బంది నియామకం చేపడతారు..**

సేవలు మరో మూడు గ్రేడ్లుగా గ్రామ పంచాయతీలను వర్గీకరిస్తూ నిర్ణయం తీసుకుంది. గ్రేడ్ 1 పంచాయతీల్లో పని చేస్తున్న 359 మంది కార్యదర్శుల వేతన శ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (డెప్యూటీ ఎం.పి.డి.ఓ.) కేడర్ గా వారికి పదోన్నతి కల్పిస్తారు. వీరిని 359 రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఐదు గ్రేడ్ల పంచాయతీ కార్యదర్శులను మూడు గ్రేడ్లుగా సమీకరిస్తారు. వీరితోపాటు 359 మంది జూనియర్ అసిస్టెంట్/జూనియర్ అసిస్టెంట్-కమ్-బిల్ కలెక్టర్ల వేతన శ్రేణి పెంపుతోపాటు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తారు. మెరుగైన పరిపాలన అందించేందుకు వీలుగా వీరిని రూర్బన్ గ్రేడ్ గ్రామ పంచాయతీల్లో నియమిస్తారు.

నూతన విధానంలో గ్రామ పంచాయతీల్లో పని చేసే సిబ్బంది కూర్పులోనూ మార్పులు చేశారు. మున్సిపాలిటీల్లో ఉన్న విధంగా ప్లానింగ్, పారుశుధ్యం, మంచి నీటి సరఫరా, ఆఫీస్ సిబ్బంది విభాగాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో భాగంగా అవుట్ సోర్సింగ్/కాంట్రాక్ట్ సిబ్బంది జీతభత్యాలు గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచి ఇస్తారు. అవసరాన్ని బట్టి ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్ల సేవలకు వీరిని వినియోగించుకునేందుకు ప్రభుత్వం అమోదం తెలిపింది.

వీరిని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అసిస్టెంట్లుగా కూడా ఉపయోగిస్తారు. గ్రామ సచివాలయం బాధ్యతలతోపాటు భవనాలు, లే అవుట్ల నిబంధనలు వంటి సేవలనూ వీరు అందిస్తారు.

**ఇంటర్ కేడర్ ప్రమోషన్లకు వెసులుబాటు**

మినిస్టీరియల్ క్షేత్ర స్థాయి పోస్టుల మధ్య పరస్పర ప్రమోషన్లకు అవకాశం కల్పించారు. అందుకు సంబంధించిన సర్వీస్ రూల్స్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇంటర్ కేడర్ ప్రమోషన్ల కోసం సిబ్బందికి రెండు వారాలపాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత ఏడాదిపాటు ఆన్ జాబ్ శిక్షణ ఉంటుంది. వీరికి క్షేత్ర స్థాయి అనుభవం, ఎగ్జిక్యూటివ్ సిబ్బందికి పరిపాలన అనుభవం లభిస్తుంది. ప్రస్తుతం ఉన్న వేతన శ్రేణిలోనే ఇంటర్ కేడర్ ప్రమోషన్లు అమలవుతాయి. దీంతోపాటు డిప్యూటీ ఎంపీడీఓ పోస్టింగ్ లకు విధివిధానాలు రూపొందించింది. నేరుగా డిప్యూటీ ఎంపీడీఓలుగా నియమితులైన వారు కనీసం మూడు సంవత్సరాల పాటు ప్రాథమిక శిక్షణ పూర్తి చేసి స్పెషల్ గ్రేడ్ పంచాయతీల్లో పంచాయతీ అభివృద్ధి అధికారులుగా పని చేయాలి. సంస్కరణల్లో భాగంగా పంచాయతీ రాజ్ శాఖలో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విభాగంలో అర్హులైన డిజిటల్ అసిస్టెంట్ల సేవలు వినియోగించుకుంటూ గ్రామ పంచాయతీల్లో రికార్డులు, ఆన్ లైన్ ద్వారా పరిపాలనను పర్యవేక్షిస్తారు.



# ప్రజాస్వామ్య హక్కుల ఉద్యమానికి గుర్తింపు

# నోబెల్ శాంతి బహుమతి

**వెనుజులా విపక్షనేత మరియా కొరీనా మచాడో అరుదైన గౌరవం**

**ప్రెసిడెంట్ మదురో నియంతృత్వంపై అలుపెరుగని పోరాటం**

**నిరుడు అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావడంతో అనర్హత వేటు**

**వెనెజువెలా దేశానికి చెందిన మరియా కొరీనా మచాడో కు ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కింది. ఈ విషయాన్ని నోబెల్ కమిటీ ప్రకటించింది. 2025 సంవత్సరానికిగాను మచాడో నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యారు. మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకుగానూ ఈ పురస్కారం లభించింది. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా, అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. కాగా అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. మరిన్ని వివరాలలోకి వెళితే....**




ఓస్లో(నార్వే): వెనెజువెలా అపొజిషన్ లీడర్, ప్రజాస్వామ్య హక్కుల ఉద్యమ నేత, ఉక్కు మహిళ మరియా కొరీనా మచాడో(58)కు ఈ ఏడాది ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి లభించింది. స్వదేశంలో అణచివేతలు, బెదిరింపులు, నిర్బంధాలను లెక్క చేయకుండా ప్రజల హక్కుల కోసం పోరాటం చేసినందుకు, ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండి కూడా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నందుకు గుర్తింపుగా ఆమెను 2025 నోబెల్ పీస్ ప్రైజ్ కు ఎంపిక చేసినట్టు శుక్రవారం నార్వేలోని ఓస్లోలో నార్వేజియన్ నోబెల్ కమిటీ ప్రకటించింది. "వెనెజువెలా ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని కృషి చేస్తున్నందుకు, నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్యానికి శాంతియుతంగా అధికార బదిలీ కోసం పోరాటం చేస్తున్నందుకు గుర్తింపుగా మచాడోకు ఈ అవార్డును ప్రకటిస్తున్నాం" అని వెల్లడించింది. "మచాడో ఎంతో ధైర్యవంతమైన పీస్ చాంపియన్. పెరుగుతున్న చీకట్లలో ప్రజాస్వామ్య కాగడా ఆరిపోకుండా చూస్తున్న నాయకురాలు" అని కమిటీ ప్రశంసించింది.



### ఒక అసాధారణ మహిళ

మరియా మచాడో సేవలను నోబెల్ కమిటీ గొప్పగా ప్రశంసించింది. 'ఇటీవలి కాలంలో లాటిన్ అమెరికాలో అసాధారణ పౌర సాహసికుల్లో మచాడో ఒకరు'అని కొనియాడింది. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా గొప్పగా పోరాడుతున్నారని జోర్డాన్ వాట్నీ పేర్కొన్నారు. ఓస్లోలో ఈ అవార్డు ప్రకటించిన సమయంలో వెనెజువెలాలో రాత్రి సమయం కావటంతో ఆమె ఒక గుర్తు తెలియని ప్రాంతంలో నిద్రపోతున్నారు. నోబెల్ కమిటీ సభ్యులు ఆమెకు నేరుగా ఫోన్ చేసి విషయం చెప్పగానే షాక్కు గురయ్యారు. 'దేవుడా.. నాకు మాటలు రావటం లేదు. ఇది ఒక ఉద్యమం, మొత్తం సమాజం సాధించిన ఫలితం ఇది. నేను కేవలం ఒక వ్యక్తిని మాత్రమే. వ్యక్తిగతంగానే ఈ పురస్కారానికి నేను అర్హురాలిని కాదు'అని పేర్కొన్నారు. మచాడోకు నోబెల్ పురస్కారం రావటంపై వెనెజువెలాలోని ఆమె మద్దతుదారులు సంబరాలు చేసుకుంటుంటే, మదురో మద్దతు దారులు నిరసనలు వ్యక్తంచేస్తున్నారు. 'దేశంలో పరిస్థితిని మెరుగుపర్చటం ఎలాగో నాకు తెలియదు కానీ, నోబెల్ శాంతి పురస్కారానికి ఆమె (మచాడో) మాత్రం సంపూర్ణంగా అర్హురాలు'అని సాండ్రా మార్టినెజ్ అనే 32 ఏళ్ల మహిళ సంతోషం వ్యక్తంచేశారు.

### ఏడాదిగా అజ్ఞాతంలోనే..

మరియా కొరీనా మచాడో వెనెజువెలాలోని కారకస్ లో 1967, అక్టోబర్ 7న జన్మించారు. స్కూల్ ఎడ్యుకేషన్ తర్వాత ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ లో డిగ్రీ చేశారు. అనంతరం 2002లో రాజకీయాల్లోకి వచ్చారు. . వెనెజువెలాలో అధ్యక్షుడు నికోలస్ మదురో ఆధ్వర్యంలో కొనసాగుతున్న నియంతృత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మచాడో పోరాడుతున్నారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రోత్సహించడంలో ఆమె చేసిన కృషికి వెనిజులా ఐరన్ లేడీగా కూడా ఆమె పేరు పొందారు, 2013లో 'వెంటె వెనెజువెలా' పేరుతో లిబరల్ పొలిటికల్ పార్టీని స్థాపించి, దానికి నేషనల్ కోఆర్డినేటర్ గా కొనసాగుతున్నారు 2010లో ఆమె వెనెజువెలా నేషనల్ అసెంబ్లీ మెంబర్ గా అత్యధిక మెజార్టీతో గెలిచారు. 2015 వరకూ ఆ పదవిలో కొనసాగారు 2012లో వెనుజులా అధ్యక్ష పదవి కోసం పోటి చేసిన మరియా.. 2014లో దేశంలో ఆందోళనలకు న్యాయకత్వం వహించారు.

### అధ్యక్ష ఎన్నికలలో తిరస్కరణ

2024 అధ్యక్ష ఎన్నికల్లో నికోలస్ మదురోపై పోటీ కోసం ప్రతిపక్ష అభ్యర్థిగా మచాడో ఎన్నికయ్యారు. . ఆ ఎన్నికల్లో అధ్యక్షుడు మదురోకు పోటీగా ఎన్నికల్లో నిలబడుతున్నట్లు మరియా ప్రకటించారు. కానీ, ఆ దేశ ఎన్నికల సంఘం ఆమె అభ్యర్థిత్వాన్ని తిరస్కరించింది. దీంతో ఆమె మరో ప్రతిపక్ష నేత ఎడ్మండో గోంజాలెజ్కు మద్దతు పలికారు. కానీ, ఎన్నికల్లో మదురో 51.95 శాతం ఓట్లు సాధించి విజయం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. మదురో వరుసగా మూడోసారి అధ్యక్షుడ య్యారు. ఆ వెంటనే ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్ష నేతలపై ఉక్కుపాదం మోపారు. దీంతో చాలామంది దేశం విడిచి వెళ్లిపోవటమో, అజ్ఞాతంలోకి వెళ్లటమో జరిగింది. మరియా కూడా ఏడాది కాలంగా అజ్ఞాతంలోనే ఉన్నారు. గోంజాలెజ్ స్పెయిన్లో రాజకీయ ఆశ్రయం పొందారు. అయితే, ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. గోంజాలెజ్ 67 శాతం ఓట్లు సాధించి స్పష్టమైన విజయం సాధించారని మరియా ఎన్నికల తర్వాత వాల్స్ట్రీట్ జర్నల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. కానీ ఆమెపై పెట్టిన కేసులను సాకుగా చూపుతూ మదురో ప్రభుత్వం ఆమెపై ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హత పొందిన తర్వాత, ప్రత్యామ్నాయ అభ్యర్థికి మద్దతు ఇచ్చి ప్రజలలో చైతన్యం కలిగించారు. ఎన్నికల మోసాలను బయటపెట్టేందుకు స్వయంగా పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల్లో మదురో గెలిచిన తర్వాత మచాడోపై నిర్బంధం మరింత పెంచింది. దీంతో ఏడాది కాలంగా ఆమె స్వదేశంలోనే అజ్ఞాతంలో ఉంటున్నారు. కేవలం సోషల్ మీడియా ద్వారా మాత్రమే అప్పుడప్పుడూ కమ్యూనికేట్ అవుతున్నారు. ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా హక్కుల కోసం పోరాడుతున్నందుకు అక్కడి ప్రజలు ఆమెను 'ఐరన్ లేడీ'గా పిలుచుకుంటున్నారు. మచాడోకుటైమ్ మ్యాగజైన్ –'2025లో 100 మంది అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు' జాబితాలో ఆమె చోటు సంపాదింకున్నారు కూడా.




### ఈ అవార్డు వెనెజువెలా ప్రజలకు, ట్రంప్ కు అంకితం: మచాడో

తనకు దక్కిన నోబెల్ శాంతి బహుమతిని వెనెజువెలా ప్రజలకు, అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కు అంకితం ఇస్తున్నానని మరియా కొరీనా మచాడో ప్రకటించారు. నికోలస్ మదురో నియంతృత్వ సర్కారును గద్దె దింపేందుకు పోరాడుతున్న వెనెజువెలా ప్రజలకు ట్రంప్ అండగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. కాగా, దక్షిణ అమెరికాలోని వెనెజువెలా నుంచి డ్రగ్స్ అక్రమ రవాణాపై ట్రంప్ ఇటీవల ఉక్కుపాదం మోపారు. నికోలస్ మదురో అండతోనే డ్రగ్స్ స్మగ్లింగ్ జరుగుతోందంటూ ఆ దేశంతో దౌత్య సంబంధాలను రద్దు చేశారు. మదురోను పట్టి తెచ్చేవాళ్లకు రివార్డ్ ను కూడా రెట్టింపుగా 50 మిలియన్ డాలర్లకు పెంచారు. ఈ నేపథ్యంలో వెనెజువెలా డ్రగ్స్ ముఠాలపై ట్రంప్ ఉక్కుపాదం మోపడాన్ని మచాడో గత ఆగస్టులో స్వాగతించారు. దేశంలో క్రిమినల్, టెర్రరిస్ట్ వ్యవస్థలు అధికారం చెలాయిస్తున్నాయని, వీటిని నిర్వీర్యం చేసేలా చర్యలు తీసుకుంటున్నందుకు గాను ట్రంప్ కు వెనెజువెలన్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానంటూ ట్వీట్ చేశారు.

**ఎం.వి.ఎస్ సత్య**
**హైదరాబాద్జి**

## 15 సంవత్సరాల నిర్బంధం



ప్రభుత్వ వ్యతిరేక వైఖరి కారణంగా, 2023లో ఆమెపై ఎన్నికల చట్టాల పేరుతో 15 సంవత్సరాల పాటు రాజకీయ విధుల నుంచి నిషిద్ధురాలిగా సోపానం విధించబడింది. ఈ నిషేధం వల్ల ఆమె 2024 ప్రెసిడెన్షియల్ ఎన్నికల్లో పాల్గొనలేకపోయారు, అయినా కూడా ఆమె ప్రజాదరణ , ప్రభావం వెనెజుయెలాలో అత్యధికంగా ఉన్నాయి. 2024 ఆగస్టు నుంచి ప్రభుత్వ గుట్టు తీసుకోవడంతో ఆమె హాయిగా జీవించడం సాధ్యమైంది. మొత్తంగా.. మారియా కొరీనా మచాడో వెనెజుయెలాలో మార్పు , ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న ఒక నిస్వార్థ, తిరుగులేని ,అత్యంత ముఖ్యమైన నాయకురాలుగా చెప్పుకోవచ్చుఆమె వెనెజుయెలా అధికార చక్రవర్తుల పాలనకు వ్యతిరేకంగా చేస్తున్న ఈ నిరంతర పోరాటానికి, ఆమె ధైర్యానికి, అంకితభావానికి ప్రజల హక్కుల కోసం నిరంతర శ్రమకు గుర్తింపుగా, 2025 నోబెల్ శాంతి బహుమతి ఆమెను వరించింది. ఈ పురస్కారం ఆమె కృషికి లభించిన ప్రపంచవ్యాప్త గుర్తింపు

## ట్రంప్నకు ఎందుకు ఇవ్వలేదంటే?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు బహుమతి వెళ్లే అవకాశం గురించి ప్రకటనకు ముందు నిరంతర ఊహాగానాలు ఉన్నాయి. దీనికి అధ్యక్షుడు స్వయంగా కొంతవరకు మద్దతు ఇచ్చారు. కానీ చాలా కాలంగా నోబెల్ పరిశీలకులు ఆయన వ్యక్తిగత క్రెడిట్ తీసుకున్న విదేశాంగ విధాన జోక్యాలు ఉన్నప్పటికీ ఆయన అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. అనేక సందర్భాల్లో.. ట్రంప్ ఈ సంవత్సరం ప్రారంభంలో భారతదేశం-పాకిస్తాన్ వివాదం ముగింపునకు, అలాగే గాజాలో కాల్పుల విరమణకు చర్చలు జరిపిన వ్యక్తిగా తనను తాను ప్రశంసించుకున్నారు





# "పానీపూరీ నుంచి పద్మశ్రీకి జైస్వాల్ జైత్రయాత్ర"



జీవితంలో ఏదోటి సాధించాలని ప్రతి ఒక్కరు కల కంటారు. కానీ కొంతమంది మాత్రమే స్వప్నాలను సాకారం చేసుకుంటారు. అహరహం శ్రమించే వారు.. కష్టాలు, నష్టాలను ఓర్చుకునే వారే మాత్రమే తాము అనుకున్నది సాధిస్తారు. పేదరికం బెదిరించినా, అవరోధాలు అడ్డుగా నిలిచినా అదరక బెదరక లక్ష్యసాధనకై ముందుకుసాగే వారు మాత్రమే విజేతలవుతారు. చరిత్రలో తమకంటూ ఓ పేజీని లిఖించుకుంటారు. మనం చెప్పుకోబోతున్న యువ క్రికెటర్ కూడా అలాంటి వాడే!క్రికెటర్ కావాలన్న తన కలను నిజం చేసుకోవడానికి 10 ఏళ్ల లేత ప్రాయంలో స్వంత ఊరిని వదిలిపెట్టాడు. ఉత్తరప్రదేశ్లోని తన స్వస్థలం సూర్యవాన్ను విడిచిపెట్టి బరువైన బ్యాగ్తో పాటు అంతకంటే బరువైన కలను తనతో మోసుకుంటూ ముంబై మహా నగరానికి చేరుకున్నాడు. మొదట ఒక పాల దుకాణం పైకప్పుపై నివసించాడు. అక్కడి నుంచి ఒక్కో అడుగు వేస్తూ తానెంతో ప్రేమించే ఆటకు దగ్గరయ్యాడు. దీని కోసం ఏం చేయాల్సి వచ్చినా వెనుకాడలేదు, వెనుదిరగలేదు. ఆజాద్ మైదాన్ సమీపంలో పానీ పూరీ అమ్మాడు. గ్రౌండ్స్మెన్తో పరిచయం పెంచుకుని వారితో కలిసి ఒకే టెంట్ పంచుకున్నాడు. అవకాశం దొరికినప్పుడల్లా క్రికెట్ ఆడేవాడు.సంకల్ప శుద్ధి, శ్రమకు సరైన సమయంలో గైడెన్స్ దొరికితే సక్సెస్ దానంతట అదే వస్తుంది. యశ్వసి జైస్వాల్ విషయంలో అదే జరిగింది. అవును ఇప్పటివరకు మనం చెప్పుకున్నది ఈ యువ స్టార్ క్రికెటర్ గురించే. కోచ్ జ్వాలా సింగ్ రూపంలో అతడికి సరైన సమయంలో చేయూత దొరికింది. యశస్విలో భవిష్యత్ క్రికెటర్ను చూసిన ఆయన.. జైస్వాల్కు అన్నివిధాలా అండగా నిలిచాడు. శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆశ్రయం, ఆహారంతో పాటు నమ్మకాన్ని కల్పించాడు. ఆయన మార్గదర్శకత్వంలో జైస్వాల్ ఆట పదును తేలింది. అక్కడి నుంచి అతడి ఆటే సందేశం అయింది.

**బ్యాటింగ్ ఆపలేదు**

యశస్వి జైస్వాల్ను ప్రత్యేకంగా నిలబెట్టింది అతడు ఆడే షాట్లు లేదా టైమింగ్ మాత్రమే కాదు.. అనుకున్నది సాధించే వరకు పట్టు వదలని సంకల్పం. వైఫల్యానికి జైస్వాల్ భయపడేవాడని కోచ్ జ్వాలా సింగ్ తరచూ చెబుతుండేవారు. ఫెయిల్యూర్కు భయపడి అతడు ఎప్పుడూ బ్యాటింగ్ ఆపలేదు. మ్యాచ్ తర్వాత మ్యాచ్ ఆడుతూ ప్రతి బంతిని ఎదుర్కొన్నాడు. స్కూల్ క్రికెట్, ముంబై అండర్-16, అండర్-19, తర్వాత ఇండియా అండర్-19 తరపున పరుగులు చేస్తూనే ఉన్నాడు. 2018లో అండర్-19 ఆసియా కప్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. 2020 నాటికి అండర్-19 ప్రపంచ కప్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఒకప్పుడు పానీ పూరీ అమ్మిన అదే బాలుడు ఇప్పుడు ప్రతి స్కాట్ సంతకం చేయాలనుకునే పేరుగా మారిపోయాడు.

**అన్స్టాపబుల్ ప్లేయర్**

దేశీయ క్రికెట్లో ముంబై తరపున జైస్వాల్.. అన్స్టాపబుల్ ప్లేయర్గా మారిపోయాడు. సెంచరీలు సంఖ్య పెరగడంతో అతడి ఫస్ట్ క్లాస్ సగటు 60 దాటింది. రన్స్ సాధించడమే చేయడమే కాదు.. బ్యాటింగ్ చేసిన ప్రతిసారీ తన ప్రతిభను నిరూపించుకున్నాడు. దీంతో ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిలో పడ్డాడు. 2020 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఈ యంగ్ ప్లేయర్ను ?2.4 కోట్లకు దక్కించుకుంది. నమంత్రపు సిరి అతడిని ఏమాత్రం మార్చలేదు. ఆకర్షణ కంటే ఆటకే ఎక్కువ విలువనిచ్చాడు. తన స్వప్నం పూర్తిగా సాకారం కాలేదన్న సత్యాన్ని గమనించి టీమిండియా పిలుపు కోసం ఎదురు చూశాడు.

**తొలి మ్యాచ్లోనే భారీ సెంచరీ**

2023, జూలై 12.. యశస్వి జైస్వాల్ జీవితంలో మరపురాని రోజు. ఈ రోజున వెస్టిండీస్తో ప్రారంభమైన మ్యాచ్తో టీమిండియా తరపున టెస్టుల్లో అరంగ్రేటం చేశాడు. తొట్ట తొలి మ్యాచ్లోనే భారీ సెంచరీ (171)తో క్రీడా ప్రపంచాన్ని ఆకర్షించాడు. అప్పటి నుంచి టెస్ట్ క్రికెట్లో తనదైన ముద్ర వేసి ముందుకు సాగుతున్నాడు. తన తొలినాళ్లలో సచిన్ టెండూల్కర్ లాగానే, జైస్వాల్ ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్లలో ఆడాడు. దక్షిణాఫ్రికా మినహా, అతడు అన్ని చోట్లా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు.

**జైసూ జైత్రయాత్ర**

2024లో ఇంగ్లాండ్తో జరిగిన స్వదేశీ సిరీస్లో జైసూ జైత్రయాత్ర చేశాడు. 40 సంవత్సరాల రికార్డును తిరగరాశాడు. ఒకే టెస్ట్ సిరీస్లో 700 పరుగులు పైగా సాధించిన తొలి ఆసియా ఓపెనర్గా రికార్డుకెక్కాడు. భారత టెస్ట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ పేరిట ఉన్న రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. తాజాగా భారత్లో వెస్టిండీస్తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్లో 175 పరుగులు చేసి శభాష్ అనిపించుకున్నాడు. చిన్న వయసులో ఎక్కువ టెస్ట్ సెంచరీలు సాధించిన రెండో భారత బ్యాటర్గా నిలిచాడు. గత రెండేళ్లుగా టెస్టుల్లో జైస్వాల్ హవా కొనసాగుతోంది. తన అరంగేట్రం తర్వాత జో రూట్ మినహా ఎవరూ అతడి కంటే ఎక్కువ టెస్ట్ పరుగులు చేయలేదు. జైసూ చేసిన ఏడు సెంచరీల్లో 4 ఆసియా వెలుపల వచ్చాయి. సచిన్ టెండూల్కర్ తర్వాత అతడే యంగెస్ట్ టెస్ట్ సూపర్స్టార్ అన్న కామెంట్లు విన్పిస్తున్నాయి. టీమిండియా ప్రస్తుత కెప్టెన్ శుబ్మన్ గిల్ కూడా ఫామ్లో ఉన్నప్పటికీ.. జైస్వాల్ కంటే వయసులో అతడు మూడేళ్లు పెద్దోడు. టెస్టుల్లో కంటే వన్డేల్లో గిల్ బ్యాటింగ్ యావరేజ్ మెరుగ్గా ఉంది.

**దిగ్గజాల సరసన చోటు!**

23 ఏళ్ల ఎడంచేతి బ్యాటర్ లాంగ్ ఫార్మాట్లో నిలకడగా రాణిస్తున్నాడు. పాతిక టెస్టులకే దాదాపు 50 శాతం బ్యాటింగ్ సగటుతో 7 సెంచరీలు, 12 అర్ధసెంచరీలు బాదాడు. ఇదే స్థిరత్వం కొనసాగిస్తే టెస్ట్ క్రికెట్లో దిగ్గజాల సరసన అతడికి చోటు దక్కడం ఖాయం. టీమిండియా టాప్-5 టెస్ట్ బ్యాటర్ల పేర్ల జాబితాలో ఎడమచేతి వాటం ఆటగాళ్లు చాలా అరుదుగా కనిపిస్తారు. అయితే జైస్వాల్ తన కెరీర్ను ముగించే సమయానికి ఈ లిస్ట్ కచ్చితంగా మారుతుందని స్పోర్ట్స్ ఎనలిస్టులు అంచనా వేస్తున్నారు. ఆజాద్ మైదాన్ కుర్రాడు ఇప్పటికే చాలా దూరం వచ్చాడు. ఇంకెంత దూరం ప్రయాణిస్తాడో, ఎన్ని మైలురాళ్లు అందుకుంటాడో చూడాలి!

# గిల్ గర్జన రికార్డులపై రెక్కలు



ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్తో జరుగుతున్న రెండో టెస్టులో భారత కెప్టెన్ శుబ్మన్ గిల్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. వెస్టిండీస్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించిన గిల్.. 177 బంతుల్లో తన సెంచరీ మార్కు అందుకున్నాడు. గిల్కు ఇది తన కెరీర్లో పదో టెస్టు సెంచరీ కావడం విశేషం. ఇంగ్లాండ్పై నాలుగు సెంచరీలతో 754 పరుగులు చేసిన గిల్, ఇప్పుడు విండీస్పై కూడా అదే ఫామ్ను కొనసాగిస్తున్నాడు. అతడి సంచలన బ్యాటింగ్ ఫలితంగా భారత జట్టు తొలి ఇన్నింగ్స్లో 518 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అతడితో పాటు జైశ్వాల్(175) సూపర్ సెంచరీతో మెరిశాడు. కాగా సెంచరీతో సత్తాచాటిన గిల్ రికార్డుల మోత మోగించాడు.

**గిల్ రికార్డుల పంట..**

ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గిల్ చరిత్ర సృష్టించాడు. డబ్ల్యూటీసీ హిస్టరీలో ఇప్పటివరకు 71 మ్యాచ్లు ఆడిన గిల్ 2826 పరుగులు సాధించాడు. ఇంతకముందు ఈ రికార్డు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్(2731) పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్తో పంత్ను గిల్ అధిగమించాడు.కెప్టెన్గా అత్యంత వేగంగా 5 టెస్ట్ సెంచరీలు చేసిన మూడో ప్లేయర్గా శుబ్మన్ నిలిచాడు. ఈ క్రమంలో ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్మన్ను అధిగమించాడు. బ్రాడ్మన్ ఈ ఫీట్ సాధించడానికి 13 ఇన్నింగ్స్లు అవసరమవ్వగా.. గిల్ కేవలం కేవలం 12 ఇన్నింగ్స్లలోనే నమోదు చేశాడు. ఈ ఫీట్ సాధించిన జాబితాలో అలిస్టర్ కుక్(9), గవాస్కర్(10) తొలి రెండు స్థానాల్లో ఉన్నాడు.ఒకే క్యాలెండర్ ఇయర్లో అత్యధిక టెస్టు సెంచరీలు బాదిన టీమిండియా కెప్టెన్గా గిల్.. విరాట్ కోహ్లి రికార్డు సమం చేశాడు. కోహ్లి 2017, 2018లో చెరో ఐదు సెంచరీలు చొప్పున చేశాడు. ఇప్పుడు ఈ ఏడాదిలో గిల్కు ఇది ఐదో టెస్టు సెంచరీ. 2025లో గిల్ మరో సెంచరీ సాధిస్తే కోహ్లి ఆల్టైమ్ రికార్డును బ్రేక్ చేస్తాడు.

# సింధు కమిషన్లోకి మూడోసారి



భారత స్టార్ షట్లర్ పీవీ సింధు... బ్యాడ్మింటన్ ప్రపంచ సమాఖ్య అథ్లెట్స్ కమిషన్లో మూడోసారి చోటు దక్కించుకుంది. 2025 నుంచి 2029 నవంబర్ వరకుగానూ బీడబ్ల్యూఎఫ్ శుక్రవారం సభ్యుల పేర్లను వెల్లడించింది. సింధు 2017 నుంచి కమిషన్లో కొనసాగుతోంది. ఇక 2020 బీడబ్ల్యూఎఫ్ సమగ్రత అంబాసిడర్గానూ ఉంది. తాజాగా అన్ సె యంగ్ (కొరియా), దోహా హానీ (ఈజిప్ట్), జియా యి ఫ్యాన్ (చైనా), డెబోరా జిల్లే (నెదర్లాండ్స్)తో కలిసి సింధు అథ్లెట్స్ కమిషన్కు ఎంపికైంది. ఎలాంటి పోటీ లేకపోవడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ప్రతి నిర్ణయ ప్రభావం వాళ్లపైనే**

'బీడబ్ల్యూఎఫ్నకు అథ్లెట్లే కీలకం. మేం తీసుకునే ప్రతి నిర్ణయ ప్రభావం వారిపైనే పడుతుంది. బీడబ్ల్యూఎఫ్ అథ్లెట్స్ కమిషన్... ప్రపంచ బ్యాడ్మింటన్ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు దోహదపడుతుంది. కొత్త సభ్యులకు శుభాకాంక్షలు. వీరి చేరికతో కమిషన్ మరింత బలోపేతం అవుతుంది. మనందరం కలిసి బ్యాడ్మింటన్ను ప్రపంచంలోని ప్రముఖ క్రీడల్లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేయాలి. భవిష్యత్తు కార్యచరణ రూపొందించడంలో వారి సహకారాన్ని ఆశిస్తున్నాము' అని బీడబ్ల్యూఎఫ్ అధ్యక్షుడు ఖున్యింగ్ పటామా లీస్వాద్రకుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెట్స్ కమిషన్ బీడబ్ల్యూఎఫ్ కౌన్సిల్కు సంప్రదింపుల సంస్థగా పనిచేస్తుంది.

టోర్నమెంట్ల నియమ నిబంధనలు, అథ్లెట్ల సంక్షేమం, అంతర్జాతీయ సర్క్యూట్లో ఎదురయ్యే సవాళ్లు ఇలా పలు కీలక అంశాలపై కమిషన్ సూచనలు చేయనుంది.ప్రస్తుతం కమిషన్లో ఐదుగురు సభ్యులు ఉండగా... కో ఆప్షన్ మెంబర్ను ఎంపిక చేయడం ద్వారా ఆ సంఖ్యను ఆరుకు పెంపొందించుకునే అవకాశం బీడబ్ల్యూఎఫ్నకు ఉంది. కొత్తగా ఏర్పడిన కమిషన్... త్వరలో చైర్మన్ను ఎన్నిక చేసుకోనుంది.

## ఆసియా టీటీకి శ్రీజ, స్నేహిత్

**భారత జట్టులో శ్రీజ, స్నేహిత్**

భువనేశ్వర్: ఆసియా టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ చాంపియన్షిప్ పోటీలకు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి ఈ నెల 15 వరకు భువనేశ్వర్ వేదికగా జరగనున్న ఈ టోర్నమెంట్లో తెలంగాణ ప్లేయర్లు ఆకుల శ్రీజ, సురావజ్జుల స్నేహిత్ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరితో పాటు స్టార్ ప్లేయర్లు మనికా బత్రా, దియా చిటాలే, స్వస్తిక ఘోష్, మానవ్ ఠక్కర్ జాతీయ జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య, ఆసియా టేబుల్ టెన్నిస్ యూనియన్, భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య సంయుక్తంగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నాయి.

చైనా, జపాన్, కొరియా, చైనీస్ తైపీ, బంగ్లాదేశ్ సహా మొత్తం 22 దేశాలకు చెందిన 500 మందికి పైగా ప్లేయర్లు ఇందులో పాల్గొంటున్నారు. ఇప్పటికే భారత్కు చేరుకున్న పలువురు అంతర్జాతీయ స్టార్లు ప్రాక్టీస్లో నిమగ్నమయ్యారు. ఈ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన జట్టు 2026లో లండన్ వేదికగా జరగనున్న ప్రపంచ టేబుల్ టెన్నిస్ టీమ్ చాంపియన్షిప్నకు అర్హత సాధించనుంది.

**భారత జట్టు** : మహిళల విభాగం: ఆకుల శ్రీజ, మనిక బత్రా, దియా చిటాలే, యశస్విని, స్వస్తిక ఘోష్.

**పురుషుల విభాగం** : మానవ్ ఠక్కర్, మనుశ్ షా, స్నేహిత్, అంకుర్ భట్టాచార్య, పాయస్ జైన్.

## కాస్పరోవ్ విజయం ఆనంద్ ధీర్య పోరాటం




మూడు రోజులపాటు సాగిన క్లచ్ చెస్ లెజెండ్స్ పోరు ముగిసింది. భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, రష్యా స్టార్ గ్యారీ కాస్పరోవ్ మధ్య హోరాహోరీగా సాగింది. అయితే, పాయింట్లపరంగా తొలి రెండు రోజులు కాస్పరోవ్కు చాలా దూరంగా ఉండిపోయిన ఆనంద్.. మూడో రోజు అద్భుతంగా పుంజుకున్నాడు. కానీ, చివరికి కాస్పరోవ్ విజేతగా నిలిచాడు. మొదటి రెండు రోజులు 8.5 - 3.5తో వెనకబడిన ఆనంద్.. ఆఖరి రోజున అద్భుత విజయాలు నమోదు చేశాడు. కాస్పరోవ్తో ర్యాపిడ్ 1 గేమ్ను ఆనంద్ డ్రా చేసుకున్నాడు. అయితే, రెండో ర్యాపిడ్ గేమ్లో కాస్పరోవ్దే విజయం. అయినా పట్టువిడవని ఆనంద్ వరుసగా రెండు బ్లిట్జ్ గేమ్నూ హవా చూపించాడు. విజయం సాధించి బోనస్ కూడా గెలుచుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య వ్యత్యాసం రెండు పాయింట్లకే చేరింది. చివరికి 13-11 తేడాతో కాస్పరోవ్ విజేతగా అవతరించాడు.

**ప్రైజ్మనీ ఇలా..**

క్లచ్ చెస్ లెజెండ్స్ పోరు మొత్తం ప్రైజ్మనీ 1.44 లక్షల డాలర్లు. ఇందులో విజేతగా నిలిచిన వారికి 70వేల డాలర్లు వస్తాయి. రన్నరప్గా నిలిచిన ప్లేయర్కు 50 వేల డాలర్లు అందుతాయి. అంటే ఇప్పుడు కాస్పరోవ్కు 70 వేల డాలర్లు వచ్చాయి. ఇక ఆనంద్ ఖాతాలో 50 వేల డాలర్లు పడ్డాయి.

అయితే, ఇక్కడ బోనస్ కూడా అదనంగా వస్తుంది. తొలి రోజు గేమ్లు గెలిస్తే 1000 డాలర్లు, రెండో రోజు గెలిస్తే 2వేల డాలర్లు, మూడో రోజు గెలిస్తే 3 వేల డాలర్లు అదనంగా వస్తాయి. ఈ లెక్కన కాస్పరోవ్కు అదనంగా మరో 8 వేల డాలర్లు రాగా.. ఆనంద్కు 16వేల డాలర్లు దక్కాయి. దీంతో విజేతగా నిలిచిన కాస్పరోవ్కు మొత్తం 78 వేల డాలర్లు, రన్నరప్ ఆనంద్కు మొత్తం 66 వేల డాలర్లు అందాయి.

### జూనియర్ బ్యాడ్మింటన్

# భారత్ సెమీఫైనల్లో కాంస్యం



గువాహటి: బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ మిక్స్డ్ టీమ్ విభాగంలో భారత్ పోరాటం ముగిసింది. శుక్రవారం సెమీఫైనల్లో భారత్ 35-45, 21-45తో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండోనేసియా చేతిలో ఓడి కాంస్యంతో సరిపెట్టుకుంది. ప్రపంచ జూనియర్ మిక్స్డ్ టీమ్ టోర్నీ చరిత్రలో భారత్కు ఇదే తొలి పతకం. బాలుర డబుల్స్లో అరిగెల భార్గవ రామ్- గొబ్బూరు విశ్వతేజ జోడీ 9-5తో మహ్మద్ రిజ్కీ- రైహాన్ డఫ్ఫా జంటపై గెలిచి భారత్కు శుభారంభం అందించింది. బాలికల సింగిల్స్లో తాలిత విర్యవాన్పై ఉన్నతి హుడా పైచేయి సాధించడంతో 18-16తో భారత్ ఆధిక్యం సంపాదించింది. అయితే బాలుర సింగిల్స్లో రౌనక్ 5-11తో ప్రపంచ జూనియర్ నంబర్వన్ ఉబేదుల్లా చేతిలో ఓడటంతో ఇండోనేసియా 4 పాయింట్ల ఆధిక్యంతో ముందంజ వేసింది. మిక్స్డ్ డబుల్స్లో లాల్రమ్సంగా- విశాఖ జోడీ.. బాలికల డబుల్స్లో రెషిక- వెన్నెల జంట విఫలమవడంతో 45-35తో తొలి సెట్ ఇండోనేసియా సొంతమైంది. రెండో సెట్లోనూ ఇండోనేసియా ఆధిపత్యం కొనసాగింది. భారత క్రీడాకారులు తేలిపోవడంతో ఇండోనేసియా 45-21తో రెండో సెట్తో పాటు మ్యాచ్ను గెలుచుకుంది. మిక్స్డ్ టీమ్ విభాగంలో పోరాటం ముగియడంతో సోమవారం ప్రారంభమయ్యే వ్యక్తిగత ఛాంపియన్షిప్పై భారత క్రీడాకారులు గురిపెట్టారు.

# టాప్ ఆర్డర్పై విమర్శలు తప్పు

**రిచా ఘోష్**



విశాఖపట్నం: ప్రపంచకప్లో భారత మహిళల జట్టు టాప్ ఆర్డర్ వైఫల్యాన్ని నిందించడం సరికాదని వికెట్ కీపర్ రిచా ఘోష్ తెలిపింది. ప్రస్తుత ప్రదర్శన వారి ఆటతీరును నిర్వచించదని చెప్పింది. ఈ టోర్నీలో వరుసగా మూడో మ్యాచ్లో భారత టాప్ ఆర్డర్ విఫలమైంది. గురువారం దక్షిణాఫ్రికాతో మ్యాచ్లో ప్రతీక రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్ విఫలమవడంతో భారత్ 102 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. రిచా (94) అద్భుత ప్రదర్శనతో భారత్ పోరాడగలిగే స్కోరు (251) సాధించింది."టాప్ ఆర్డర్లోని వారంతా మంచి క్రికెటర్లు. ఒక్క మ్యాచ్ వారి ఆటతీరును నిర్వచించదు. క్రికెట్లో ఏదైనా సాధ్యమే. ప్రతిసారి టాప్ ఆర్డర్ను నిందించలేం. ఇక మ్యాచ్ను ఏ సమయంలోనూ వదులుకోలేదు. చివరి బంతి వరకు ఆడి వీలైనన్ని ఎక్కువ పరుగులు చేసేందుకు ప్రయత్నించాం. క్రాంతి ఓవర్లో వరుసగా సిక్సర్, బౌండరీతో మ్యాచ్ గమనం మారిపోయింది. అంతకుముందు వరకు మ్యాచ్ నియంత్రణలోనే ఉంది" అని రిచా పేర్కొంది.

# పీకేఎల్ ప్లే ఆఫ్స్ షెడ్యూల్ విడుదల

- ఫైనల్ అక్టోబర్ 31న ఢిల్లీలో
- ఢిల్లీ వేదికగా అక్టోబర్ 25 నుంచి ప్లే ఆఫ్స్




న్యూఢిల్లీ: హోరాహోరీ పోరాటాలతో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్న ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ ఫైనల్ ఈ నెల 31న జరగనుంది. శనివారం నుంచి ఢిల్లీ అంచె పోటీలు ప్రారంభం కానుండగా... లీగ్ దశ ముగిసిన అనంతరం ప్లే ఆఫ్స్ కూడా ఢిల్లీలోనే నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం పీకేఎల్ నిర్వాహకులు ప్లే ఆఫ్స్ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23తో లీగ్ దశకు తెరపడనుండగా... పాయింట్ల పట్టికలో తొలి 8 స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్కు చేరుతాయి.

జట్ల మధ్య మరింత పోటీ పెంచేందుకు... తాజా సీజన్ నుంచి పీకేఎల్లో పలు మార్పులు చేశారు. ఈ నెల 25 నుంచి జరగనున్న 'ప్లే ఇన్స్'లో పట్టికలో 5వ స్థానం నుంచి 8వ స్థానం వరకు నిలిచిన జట్లు తలపడతాయి. అందులో గెలిచిన జట్టు ప్లేఆఫ్స్లో అడుగు పెడుతుంది. అక్టోబర్ 26 నుంచి 29 వరకు ప్లే ఆఫ్స్ జరుగుతాయి. తొలి రోజు ఎలిమినేటర్-1, మినీ క్వాలిఫయర్... మరుసటి రోజు ఎలిమినేటర్-2, క్వాలిఫయర్-1 నిర్వహిస్తారు. అక్టోబర్ 28న ఎలిమినేటర్-3, 29న క్వాలిఫయర్-2 నిర్వహిస్తారు. ఇందులో మెరుగైన ప్రదర్శన చేసిన జట్లు ఈ నెల 31 శుక్రవారం జరగనున్న ఫైనల్కు అర్హత సాధిస్తాయి. తాజా సీజన్లో మొత్తం 12 జట్లు పాల్గొంటుండగా... అభిమానుల్లో ఆసక్తి పెంపొందించేందుకే ఎక్కువ జట్లు ప్లే ఆఫ్స్ చేరే విధంగా టోర్నీని మార్చారు. దీంతో హోరాహోరీ పోరాటాలు పెరగడంతో పాటు... ప్రతి జట్టుకు ఫైనల్కు చేరేందుకు అవకాశం ఉంటుంది. ఢిల్లీలో ఫైనల్ నిర్వహించనుండటం ఇది నాలుగోసారి. ఇక ఈ సీజన్లో విజృంభిస్తున్న దబంగ్ ఢిల్లీ జట్టు... ఇప్పటికే టాప్-8 చోటు ఖాయం చేసుకుంది.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
12 అక్టోబర్ 2025



suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

# మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల లెన్తీ ఫారిన్ షెడ్యూల్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ చరవితేజ76 చేస్తున్నారు. ఎస్-ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను బిగ్ కాన్వాస్‌పై స్టైలిష్‌గా రూపొందిస్తున్నారు. టీమ్ ప్రస్తుతం కీలక ఫారిన్ షెడ్యూల్‌కి షిఫ్ట్ అయ్యింది. గత కొన్ని రోజులుగా స్పెయిన్‌లోని వాలెన్షియా, సమీప దీవుల్లో లొకేషన్ రికీ పనులు పూర్తి చేశారు. ఈ రోజు నుంచి షూటింగ్ ప్రారంభమవుతోంది. అనంతరం జెనీవా, ఫ్రాన్స్‌లో కూడా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. మొత్తం 25 రోజుల ఈ షెడ్యూల్‌లో కీలక టాకీ పార్ట్‌లతో పాటు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీతో రెండు పాటలు చిత్రీకరించబోతున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సెసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఈ సినిమాలో న్యూ స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు. ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్ తో ఫుల్-ఫ్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కుతోంది. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు.



## ‘డ్యూడ్’ లో క్రూషియల్ క్యారెక్టర్ చేశాను డ్యూడ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషన్స్ చాలా కొత్తగా వుంటాయి

లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. ‘ప్రేమలు’ అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా శరత్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**డ్యూడ్ కథ విన్నప్పుడు ఎలా అనిపించింది ?**

కథలో ముఖ్య భాగమయ్యే పాత్రలు చేయడానికి ఇష్టపడతాను. డైరెక్టర్ కీర్తిశ్వరన్ డ్యూడ్ కథ చెప్పారు. కథ అద్భుతంగా వుంది. ప్రదీప్ కి అంకుల్‌గా కనిపిస్తాను. నా పాత్ర కథలో చాలా క్రూషియల్. చాలా కొత్త పాయింట్. ఒక ఫ్యామిలీలో ఇలాంటి ఒక మేటర్ జరిగితే సొసైటీ ఎలా రియాక్ట్ అవుతుందనే కోణంలో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ఇది రెగ్యులర్ సినిమాలా వుండదు. కామెడీ హ్యూమర్ ఎమోషన్ అన్నీ డిఫరెంట్‌గా చూపించారు. పెర్ఫార్మెన్స్ చేయడం కూడా టఫ్. మైత్రీ మూవీ మేకర్స్‌తో పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**ఈ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది?**

ఈ క్యారెక్టర్ చేయడం చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. చాలా డిఫరెంట్ షేడ్స్ వుంటాయి. అలాంటి క్యారెక్టర్ ని ప్లే చేయడం కూడా చాలా డిఫికల్ట్. నా క్యారెక్టర్ కి వున్న రూల్స్, కండీషన్స్ డిఫరెంట్ గా వుంటాయి. మంచి కాన్ఫ్లిక్ట్ వుంటుంది.

**మీరు డిఫరెంట్ జనరేషన్ డైరెక్టర్స్ లో వర్క్ చేశారు కదా.. ఎలా అనిపిస్తుంటుంది?**

అందరూ టెక్నికల్‌గా సౌండ్ వుంటారు. అయితే ఇప్పుడు టెక్నాలజీ ఎక్కువైయింది. ఇప్పటి డిజిటల్ టెక్నాలజీకి తగ్గట్టు మేకర్స్ అప్డేట్ అవుతూ ఫిల్మ్ మేకింగ్ చేస్తున్నారు. చాలా కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం.

**అప్పటికి ఇప్పటికి మీలో వచ్చిన మార్పు ఏమిటి? నటులకి మీరు ఇచ్చే సలహా ఏమిటి?**

అప్పటికి ఇప్పటికి నాలో ఎలాంటి మార్పు లేదు. మంచి కథలు, పాత్రలు చేయాలనే తపనే ఎప్పుడూ వుంటుంది. షాట్ ఓకే అయిన తర్వాత నటీనటులు మానిటర్ చూస్తుంటారు. మానిటర్ చూడటం డైరెక్టర్ పని. ఆయనకి ఓకే కాకపోతే మరో టేక్ చెబుతారు. అంతేకానీ యాక్టర్స్ ప్రతిసారి వెళ్లి మానిటర్ చూడటం సమయం వృధా అని నా భావన.

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి ?**

మైత్రీ మూవీ మేకర్స్ చాలా పెద్ద ప్రొడ్యూసర్స్. సినిమాని చాలా పాషన్‌తో తీస్తారు. సినిమాని ప్రేమిస్తారు.

## అక్టోబర్ 12న ఆంధ్ర కింగ్ తాలూకా టీజర్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూక. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. అంధ్ర కింగ్ తాలూకా టీమ్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్ర టీజర్‌ను అక్టోబర్ 12న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. టీజర్ పోస్టర్‌లో రామ్, భాగ్యశ్రీ ఇద్దరూ నవ్వుతూ కనిపించగా, వారి మధ్యలో ప్రొజెక్టర్ లైట్ బీమ్ కనిపించడం సినిమాటిక్ థీమ్‌ను ప్రజెంట్ చేస్తోంది. ఇప్పటికే వివేక్ %ు% మెర్విన్ అందించిన మొదటి రెండు పాటలతో టీం హ్యూజ్ హైప్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ నువ్వుంటే చాలే ద్వారా రామ్ తన సింగింగ్ డెబ్యూ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ పాట ప్రేక్షకుల మనసులను దోచుకుని బిగ్గెస్ట్ మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. రెండవ పాట పప్పీ షేమ్ డిఫరెంట్వైబ్‌తో అదిరిపోయింది. ఈ సాంగ్‌కి రామ్ స్వయంగా వాయిస్ ఇచ్చారు. ఉపేంద్ర ఈ చిత్రంలో సూపర్ స్టార్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్.



## సత్య దేవ్ చేతుల మీదుగా ‘వసుదేవసుతం’ టీజర్

బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మిస్తున్న చిత్రం ‘వసుదేవసుతం’. మాస్టర్ మహేంద్రన్ హీరోగా వైకుంఠ్ బోను దర్శకత్వం వహించిన ఈ మూవీకి సంబంధించిన టైటిల్ గ్లింప్స్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను తాజాగా ప్రముఖ హీరో సత్య దేవ్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్.. ‘ఈ కథ ధర్మానికి అడ్డొస్తే.. మేనమామ అయినా, లక్షల బంధుగణమైనా, ఎదురుగా కోట్ల సాయుధులే ఉన్నా.. ధర్మ హింస తథైవచ అన్న శ్రీ కృష్ణుడిదే కాదు. ధర్మాన్ని కాపాడేందుకు ఎంతటి మారణహెూమానికైనా ఎదురెళ్లే ఓ యువకుడిది’ అంటూ ఎంతో పవర్ ఫుల్‌గా సాగిన డైలాగ్‌తో టీజర్‌ను అద్భుతంగా ప్రారంభించారు. హీరో ఎంట్రీ.. గుడి, గుప్త నిధిని చూపించినట్టుగా వేసిన షాట్స్, హీరో హీరోయిన్ల ట్రాక్.. హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో టీజర్‌ను గూస్ బంప్స్ వచ్చేలా కట్ చేశారు. మరీ ముఖ్యంగా టీజర్ చివర్లో కత్తితో నరికే సీన్ మాత్రం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది. ఇక ఈ టీజర్ మణిశర్మ ఇచ్చిన ఆర్‌ఆర్ మాత్రం నెక్ట్స్ లెవెల్లో ఉంది. ఇక పార్కింగ్ మూవీ ఫేమస్ జిజ్జు సన్నీ సినిమాటోగ్రఫీ మాత్రం అద్భుతంగా అనిపిస్తోంది. ఈ టీజర్‌లోనే ఇంత గ్రాండ్‌నెస్ కనిపిస్తుందంటే.. సినిమా వేరే లెవెల్లో ఉంటుందని అర్థం అవుతోంది.



## “ఫెయిల్యూర్ బాయ్స్” ఫస్ట్ లుక్ పోస్టర్

క్రాంతి, అవితేజ్, ప్రదీప్, సుపర్ణ, పవని ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఫెయిల్యూర్ బాయ్స్. ఇతర కీలక పాత్రల్లో సుమన్, నాజర్, తనికెళ్ల భరణి నటించారు. ఈ చిత్రాన్ని శ్రీ గురుదక్షిణ మూర్తి ఫిలింస్ బ్యానర్ పై వీవీఎస్ కుమార్, ధన శ్రీనివాస్ జామి, లక్ష్మి వెంకట్ రెడ్డి నిర్మించారు. వెంకట్ రెడ్డి ఉసిరిక దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న “ఫెయిల్యూర్ బాయ్స్” సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో... నిర్మాత ధన శ్రీనివాస్ జామి మాట్లాడుతూ - మా “ఫెయిల్యూర్ బాయ్స్” చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా వినోదంతో పాటు మంచి సందేశాన్ని ఇచ్చేలా ఈ చిత్రాన్ని నిర్మించాం. చిత్ర నిర్మాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అన్నీ కుదిరితే ఈ నెలలోనే మా చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. చిత్ర నిర్మాణంలో నాకు సపోర్ట్ గా నిలిచినా నా స్నేహితుడు వెంకట్ రెడ్డికి థ్యాంక్స్. త్వరలోనే ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహించబోతున్నాం. మూవీ గురించి మరింత డీటెయిల్డ్‌గా మాట్లాడుతాను. అన్నారు. నిర్మాత లక్ష్మి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ - మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా “ఫెయిల్యూర్ బాయ్స్” సినిమాను నిర్మించాం. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మా సినిమా ఉంటుంది.

## క్రేజీ కాంబోలో విజయ్ దేవరకొండ రవికిరణ్ కోలా



స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న కొత్త సినిమా హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రాజా వారు రాణిగారు సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన కీర్తి సురేష్ నాయికగా నటిస్తోంది. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇవ్వగా, ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు హను రాఘవపూడి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ సినిమా ఈ నెల 16వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ కు వెళ్లనుంది. ఈ ప్రెస్టీజియస్ మూవీని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## కంప్లీట్ ఎంటర్ టైనర్‌లో నన్ను చూడాలనుకునే అభిమానుల కోసమే “కె-ర్యాంప్”

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా “కె-ర్యాంప్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. “కె-ర్యాంప్” సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైలాగ్ రైటర్ రవి మాట్లాడుతూ - “K-ర్యాంప్”” సినిమా కథ విన్నప్పుడు చాలా ఎంటర్ టైనింగ్‌గా అనిపించింది. ఈ కథను ఎంతో మెచ్యూర్డ్ గా తెరకెక్కించారు మా డైరెక్టర్ నాని. ప్రొడ్యూసర్ రాజేశ్ గారికి ప్రతి డైలాగ్ గుర్తుంటుంది. హీరో కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. మీరు ట్రైలర్ లో చూసింది కొంతే. సినిమా కంప్లీట్ గా ఎంటర్ టైన్ చేస్తుంది. ఈ సినిమా చేస్తున్న టైమ్ లోనే తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం కలిగింది. అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ - K-ర్యాంప్” ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఇంత భారీగా వస్తారని మేమూ ఊహించలేదు. లేకుంటే మరో ప్లేస్ లో చేసేవాళ్లం. ఈవెంట్ లోపలికి రాలేక బయటే ఉండిపోయిన వారికి సారీ చెబుతున్నా. కొత్త స్క్రిప్ట్ చేద్దామనే ఉద్దేశంతో క అనే సినిమాను చేశాను. అయితే “K-ర్యాంప్” ” ర్యాంప్ మాత్రం మీకోసం నా ఫ్యాన్స్ కోసం చేశాను. అప్పటికి నేను ఒక్క సినిమానే చేసినా నా రెండో చిత్రం ఎస్‌ఆర్ కల్యాణమండపంను థియేటర్స్ లో చూసి మీరంతా ఆదరించారు. నా పర్ ఫార్మెన్స్ ను ఎంజాయ్ చేశారు. అప్పటి నుంచి నాని నాతో మూవీ చేయాలని అడుగుతూ వచ్చారు. “K-ర్యాంప్” ” మూవీకి కర్త కర్మ క్రియ అన్నీ నానీనే. ఈ సినిమా చేస్తున్నంతసేపూ నా నవ్వు ఇలాగే ఉంది. అంత బాగా నన్ను మా ప్రొడ్యూసర్స్ చూసుకున్నారు. ఈ చిత్రంలో నా క్యారెక్టరైజేషన్ ఇప్పుడున్న జనరేషన్ యూత్ కు దగ్గరగా ఉంటుంది. సందర్భాన్ని బట్టి ఫ్రస్టేషన్‌తో వాళ్లు ఎలా మాట్లాడుతారో నేనూ అలాగే మాట్లాడుతా. అయితే ఆ డైలాగ్స్‌తో చూసేవారికి ఎవరికీ ఇబ్బంది ఉండదని మాత్రం చెప్పగలను. నాకు ఇలాంటి ఈజ్‌తో ఉన్న క్యారెక్టర్స్ చేయడం ఇష్టం. లక్కీగా నాని అలాంటి క్యారెక్టర్ నా దగ్గరకు తీసుకొచ్చాడు.



## డిసెంబర్ 12న ‘మోగ్లీ 2025’

‘బబుల్ గమ్’ తో సక్సెస్ ని అందుకున్న హీరో రోషన్ కనకాల ‘మోగ్లీ 2025’తో ప్రేక్షకులను అలరించబోతున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత, దర్శకుడు సందీప్ రాజ్ (కలర్ ఫోటో) దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫారెస్ట్ నేపథ్యంలో సాగే యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ‘మోగ్లీ 2025’ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ‘మోగ్లీ 2025’ డిసెంబర్ 12న థియేటర్లలోకి వస్తుంది. డిసెంబర్ రెండవ వారంలో ఎలాంటి పెద్ద సినిమాలు లేకపోవడం”మోగ్లీ 2025”కు పెద్ద ప్లస్ పాయింట్‌గా కానుంది. నాని వాయిస్ ఓవర్ ఇచ్చిన ఫస్ట్ గ్లింప్స్‌తో ఈ చిత్రం స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ వీడియో ప్రేక్షకులను ది వరల్డ్ ఆఫ్ మోగ్లీకి పరిచయం చేసింది. ఎమోషనల్ నెరేటివ్ లో రోషన్ కనకాల పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్. వారి అద్భుతమైన కెమిస్ట్రీ ఈ చిత్రంలో హైలెట్ గా ఉండబోతోంది. బండి సరోజ్ కుమార్ ఒక బలమైన విలన్ పాత్రను పోషిస్తుండగా, హర్ష చెముడు కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీని, కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. స్క్రీన్ ప్లేను రామ మారుతి ఎం, రాధాకృష్ణ రెడ్డి రాశారు. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటర్‌గా, కిరణ్ మామిడి ఆర్ట్ డైరెక్టర్‌గా, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ అందిస్తున్నారు.



## “ఒక మనసు” లవ్ స్టోరీ స్ట్రీమింగ్

నాగ శౌర్య, నీహారిక కొణిదెల జంటగా నటించిన మ్యూజికల్ లవ్ స్టోరీ “ఒక మనసు” ఈటీవీ విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా ఓటీటీ రిలీజ్ కోసం మూవీ లవర్స్ చాలా రోజులుగా ఎదురుచూస్తున్నారు. లవ్ స్టోరీస్ ఇష్టపడే ప్రేక్షకులను ఈ సినిమా ఈటీవీ విన్ వేదికగా అలరిస్తోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు రామరాజు రూపొందించారు. ప్రేమకథా చిత్రాల్ని రూపొందించడంలో తన ప్రత్యేకతను ఒక మనసు సినిమాతో దర్శకుడు రామరాజు మరోసారి చూపించారు. తొలిప్రేమ ప్రేమికులపై వేసే గాఢముద్ర ఎలాంటిదో చూపించిందీ మూవీ. 2016లో ప్రేక్షకుల ముందుకొచ్చిన “ఒక మనసు” సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఇప్పుడు ఈటీవీ విన్ ద్వారా మూవీ లవర్స్‌కు మరింత చేరువకానుంది. ఈ సినిమాతో నీహారిక హీరోయిన్‌గా ఆడియెన్స్‌కు పరిచయమైంది. మెగా ఫ్యామిలీ నుంచి నాయికగా ఒక మనసు సినిమాతో అడుగుపెట్టిన నీహారిక తొలి చిత్రంతోనే నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఈ సినిమాలో సంధ్య పాత్రలో ఆమె నటన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇతర ప్రధాన పాత్రల్లో రావు రమేష్, కృష్ణ భగవాన్, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిషోర్, ప్రగతి, ఆర్జే హేమంత్ నటించారు. సునీల్ కశ్యప్ మ్యూజిక్ ఈ చిత్రానికి మరో ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాలోని ఓ మనసా, నిన్న లేనంత..వంటి సాంగ్స్ ఇప్పటికీ మ్యూజిక్ లవర్స్ వింటూనే ఉన్నారు. ఈ సినిమాలోని హార్ట్ టచింగ్ డైలాగ్స్ కూడా చాలా పాపులర్. ఎన్నిసార్లు చెప్పమన్నా చెబుతాను, నీ మీద ప్రేమ చావదు, ఇంకొకరి మీద ప్రేమ పుట్టదు వంటి డైలాగ్స్ ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లో చూసినా కనిపిస్తాయి.



## ‘తెలుసు కదా’ ఇప్పటివరకూ చూడలేదు కథ చాలా యూనిక్ గా వుంటుంది

‘మిరాయ్’ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ ‘తెలుసు కదా’. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్-ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రాశి ఖన్నా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**తెలుసు కదా లో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్స్ ?**

చాలా ట్రయాంగిల్ లవ్ స్టోరీస్ చూసుకుంటాం. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ వుంది. ఆ పాయింట్ మీరు థియేటర్స్‌లో చూడాలి. అది ఆడియన్స్‌ని ఎక్సయిట్ చేస్తుంది. ఈ సినిమా షూటింగ్‌లో చాలా సర్ ప్రైజ్ అయ్యాను. అలాంటి సర్ ప్రైజ్ ఆడియన్స్ ఎక్స్ పీరియన్స్ చేస్తారు. చాలా కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ఈ సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ లవ్, బౌండరీస్ గురించి మాట్లాడుకుంటారు. ఇలాంటి పాయింట్ తో సినిమా ఇప్పటివరకూ నేను చూడలేదు.

**కథ విన్నప్పుడు ఏం అనిపించింది?**

కథ చాలా ఎంజాయ్ చేశాను. నీరజ ప్రతి క్యారెక్టర్‌ని అద్భుతంగా రాసింది. చాలా లేయర్స్ వున్నాయి. ఇందులో మూడు పాత్రలు చాలా డిఫరెంట్‌గా వుంటాయి. ఆ మూడు పాత్రలు బ్యాలెన్స్ చేయడం చాలా టఫ్. నేను చాలా లవ్ స్టోరీస్ చేశాను. కానీ ఇది చాలా డిఫరెంట్. వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్. ఈ సినిమా చేస్తున్నపుడు చాలా ట్రిగ్గర్ అయ్యాను. ఆడియన్స్ కూడా అవుతారు. ఇందులో అంజలి పాత్రలో కనిపిస్తాను. నా రియల్ లైఫ్‌కి ఆ పాత్రకు ఏ మాత్రం పోలికలు లేవు.

**సిద్దుతో వర్క్ ఎక్స్ పీరియన్స్ గురించి ?**

సిద్దు ఆన్ సెట్ లో క్రాఫ్ట్ మీద చాలా సీరియస్ గా వుంటారు. ఆయనకి ప్రతి క్రాఫ్ట్ మీద చాలా గ్రిప్ వుంటుంది. ఆయనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్.

## నవంబర్ 14న వరల్డ్ వైడ్‌గా “సంతాన ప్రాప్తిరస్తు”

టీజర్, లిరికల్ సాంగ్స్ వంటి ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల్లో కావాల్సినంత బజ్ క్రియేట్ చేస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ “సంతాన ప్రాప్తిరస్తు” రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను నవంబర్ 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. నేటి సమాజంలో యూత్ కపుల్స్ ఎదుర్కొంటున్న ఓ సమస్య నేపథ్యంగా కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్, ఛాట్ బస్టర్ మ్యూజిక్ తో రూపొందిన “సంతాన ప్రాప్తిరస్తు” సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. “సంతాన ప్రాప్తిరస్తు'' చిత్రంలో విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వెన్నెల కిషోర్ డాక్టర్ భ్రమరం క్యారెక్టర్ లో నవ్వించబోతున్నారు. మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్న “సంతాన ప్రాప్తిరస్తు” చిత్రాన్ని దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందిస్తున్నారు.



## సురేశ్ ప్రొడక్షన్స్ నుంచి గోదావరి సిరీస్ ఆనందలహరి

సురేశ్ ప్రొడక్షన్స్ మినీ సగర్వంగా ప్రజెంట్ చేస్తున్న “ఆనందలహరి” తూర్పు, పశ్చిమ గోదావరి నేపథ్యంలో సాగే హార్ట్ టచ్చింగ్ ఫ్యామిలీ రొమాంటిక్ కామెడీ. ప్రేమ, నవ్వులు కలిపిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. ఈ సిరీస్‌ను 13వ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సాయి వనపల్లి రచన, దర్శకత్వం వహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్‌ని విజనరీ సురేశ్ దగ్గుబాటి బ్యానర్ పై సమర్పిస్తున్నారు. ఎస్.పి.మినీ ద్వారా యువ దర్శకులు, రచయితలు, టెక్నీషియన్లకు తమ కథలు, ఆలోచనలను అత్యుత్తమ నాణ్యతతో రూపొందించడానికి అవకాశం కల్పించడం సురేశ్ బాబు లక్ష్యం. రామానాయుడు స్టూడియోస్‌లో ఆధునిక సదుపాయాలతో ఈ కలను నిజం చేస్తోంది ఎస్.పి.మినీ.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.